UNIVERSAL LIBRARY
OU_204998
UNIVERSAL LIBRARY

# KAVISUKTHISUDHANIDHI

## Poetical Selections

(IN TELUGU)

FOR THE USE OF

*IV & V Forms in Secondary Schools*

EDITED

with Introduction and Notes

BY


S. SESHACHALA SASTRI,

*Senior Telugu Pandit, P. H. School, Madras*



MADRAS:

PRINTED AT THE INDIA PRINTING WORKS

1923



*All Rights Reserved*

శ్రీ.

# కవిసూక్తిసుధానిధి

అను

## పద్యకావ్యసంగ్రహము.

ఇది

సెకండరీపాఠశాలలలోని IV & V ఫారముల

విద్యార్థుల నిమిత్తము

పచ్చయప్పకళాశాలా హైస్కూలునందలి

యాంధ్రపండితులచే

సంకలితముచేసి, సటిప్పణముగా ముద్రింపించి

ప్రకటింపఁబడియె.

చెన్నపురి:

ఇండియా ముద్రాక్షరశాల.

1923.

PRINTED AT

THE INDIA PRINTING WORKS, MADRAS.

# పండితాభిప్రాయములు.

---

మ-రా-రా-శ్రీ బ్రహ్మశ్రీ సం-శేషాచలశాస్త్రులవారిచే

నంధ్రభాషలోఁగల మహాకావ్యములనుండి యుద్ధృతములగు పద్యరత్నములతో విలసిల్లు నీచిన్నగ్రంథము నిక్కముగాఁ గవిసూక్తిసుధానిధియే. కేవలము మహాకవుల పద్యరత్నములచేతనే కాక నీతిబోధకములై పరమార్థగంభీరములై స్త్రీబాలవృద్ధులకు సహితము మనుష్యధర్మము నుద్బోధింపఁజాలు కథాప్రకరణములతోఁ బఠనపాఠనసుఖముగా సంగ్రథితమగు నీపుస్తకమెల్లకును జదువఁదగినది. ఇంక విశేషించి పరీక్షలకు సామాన్యముగా నియమింపఁబడు భారతభాగవతరామాయణములలోని యుచితరమణీయప్రకరణములె కలవు కాన బాలశాలలలో నిశ్శంకముగా విద్యార్థులకుఁ బఠనీయగ్రంథముగా నేర్పఱచుటకిది యర్హమగుటయు, సర్వవిధములవారికి సంభావనీయమగుటయు నిక్కము. ముఖ్యముగా బాలురకుఁ బ్రాయమున సద్ధర్మోపదేశము గావలయు నట్లుగాక కాలకౌటిల్యబలముచే దానిని విడనాడి వారిఁ గాకిరిబీకిరిగా జదివించి మనోబుద్ధిబలములకుం దగినంత సత్పరిశ్రమము లేక నిర్గుణముగాఁ జెడఁ గొట్టినయెడల భాషయుఁ బ్రజయు దేశము నొక్కపెట్టఁ జెడుననుట యెల్లరెఱింగినదే. సద్ధర్మబోధనమునఁ బద్యశైలీసౌలభ్యమునఁ గథాశరీరకథనంబున నెట్టిలోపములు గానరాని దీని నెల్లరును ముఖ్యముగాఁ బాఠశాలాధికారులు తప్పక యాదరింతురని విశ్వసించు

చున్నాను. విద్యార్థులకుఁ జాల నుపయుక్తమగు టిప్పణము కూడ నిందుఁ జేర్పఁబడియె. ఈ టిప్పణము నిర్దుష్టమై ముఖ్యార్థవివేచకమై యున్నది.

మా-రామకృష్ణకవి, (యమ్. ఏ.)

ఆంధ్రమునందు, హైస్కూళ్ళకుఁదగిన పఠనీయగ్రంథములు అనేకము లుండినప్పటికిని, గొప్ప కావ్యములలోనుండి సారాంశములు గల భాగములను అక్కడక్కడ ఎత్తి ఒకటిగా చేర్చి పోగుచేయఁబడిన పుస్తకములు విశేషముగా కానరావు. తెనుగుభాషను సమగ్రముగాగాని, ఎక్కువగఁగాని చదివి అందలి విశేషాంశములను గ్రహించి ఆనందించుటకు అవకాశము లేని బాలురకు ఆంధ్రసారస్వతములో గొప్పకవులు రచించిన పద్యాత్మకముగనుండు కథలను, వారి శైలియు, అలంకారములను, శీఘ్రకాలములోనే బోధించునట్టి గ్రంథములు ఆవశ్యకము లని దృఢముగా చెప్పఁగలను. అట్టిగ్రంథములలో కవిసూక్తిసుధానిధి మిక్కిలి యుత్కృష్టమై యున్నదనుటకు సంశయము లేదు. ఇదిగాక బాలురకు ఏపదములకు అవశ్యముగ టీక కావలయునో అట్టివానికే గ్రంథాంతమందు అర్థము లియ్యఁబడి యున్నవి. ఇందుచే బాలురు, ఎవరి సహాయము లేకయే గ్రంథమును చదువుకొని విషయములను గ్రహింపఁగలరు. ఇట్టిగ్రంథముల పరంపరకు ఇది మొదటిగ్రంథము కాఁబోలునని ఊహించుచున్నాను.

వెల్లాల-వెంకటసుబ్బయ్య బి.ఏ., ఎల్.టి.
మదరాసు పచ్చయప్ప కలాశాల,
ప్రధానోపాధ్యాయులు.

# పీఠిక.

ప్రస్తుతము సెకండరీపాఠశాలలోని IV & V ఫారములలో విద్యార్థులకు నలోపాఖ్యానము, సుగ్రీవకల్యాణము, కుచేలోపాఖ్యానము మొదలగు పద్యకావ్యములే పఠనీయములై యున్నవి. ఇయ్యవి తఱచు ప్రతిసంవత్సరము ప్రతిపాఠశాలలోను పఠనీయముగా నిర్ణయింపఁ బడుటంజేసి, విద్యార్థులకేని, ఉపాధ్యాయులకేని చర్వితచర్వణములై, విసుగుపుట్టించుటయె కాక, యాంధ్రవాఙ్మయంబున నింక వేఱు నీతిబోధకములైన పద్యగ్రంథములే లేనట్లు నొక భ్రమపుట్టింపుచుండె. అట్టి కొఱంతయు, భ్రమయు నివారింపఁ బూని, నన్నయభట్టు, తిక్కనసోమయాజి, పోతనామాత్యుఁడు మున్నగు మహాకవుల యొక్క నీతిబోధకములగు సూక్తులఁ గొన్నింటి నేఱి వానికి లఘుటిప్పణము చేర్చి "కవిసూక్తిసుధానిధి" యనుపేర నీ పొత్తము ప్రకటింపఁబడినది. ఇందుఁ బొందుపఱచిన చరితలు నీతిబోధకములై, కథాచమత్కృతిగలిగి, బాలురకుఁ జదువఁ జదువ, నభిరుచి గలిగింపుచున్నవి. ఇందు విద్యార్థులకు బోధింపఁదగని యనుచితవర్ణనలు మందునకైనను గానరావు. అంతియకాక, యిందలి కవిసూక్తులు బాలురు వల్లింపఁదగినంత చిన్నవై వారు తేలికగా నవగాహన

చేసికొనఁదగిన భావపుష్టిగలిగి యున్నవి. కావునఁ బండితోత్తములందఱీగ్రంథము నాదరించి, దీనిని తమవిద్యార్థులకుఁ బఠనీయముగాఁ జేయుదురుగాక యని ప్రార్థించుచున్నాము.

ఇందు లోపము లేవేని యున్నఁ దెలిపినచో వానిని గృతజ్ఞతతో సవరించుకొని ద్వితీయముద్రణమునందుఁ దొలఁగించుటకుఁ గడఁగువారము.

అత్యల్పకాలములో నిండియాముద్రాక్షరశాలవారు కష్టమని భావింపక చక్కఁగ ముద్రించి యిచ్చినందులకెంతయు సంస్తవనీయులు.

ఇట్లు విధేయులు
ఆంధ్రభాషోపాధ్యాయులు
పచ్చయప్పకళాశాలా హైస్కూలు,
మదరాసు.

శ్రీరస్తు.

# కవిసూక్తిసుధానిధి.

## పరీక్షిచ్ఛాపము.

(భాగవతములోనిది.)

ఉ. ఎవ్వనిచే జనించు జగమెవ్వనిలోపల నుండు లీనమై
యెవ్వనియందు డిందుఁ బరమేశ్వరుఁ డెవ్వఁడు మూలకారణం
బెవ్వఁ డనాదిమధ్యలయుఁ డెవ్వఁడు సర్వముఁ దానయైనవాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేఁడెదన్.

సూతుఁడు శౌనకాదిమునులకుఁ జెప్పుట.

క. మిముబోఁటి పెద్దవారలు
కమలాక్షునిచరిత మడుగఁగాఁ జెప్పెడి భా
గ్యము గలిగె నేఁడు నాజ
న్మము సఫలం బయ్యె వృద్ధమాన్యుఁడ నగుటన్. ౧

క. కులహీనుఁడు నారాయణు
విలసత్కథనములు గడఁక వినిపించినఁ ద
త్కులహీనతఁ బాసి మహో
జ్జ్వలకులజత్వమును బొందు సన్మునులారా. ౨

సీ. ఎవ్వనిగుణజాల మెన్న జిహ్వలు లేక
నలినగర్భుఁడు లోనంతుఁ డింద్రుఁడు
కోరెదు విబుధేంద్ర కోటి నెల్లక లక్ష్మి
ప్రార్థించె నెవ్వని పాదరజము
బ్రహ్మ యెవ్వనిపాద పద్మంబు గడిగిన
జలము ధన్యత నిచ్చె జనుల కెల్ల

భగవంతుఁ డనియెడి భద్రశబ్దమునకు
నెవ్వఁ డర్థాకృతి నేపు మిగులు
ఆ. నేమహాత్ము నాశ్రయించి శరీరాది
సంగకోటి నెల్ల సంహరించి
ప్రాభవమున మునులు పారమహంస్యంబు
నొంది తిరిగి రాక యుందు రెలమి. 3

చ. క్రమమున మింటికై యెగయఁగాక విహంగము మింటిదైనపా
రము గన నేర్చునే హరిపరాక్రమ మోపినయంతఁగాక స
ర్వము వివరింప నెవ్వఁడు ప్రవర్తకుఁడౌ మునులార నాదు చి
త్తమునకు నెంతగానఁబడెఁ దప్పక చెప్పెద మీకునంతయున్.

## పరీక్షితుఁడు వేఁట కేఁగుట.

క. వేదండపురాధీశుఁడు
కోదండము సేతఁ బట్టికొని గహనములో
వేదండాదుల నొకనాఁ
డేదండలఁ బోవనీక యెగచె న్బలిమిన్. ౪

క. ఒగ్గములు ద్రవ్వి పడుమని
యొగ్గెడు పెనుఁదెరల వలల నురలు మృగములన్
డగ్గఱి చంపెడు వేడుక
వెగ్గలమై చిత్తమందు వెంటాడింపన్. ౫

క. కోలముల గవయ వృక . శా
ర్దూలములఁ దరక్షు ఖడ్గ రోహిత హరి శం

డాలముల శరభచమర
వ్యాలముల వధించె విభుఁడు । వడి నోలములన్. ౭

## పరీక్షిత్తు శమీకునిపై మృతసర్పము నెత్తివైచుట.

క. మృగయులు మెచ్చ నగేంద్రుఁడు
మృగరాజపరాక్రమమున । మెఱసి హరించెన్
మృగధరమండలమునఁ గల
మృగ మొక్కటి దక్క సర్వ । మృగముల నెల్లన్. ౮

వ. ఇట్లు వాటంబయిన వేఁటతమకంబున మృగంబుల వెంబడిం బడి యెగుచుచుం జరించుటం జేసి బుభుక్షాపిపాసలవలన మిగులఁ బరిశ్రాంతుండయి ధరణీకాంతుండు చల్లని నీటి కొలంకులంగానక కలంగెడుచిత్తంబుతోఁ జనిచని యొక్క తపోవనంబు గని యందు. ౯

సీ. మెలఁగుట చాలించి । మీలితనేత్రుఁడై
శాంతుఁడై కూర్చుండి । జడత లేక
ప్రాణమనోబుద్ధి । పంచేంద్రియంబుల
బహిరంగవీథుల । బాఱనీక
జాగరణాదిక । స్థానత్రయము దాఁటి
పరమమై యుండెడి । పదముఁ దెలిసి
బ్రహ్మభూతత్వసం । ప్రాప్తి విక్రియుఁడయి
యతిదీర్ఘజటలు త । న్నావరింప
తే. నలఘురురుచర్మధారియై । యలరుచున్న
తపసిఁ బొడగని శోషితతాలుఁ డగుచు

నెండి తడిలేక కుత్తుక నెలుఁగు డింద
మందభాషల డగ్గఱి మనుజవిభుఁడు. ౧౦

క. తోయములు తెమ్ము మా కీ
తోయము వేఁటాడువేళఁ దొల్లిఁ బొడమ దీ
తోయము క్రియ జలదాహము
తోయమువారలును లేరు దుస్సహ మనఘా. ౧౧

వ. అని భూవరుండు శమీకమహాముని సమాధినిష్ఠుండును
విస్మృతబాహ్యాంతరింద్రియకృత్యసంచారుండును హరిచింతా
పరుండు నయి యుండుటఁ జింతింపక. ౧౨

ఉ. కన్నులు మూసి బ్రాహ్మణుఁడు గర్వముతోడుత నున్నవాఁడు చే
సన్నలనైన రమ్మనఁడు చాలజలంబులుఁ దెచ్చిపోయఁ డే
మున్ననలైనఁ జేయఁడు సమగ్రఫలంబులు వెట్టఁ డింత సం
పన్నత నొందునే తన తపస్స్ఫురణాప్రతిమప్రభావముల్.

గీ. వారిఁ గోరుచున్న వారికి శీతల
వారి నిచుట యెట్టి వారికైన
వారితంబుగాని వలసిన ధర్మంబు
వారి యిడఁక దాహవారి గాఁడు. ౧౪

చ. అనిమనుజేశ్వరుండు మృగయావసరాయతతోయదాహసం
జనిత దురంతకోపమున సంయమిఁ దన్నుఁ దిరస్కరించి పూ
జనములు సేయఁడంచు మృతసర్పము నొక్కటి వింటికొప్పునన్
బనివడి తెచ్చి వైచె నటు బ్రహ్మమునీంద్రుని యాసవేదికన్.

వ. ఇట్లు తండు ప్రత్యాహృతబాహ్యాంతరింద్రియుం డగుచు మీలి
తలోచనుం డగునొప్పునో యట్లుగాక గతాగతులగు క్షేత్ర

బంధువులచే నేమి యని మృషాసమాధినిష్ఠుండగు నోపునో
యని వితర్కించుచు వృథారోషదర్పంబున మునిమూపున
గతాసువైన సర్పంబు నిడి నరేశ్వరుండు దనపురంబునకుం
జనియె నంత సమీపవర్తులైన మునికుమారులు చూచి
శమీకనందనుండైన శృంగికడకుం జని. ౧౬

క. వరగంధగజస్యందన
తురగంబుల నేలురాజు ద్రోహాతురుఁడై
పరఁగ స్విజనకుని మెడ
నురగముఁ దగిలించి పోయె నోడక తండ్రీ. ౧౭

వ. అని పలికిన సమానవయోరూపమునికుమారలీలాసంగి
యయిన శృంగి శృంగంబులతోడి మూర్తి ధరియించినట్లు
విజృంభించి రోషసంరంభంబున నదరిపడి బల్యన్నంబుల
భుజించి పుష్టంబులగు బలిపుష్టంబులఁబోలి బలిసియు
ద్వారంబులం గాచికొనియుండు సారమేయంబులపగిది
దాసభూతులగుక్షత్రియాభాసులెట్లు బ్రాహ్మణోత్తములచే
స్వరక్షకులుగ నిరూపితులయిరి. అట్టివార లెట్లు తద్గృహం
బుల భాండసహితంబగు నన్నంబు భుజింప నర్హు లగుదురు.
తత్కృతంబులైన ద్రోహంబు లెట్లు నిజస్వామిం జెందునని
మఱియు నిట్లనియె. ౧౮

ఉ. ఆడఁడు తన్ను దూషణములాశ్రమవాసులఁ గాని వైరులం
గూడఁడు కందమూలములు గూడుగఁ దించుసమాధిచిత్తుఁడై
వీడఁడు లోనిమూర్ఖులను విష్ణునిఁ దక్కఁ బరప్రపంచముం
జూడఁడు ముద్దురాఁడు ఫణిఁ జుట్టఁగ నేటికి రాచవానికిన్. ౧౯

ఉ. హోముహిరణ్యదానములఁ బుచ్చుకొనంగ ధనంబు లేమియుం
దేము సవంచనంబులుగ దీవెనలిచ్చుచు వేసరింపఁగా
రాము వనంబులన్ గృహావిరాములమై నివసింపఁ జెల్లదే
పామును వైవఁగాఁదగునె బ్రహ్మమునీంద్రు భుజార్గళంబునన్.

క. పుడమిఁగల జనులు పొగడఁగఁ
గుడుతురు గట్టుదురు గాక కువలయపతులై
యడవుల నిడుమలఁ బడియెడి
బడుగులమెడఁ నిడఁగఁదగునె పన్నగశవముల్. ౧౧

క. భగవంతుఁడు గోవిందుఁడు
జగతిం బెడ వాసి చనిన శాసింపంగాఁ
దగనరులు లేమి దుర్జను
లెగసి మహాసాధుజనుల నేచెద రకటా. ౧౨

క. బాలకులార ధరిత్రీ
పాలకు శపియింతు ననుచు బలు విడిసి విలో
లాలకుఁ డగుమునికుంజర
బాలకుఁ డరిగెం ద్రిలోకపాలకు లదరన్. ౧౩

వ. ఇట్లు రోషించి కౌశికీనదికిఁ జని జలోపస్పర్శనంబు చేసి.

ఉ. ఓడక వింటికొప్పున మృతోరగముం గొనివచ్చి మాఱు మా
టాడకయున్న మజ్జనకు నంసతలంబునఁ బెట్టి దుర్మద
క్రీడఁ జరించురాజు హార కేశవు లొడ్డినఁ గానఁజచ్చుఁ బో
నేడవనాఁడు తక్షకఫణీంద్రవిషానల హేతిసంహతిన్. ౧౪

వ. అని శమీకమహామునికుమారుండైన శృంగి పరీక్షిన్నరేం
ద్రుని శపియించి నిజాశ్రమంబునకుం జనుదెంచి కంఠలగ్న
కాకోదరుండైన తండ్రిం జూచి. ౨౬

క. ఇయ్యెడ నీకంఠమునకు
నియ్యురగశవంబు దెచ్చి యిటు వైచిన యా
యయ్యా నిఁక నేమి సేయుదు
నెయ్యంబులు లేవు సుమ్ము నృపులకుఁ దండ్రీ. ౨౭

శా. ప్రారంభంబున వేఁట వచ్చి ధరణీపాలుండు మాతండ్రిపై
నేరం బేమియు లేదు సర్పశవముం న్నేఁడుగ్రుఁడై వైచినాఁ
డీరీతిన్ ఫణి క్రమ్మఱన్ బ్రతుకునో హింసించునో కోఱలన్
రాఁగే తాపసులార దీనిఁ దివరే రక్షింపరే మొక్కెదన్.

వ. అని సర్పంబు దిగుచు నేర్పులేక యెలుంగెత్తివిలపించుచున్న
కుమారకురోదనధ్వని విని యాంగీరసుండైన శమీకుండు
సమాధిఁ జాలించి మెల్లనఁ గన్నులు దెఱచి మూపున వ్రేలు
చున్నమృతోరగంబు వీక్షించి పారవైచి కుమారకుం జూచి.

క. ఏకీడు నాచరింపము
లోకులకున్ మనము సర్వలోకసములమున్
శోకింప నేల పుత్రక
కాకోదర మేల వచ్చెఁ గంఠంబునకున్. ౩౦

వ. అని యడిగినతండ్రికిఁ గొడుకు రాజు వచ్చి సర్పంబు వైచు
టయుం దాను శపియించుటయును వినుపించినఁ దండ్రి
గొడుకువలన సంతసింపక యిట్లనియె. ౩౧

క. బెట్టిదమగు శాపమునకు
దట్టపు ద్రోహంబు గాదు । ధరణీకాంతుం
గట్టా యేల శపించితి
పట్టీ తక్షకవిషాగ్ని । పాలగు మనుచున్. ౩౨

గీ. తల్లికడుపులోన । దగ్ధుఁడై క్రమ్మఱఁ
గమలనాభుకరుణఁ । గలిగినాఁడు
బలిమి కలిగి ప్రజలఁ । బాలించుచున్నాఁడు
దిట్టవడుగ రాజుఁ । దిట్ట నగునె. ౩౩

ఉ. కాపరిలేనిగొఱ్ఱియల । కైవడిఁ గంటకచోరకోటిచే
నేపరియున్న దీభువన । మీశుఁడు కృష్ణుఁడు లేమి నిట్టిచో
భూపరిపాలనంబు సమ । బుద్ధి నితం డొనరింపఁ జెల్లనే
యీపరిపాటిద్రోహమున । కిట్లు శపింపఁగ నేల బాలకా. ౩౪

సీ. పాపంబు నీచేతఁ । బ్రాపించె నను కిఁక
రాజు నశించిన । రాజ్యమందు
బలవంతుఁ డగువాఁడు । బలహీనుపశుదార
హయసువర్ణాదుల । నపహరించు
జారచోరాదులు సం । చరింతురు ప్రజ
కన్యోన్యకలహంబు । లతిశయిల్లు
వైదికంబై యున్న । వర్ణాశ్రమాచార
ధర్మ మించుక లేక । తప్పిపోవు

ఆ. నంతమీఁద లోకు । లర్థకామంబులఁ
దగిలి సంచరింప । ధరణి నెల్ల

వర్ణసంకరములు వచ్చును మర్కట
సారమేయకులము మేరఁ బుత్ర. ౩౫

ఉ. భారతవంశజుం బరమభాగవతుం హయమేధయాజి నా
చారపరుం మహానయవిశారదు రాజకులైకభూషణుం
నీరముఁ గోరి నేఁడు మనయేలకు వచ్చిన భక్తి నర్థిస
త్కారము సేసి పంపఁ జనుఁగాక శపింపఁగ నీకు ధర్మమే.

క. భూపతికి నిరపరాధము
శాపము దా నిచ్చె బుద్ధి చాపలమున మా
పాపఁడు నీఁ డొనరించిన
పాపముఁ బొలఁగించు కృష్ణ పరమేశ హరీ. ౩౬

క. పొడిచినఁ దిట్టినఁ గొట్టినఁ
బడుచుందురు గాని పరమభాగవతులు దా
రొడఁబడరు మారు సేయఁగఁ
గొడుకా విభుఁ డెగ్గు సేయఁ గోరఁడు నీకున్. ౩౭

క. అలుగరు కలఁగరు సాధులు
మిళితములై పరులవలన మేలుం గీడున్
నెలకొనిన నైన నాత్మకు
నెలయవు సుఖదుఃఖచయము లుగ్రములగుచున్. ౩౮

వ. అని యిట్లు శమీకమహామునీంద్రుండు కొడుకు సేసిన పాపంబునకు సంతాపంబు నొందుచుండె నంత శమీకప్రేషితుండగు శిష్యునివలన నామునికుమారకు శాపంబు విని యా యభిమన్యుపుత్త్రుండు గామక్రోధాదివిషయాసక్తుండగు తన

కుఁ దక్షకవిషాగ్ని విరక్తిబీజం బగు ననుచుఁ గరినగరంబున
కుం జని యేకాంతంబున. ౪౦

ఉ. ఏటికి వేఁట వోయితి మునీంద్రుఁడు గాఢసమాధి నుండఁగా
నేటికిఁ దద్భుజాగ్రమున నేసితి సర్పశవంబు దెచ్చి నేఁ
డేటికిఁ బాపసాహసము లీక్రియఁ జేసితి దైవయోగమున్
దాఁటఁగరాదు వేగిరమె తథ్యము గీడు జనించు ఘోరమై.

ఉ. పాము విషాగ్నికీలలను బ్రాణము లేగిన నేగుఁగాక నీ
భూమియు రాజ్యమున్ సుతులు భోగము వోయినఁ బోవుఁగాక సౌ
దామినిఁ బోలు జీవనముఁ దథ్యముగాఁ దలపోసి యింక నే
నేమని మారుదిట్టుదు మునీంద్రకుమారకు దుర్నివారకున్.

గీ. రాజు ననుచుఁ బోయి రాజ్యగర్వంబున
వనముకోలకు వారి వనము సొచ్చి
దందశూకశవముఁ దండ్రిపై వైచినఁ
బాలియఁ దిట్ట కేల పోవు సుతుఁడు. ౪౩

క. గోవులకున్ బ్రాహ్మణులకు
దేవతలకు నెల్ల ప్రొద్దు దెంపునఁ గీడుం
గావించు పాపమానస
మేవిధమునఁ బుట్టకుండునే వారింతున్. ౪౪

వ. అని వితర్కించి. ౪౫

క. దామోదరపదభక్తిం
గామాదుల గెల్చినాఁడు గావునఁ గరుణన్
భూమీశుఁ డలుగఁ డయ్యును
సామర్థ్యము గలిగి దోషసంగిన్ శృంగిన్. ౪౬

---

శ్రీ ర స్తు.

# క వి సూ క్తి సు ధా ని ధి.

## అర్జునుఁ డశ్వత్థామ నవమానించుట.

(భా గ వ త ము లో ని ది.)

ఉ. బాలురచావు కర్ణములఁ బడ్డఁ గడంగి యలంగి యోరువం
జాలక బాష్పతోయకణజాలము చెక్కుల రాల నేడ్చు పాం
చాలతనూజ నేలఁబడి జాలిఁబడం గని యెత్తి మంజువా
చాలతఁ జూపుచుం జికురజాలము దువ్వుచుఁ గ్రీడి యిట్లనున్.

శా. ధరణీశాత్మజ నీకు నేల వగవన్ ధర్మంబె తద్ద్రౌణి ని
ష్కరుణుండై విదళించె బాలకుల మద్గాండీవనిర్ముక్త భీ
కరబాణంబుల నేఁడు వానిశిరముం ఖండించి నేఁ దెత్తుఁ ద
చ్ఛిరముం ద్రొక్కి జలంబులాడు మిచటన్ శీతాంశుబింబాననా.

వ. అని యిట్లోడంబరిచి తనకు మిత్రుండును సారథియు నైన
హరి మేలనుచుండం గవచంబు దొడిగి గాండీవంబు ధరియించి
కపిధ్వజుండై గురుసుతుని వెంట రథంబుఁ దోలించిన. 3

శా. తన్నుం జంపెద నంచు వచ్చు విజయుం దర్శించి తద్ద్రౌణి యా
పన్నుండై శిశుహంత గావున నిజప్రాణేచ్ఛఁ బారెన్ వడిన్
మున్నుం బ్రహ్మ మృగాకృతిం..............................నా
సన్నుండౌ హరుఁ జూచి పాఱు పగిదిన్ సర్వేంద్రియభ్రాంతితోన్.

వ. ఇట్లోపినంత దూరంబునుం బరువిడి వెనుకఁ జూచి రథతు
రంగంబు లలయుటయుఁ దెలిసి నిలిచి ప్రాణరక్షణంబునకు
నొం డుపాయంబు లేదని నిశ్చయించి జలంబులు వార్చి ద్రోణ.

నందనుండు సమాహితచిత్తుండై ప్రయోగంబ కాని యుప
సంహారంబు నేరకయ్యుం బ్రాణసంరక్షణార్థంబునకై పార్థుని
మీఁద బ్రహ్మశిరోనామకాస్త్రంబు ప్రయోగించిన నది
ప్రచండతేజంబున దిగంతరాళంబులు నిండి ప్రాణభయం
కరంబై తోఁచిన హరికి నర్జునుం డిట్లనియె. ౫

సీ. పద్మలోచన కృష్ణ భక్తాభయప్రద
వినుము సంసారాగ్ని వేర్చుచున్న
జనులసంసారంబు సంహరింపఁగ నీవు
దక్క నన్యులు లేరు తలఁచి చూడ
సాక్షాత్కరించిన సర్వేశ్వరుండవు
ప్రకృతిపరుండవు పరమపురుష
నీప్రబోధముచేత నీమాయ సంతతియు
సహింతుఁ నిశ్శ్రేయ సాత్మయందు

ఆ-వె. మాయయందు మునిఁగి మనువారలకుఁ గృపఁ
జేసి ధర్మముఖ్య చిహ్నమైన
శుభము సేయుచుందు సుజనుల నవనిలో
గావఁ బుట్టుదువు జగన్నివాస. ౬

క. ఇది యొకతేజము భూమియుఁ
జదలును దిక్కులును నిండి సర్వంకషమై
యెదురై వచ్చుచు నున్నది
విదితముగా నెఱుఁగఁజెప్పవే దేవేశా. ౭

వ. అనిన హరి యిట్లనియె. ౯

శా. జిహ్మాత్మంబునఁ బాఱి ద్రోణజుఁడు దుశ్శీలుండు ప్రాణేచ్ఛువై
బ్రహ్మాస్త్రంబదె యేయ వచ్చె నిదె తద్బాణాగ్ని బీభత్స నీ
బహ్మాస్త్రంబునఁ గాని దీని మఱలింప న్రాదు సంహార మీ
బ్రహ్మోపత్యమెఱుంగఁ జేయుము వడిన్ బ్రహ్మాస్త్రముల్ దీనిపై.

వ. అనిన నర్జునుండు జలంబులు వార్చి హరికిం బ్రదక్షిణంబు వచ్చి ద్రోణనందనుం డేసిన యస్త్రంబు మీఁదఁ దన బ్రహ్మాస్త్రంబు ప్రయోగించెను. ౧౦

మ. అవనివ్యోమములందు నిండితసంఘోరనా రెండు బ్రహ్మాస్త్రముల్
రవివహ్నిద్యుతిఁ బోరుచుం ద్రిభువనత్రాసంబు గావింపఁగా
వివశభ్రాంతి యుగాంతమో యని ప్రజల్ వీక్షింప నా వేళ మా
ధవునాజ్ఞన్ విజయుండు సేసె విశిఖద్వంద్వోపసంహారమున్.

వ. ఇట్లస్త్రద్వయంబు నుపసంహరించి ధనంజయుండు ద్రోణనందనుం గూడ నరిగి పట్టుకొని రోషారుణితలోచనుండై యాజకుండు రజ్జువులఁ బశువుం గట్టిన చందంబున బంధించి శిబిరంబు కడకుం గొని చని హింసింతు నని తిగిచినం జూచి హరి యిట్లనియె. ౧౧

ఉ. మాఱుపడంగ లేని యసంస్థుల సుప్తుల సస్త్రవిద్యలం
దేఱని పిన్నపాపల వధించి నిషిద్ధపుఁ గ్రూరకర్ముఁడై
పాఱుఁడె వీఁడు పాతకుఁడు ప్రాణభయంబున వచ్చె నూర్చుచుం
బాఱెడి వీనిఁ గావకు కృపామతి నర్జున పాపవర్జనా. ౧౨

చ. వెఱచినవాని దైన్యమునఁ వేఁదుఱునొందినవాని నిద్రమై
మఱచినవాని సౌఖ్యమునకై మద్యము ద్రావినవాని భగ్నుఁడై
పఱచినవాని సాధుజనభావమువానిని గావుమంచు వా
చఱచినవానిఁ గామినులఁ జంపుట ధర్మము గాదు ఫల్గునా.

శా. స్వప్రాణంబుల నెవ్వఁడేనిఁ గరుణాసంగంబు చాలించి య
న్యప్రాణంబులచేత రక్షణము సేయున్ వాఁ డధోలోకదుః
ఖప్రాప్తుండగు రాజదండమున సత్కల్యాణుఁడౌ నైన నీ
విప్రున్ దండితుఁ జేయు మేటికి మహావిభ్రాంతిచేనుండఁగన్.

వ. అని యివ్విధంబునఁ గృష్ణుం డానతిచ్చిన బ్రాహ్మణుండు గృతాపరాధుండైన వధ్యుండు గాఁడని ధర్మంబుదలంచి చంపక ద్రుపదరాజపుత్రికిం దనచేసినప్రతిజ్ఞం దలంచి బద్ధుండైనగురునందనుఁ దోడ్కొని కృష్ణుండు సారథ్యంబు సేయ శిబిరంబుకడకు వచ్చి. ౧౫

క. సురరాజసుతుఁడు చూపెను
దురవధిసుతశోకయుతకు ద్రుపదునిసుతకుం
బరిచలితాంగశ్రేణిం
బరుషమహాపాశబద్ధపాణిన్ ద్రౌణిన్. ౧౬

వ. ఇట్లర్జునుండు దెచ్చిచూపిన బాలవధజనితలజ్జాపరాఙ్ముఖుండైనగురునికొడుకుం జూచి మ్రొక్కి సుస్వభావయగు ద్రౌపది యిట్లనియె. ౧౭

మ. పరఁగన్ మామకవారలందఱును మున్ బాణప్రయోగోపసం
హరణాద్యాయుధవిద్యలన్నియును ద్రోణాచార్యుచే నభ్యసిం

చిరి పుత్రాకృతి నున్నద్రోణుఁడవు నీచిత్తంబులో లేశమున్
గరుణాసంగము లేక శిష్యసుతులన్ ఖండింపఁగాన్ బాడియే.

క. భూసురుఁడవు బుద్ధిదయా
భాసురుఁడవు శుద్ధవీరభటసందోహా
గ్రేసరుఁడవు శిశుమారణ
మాసురకృత్యంబు ధర్మ మగునే తండ్రి. ౧౯

శా. ఉద్రేకంబున రారు శస్త్రధరులై యుద్ధావనిన్ లేరు కిం
చిద్ద్రోహంబును నీకుఁ జేయరు బలోత్సేకంబుతోఁ జీఁకటిన్
భద్రాకారులఁ జన్నపాపల రణప్రౌఢక్రియాహీనులన్
నిద్రాసక్తుల సంహరింప నకటా నీచేతు లెట్లాడెనో ౨౦

ఉ. అక్కట పుత్రశోకజనితాకులభారవిషణ్ణచిత్తనై
పొక్కుచునున్నభంగిని నుఁ బోరఁ గిరీటి నిబద్ధుఁ జేసి నేఁ
డిక్కడి కీడ్చి తెచ్చుట సహింపనిదై భవదీయమాత నేఁ
డెక్కడ నిట్టిశోకమున నేక్రియ నేడ్చుచుఁ బొక్కుచున్నదో.

వ. అని కృష్ణార్జునులం జూచి యిట్లనియె. ౨౧

ఉ. ద్రోణునితో శిఖంబడక ద్రోణకుటుంబిని యున్న దింట న
క్షీణతనూజశోకవివశీకృతనై విలపించుభంగి నీ
ద్రాణిఁ దెరల్చి తెచ్చుటకు దైన్యమునొందుచు నెంతఁ బొక్కునో
ప్రాణవిముక్తుఁడైన పతిపాపము బ్రాహ్మణహింస మానకే.

క. భూపాలకులకు విప్రులఁ
గోపింపఁగఁ జేయఁదగదు కోపించినఁ డ

తోఁ గోపానలంబు మొదలికి
భూపాలాటవులఁ గాల్చు భూకంపముగన్. ౨౪

వ. అని యిట్లు ధర్మ్యంబును సకరుణంబును నిర్వ్యళీకంబును సమంబును శ్లాఘ్యంబును నగు ద్రౌపది పలుకులకు ధర్మనందనుండు సంతసిల్లె నకుల సహదేవ సాత్యకి ధనంజయ కృష్ణులు సమ్మతించిరి సమ్మతింపక భీముం డిట్లనియె. ౨౫

చ. కొడుకులఁ బట్టిచంపెనని కోపము నొందదు బాలఘాతకున్
విడువు మటంచుఁ జెప్పెడిని వెఱ్ఱిది ద్రౌపది వీఁడు విప్రుఁడే
విడువఁగ నేల చంపుఁ డిటు వీనిని మీరలు చంపరేని నా
పిడికిటిపోటునన్ శిరము భిన్నము సేసెద జూడుఁ డిందఱున్.

వ. అని పలికిన నశ్వత్థామకు ద్రౌపది యడ్డంబు వచ్చె భీముని సంరంభంబు సూచి హరి చతుర్భుజుండై రెండు చేతుల భీముని వారించి కడమ రెంటను ద్రుపదపుత్రికను దలంగం ద్రొబ్బి నగుచు భీమున కిట్లనియె. ౨౭

ఉ. అప్యుఁడు గాఁడు వీఁడు శిశుహంతకు రాత్మకుఁ డాతతాయి హం
తవ్యుఁడు బ్రహ్మబంధుఁ డగు దప్పదు నిక్కము బ్రాహ్మణో నహం
తవ్య యటంచు వేదము శ్రుతంబగుఁ గాన ధర్మదృష్టి గ
ర్తవ్యము వీనిఁ గాచుట యథాస్థితిఁ జూడుము పాండవోత్తమా.

వ. అని సరసాలాపంబు లాడి పవననందను నొడంబఱచి యర్జునుం జూచి ద్రౌపదికి నాకు భీమసేనునకు సమ్మతంబుగ మున్ను నీ చేసిన ప్రతిజ్ఞయు సిద్ధించునట్లు నా పంపు సేయుమని నారాయణుం డానతిచ్చిన నర్జునుండు దదనుమతంబున. ౨౯

శా. విశ్వస్తుత్యుఁడు శక్రసూనుఁడు మహావీరుండు ఘోరాసిచే
నశ్వత్థామశిరోజముల్ దఱిఁగి చూడాంతర్మహారత్నముల్
శశ్వత్కీర్తి వెలుంగఁబుచ్చుకొని పాశవ్రాతబంధంబులన్
విశ్వాసంబున నూడ్చి ద్రోబ్బశిబిరోర్వీభాగముం బాసిపోన్.

క. నిబ్బరపుబాలహంతయుఁ
గొబ్బునఁ దేజంబు మణియుఁ గోల్పడి నతుఁడై
ప్రబ్బినచింతన్ విప్రుఁడు
సిబ్బితితో నొదలిగబ్బ సెడి నడిఁ జనియెన్. ౩౧

గీ. ధనముగొనుట యొండె దలగొఱుగుట యొండె
నాలయంబు వెడల నడుచు టొండెఁ
గాని చంపఁదగిన కర్మంబు సేసినఁ
జంపఁదగదు విప్రజాతిఁ బతికి. ౩౨

---

## అష్టావక్రునిచరిత్రము.

(భారతములోనిది.)

వ. తొల్లి యేకపాదుం డనుమునివరుండు తనవిద్యావిభవంబున సుజాత యనుదాని వివాహంబై వనంబున ఘోరతపంబుఁ జేయుచు ననవరతంబును శిష్యుల వేదంబులు చదివించుచున్నఁ బెద్దకాలంబునకు సుజాత గర్భిణి యైనఁ దద్గర్భంబున నున్నయర్భకుం డొక్కనాఁడు తండ్రికి ట్లనియె. ౧

క. ఎడపడక యహోరాత్రులు
వడిఁ గొని చదివింప నిట్లు వలయునె శిష్యుల్

కడు నిద్ర లేమి నెంతయు
జడమతులై చదువు దప్పఁ – జదువుచు నుండన్. ౭

వ. అని యుపలంభించి పలికిన నలిగి యేకపాదుండు నీ వధ్యయ
నంబునకు వక్రంబుగాఁ బలికితివి గావున నెనిమిదివంకలు
గలశరీరంబుతో జన్మింపు మని కొడుకునకు శాపం బిచ్చిన.

గీ. అగ్నికల్పుఁడై మహాత్ముఁడు కడుపునఁ
బెరుగుచుండె నంత – సరసిజాక్షి
ప్రసవకాల మైనఁ – బతి కొక్కనాఁ డిట్టు
లనియెఁ బ్రసవభారమునకు నలరి ౮

క. ధరణిఁ గడుఁ బేదవాఁడను
బురిటికి ఘృతతైలధాన్యములఁ జెచ్చెర ముం
దర సంగ్రహింతు – రవి మన
కరుదుగ నతిదుర్లభంబు – లర్థము లేమిన్. ౯

వ. ఏమి సేయుదు నివ్విధంబున నీప్రసవక్లేశం బెట్టు వాయుదు
ననిన నేకపాదుండు ధనార్థియయి జనకరాజుపాలికిం జని
వానియజ్ఞంబునందు వరుణపుత్రుం డైనవందితో వివాదం
బు సేసి యోటువడి లజ్జామగ్నుం డై యున్న నిట సుజాత
ప్రసూతియై యష్టావక్రుం గనియెఁ దత్కాలంబున నుద్దా
లకుభార్య శ్వేతకేతుం గనియె నిట్లు మాతులభాగినేయు
లిద్దఱు సవయస్కులై పెరిగి పండ్రెండేండ్లొక్కట నుద్దా
లకునొద్దఁ జదివి యధ్యయనశూరు లై రందు. ౧౦

గీ. తండ్రి యనుచు నుద్దాలకుఁ – దనకుఁ గరము
ప్రీతితో శ్వేతకేతుని – భ్రాత యనుచు

ననఘచరిత్రుఁ డష్టావక్రుఁ డనుదినంబు
నొం డెఱుంగక సుఖలీల నుండునంత. ౭

వ. ఒక్కనాఁ డుద్దాలకునూరు వెక్కియున్నయష్టావక్రుఁ జూచి శ్వేతకేతుండు సహింపక నీ వేల మాయయ్యూరువు వెక్కియుండెదీవు పోయి మీయయ్యూరువుపైన నుండు మని చేయి పట్టి యీడ్చిన నేడ్చుచుం దల్లికడకుం జని యష్టావక్రుం డి ట్లనియె. ౮

క. మాయయ్య యెవ్వ రెక్కడఁ
బోయెం జెప్పు మని తెల్లముగ నడిగి తప
శ్శ్రీయుతుఁడు దండ్రికడకుం
బోయెం దనమామ నెయ్యమునఁ దోడ్కొనుచున్. ౯

వ. ఇ ట్లష్టావక్రుండు దాను ను శ్వేతకేతుండు ను జనకరాజు యజ్ఞంబునకుం జని యందు దౌవారికనివారితులై మూకాంధబధిరపంగుస్త్రీబ్రాహ్మణప్రవేశం బగుచున్న రాజద్వారంబున మమ్ము విద్వాంసుల బ్రాహ్మణుల నేల వారించెద రనిన దౌవారికుం డి ట్లనియె. ౧౦

క. అలఘు లగువృద్ధవిద్వాం
సులకు మహాయాజ్ఞికులకుఁ జొర నర్హం బై
విలసిల్లు యజ్ఞసభ సొర
వలదు చనుం డీరు చిఱుతవారల రనినన్. ౧౧

క. అలయక యేండ్లు గడుం బె
క్కులు జీవించుట * నర గలుగుటయుం దగువృ

* నెర. పాఠాంతరము.

ధులలక్షణమే జ్ఞానము
గలఁడేనిఁ బాలుఁడైనఁ గడు వృద్ధుఁ డుమహీశ. ౧౨

వ. కృతాధ్యయనశీలుండై యాచారపరుం డైనవాఁడు బాలుఁ డయ్యును సర్వజనసంభావనీయుండు ను సర్వజనసంస్తవనీయుం డగు. బాలుఁ డని మమ్ము నవమానింప వలదు. ఏము జనకరాజసదనంబున దర్పితులైన వేదవాదులతో వాదంబు సేయ సమకట్టి వచ్చినవార మనిన దౌవారికుండు వారి నప్పుడు జనకరాజానుమతుండై లబ్ధప్రవేశులం జేసె నంత.

సీ. జనకభూపాలుని సంప్రశ్నముల కెల్ల
నేర్పడ నుత్తరం బిచ్చి వాని
సభయందు భూసుర సంఘమధ్యంబున
వరుణపుత్రుం డైనవందితోడ
వాదంబు సేసి గర్వంబున నాతని
నొడిచి తద్విజితులై యొదిగియున్న
ధరణీసురులఁ దనతండ్రితో నిగ్రహ
ముక్తులఁ జేసె నమ్మునికుమారుఁ

గీ. డధికతేజుఁ డష్టావక్రుఁ డఖిలలోక
పూజితుం డైనజనకుచేఁ బూజ లంది
యేకపాదునిఁ దోడ్కొని యేగుదెంచె
బుధనుతుండు నిజాశ్రమంబునకు నొప్ప. ౧౩

# య వ క్రీ తు చ రి త ము.

(భా ర త ము లో ని ది.)

క. అలఘులు రైభ్యభరద్వా
జులు దమలో సుహృదులై విశుద్ధతపోని
శ్చలితమతు లివ్వనంబున
నొలసి తపం బొప్పఁ జేయుచుండిరి నెమ్మిన్. ౧

వ. అందు రైభ్యుండు కృతాధ్యయనశూరులైన యర్వావసు పరావసు లనుతనయిద్దఱుపుత్రులతో విద్వత్పూజితుండై యున్న వానిం జూచి సహింపనోపక భరద్వాజసుతుండు దపోబలంబున నఖిలవేదశాస్త్రాగమంబులు వడయుదు నని సమిద్ధంబైనయగ్నియందు ధాయ్య సంధించుచు నుగ్రతపంబు సేయుచున్న దాని సహింపనోపక యింద్రుండు వానియొద్దకు వచ్చి నీ వేమి యుద్దేశించి యుగ్రతపంబుఁ జేసెద వనిన శక్రునకు * యవక్రీతుం డి ట్లనియె. ౨

గీ. చదువక యును నాకు సర్వవేదంబులు
సర్వశాస్త్రములును సంభవిల్ల
వలయు నని తలంచి వదలక నిష్ఠతో
నుగ్రతపముఁ జేయుచున్నవాఁడ. ౩

వ. అనిన వాని కింద్రుం డి ట్లనియె. ౪

క. గురుముఖమునఁ బడయక దు
ష్కరతపమునఁ జేసి పడయఁగాఁ బడువిద్యల్
పరమార్థమై మదము మ
త్సరమును గావించు నట్టి సాధుల కైనన్. ౫

* అవక్రీతుఁడు. అని పా.

వ. ఇది విద్యోపార్జనంబున కుపాయంబు గా దని వారించి వాస వుం డరిగిన నుడుగక యవక్రీతుం డెప్పటియట్ల తపంబుఁ జేయుచున్నఁ దదీయతపస్తప్యమానసుండై వృద్ధబ్రాహ్మణుండు వృద్ధవిప్రరూపంబు ధరియించి యశక్తుండై శోషించినశరీరంబుతోడ సికతాముష్టిపరంపర నపారగంభీరగంగాప్రవాహంబునందు సేతుబంధంబు చేయుచున్న నవ్విప్రుం జూచి నవ్వుచు యవక్రీతుం డిట్లనియె. ౬

క. శతవర్షవృద్ధుఁడవు నీ
వతికృశుఁడ వశక్య మైనయర్థమునం దా
తతశక్తిఁ జేసి కడు దు
ర్మతివై తిం కెన్నఁ డిది సమాప్తిం బొందున్. ౭

వ. అనిన విని యింద్రుండు వానిం జూచి యేను నీయట్ల యఘటమానం బైనయర్థంబునందు యత్నంబుఁ జేసెద నని నిజరూపంబుఁ జూపి యిట్లు నిరర్థకప్రయాసం బేల చేసెదు దుడుగు మనిన నే నెట్లు నుడుగ నాయభిమతంబు సఫలంబు సేయవలయునని యవక్రీతుండు శతమఖువలనం దనయభిమతంబు వడసి తత్ప్రకారంబుఁ దండ్రికిం జెప్పిన విని భరద్వాజుండు కొడుకుగర్వంబు సహింపక వేదగీత లైనగాథలయర్థంబు వానికి నిట్లని చెప్పె. ౮

సీ. బాలధి యనుమునిప్రవరుండు పుత్రశో
కాపన్నుఁడై ఘోరమగు తపంబుఁ
జేసి వేల్పుల దయఁ జిరజీవిగాఁ బుత్రుఁ
బడసె మేధావి నాఁ బరఁగువాని

వాఁడు నాయుష్యగర్వమున మునీంద్రుల
నెవ్వరి మెచ్చక యేగి యొక్క
ధనుపాక్షుఁ డనుతపోధనునొద్ద గర్వించి
పలికిన నలిగి తపస్వి వాని

గీ. సంతతక్షాంతికమున కరుగంగఁ జేసె గ
ర్వంబు చెట్ట యెట్టివారికైనఁ
గ్రాఁచుఁ దత్క్షణంబ గర్వంబు గర్వంబు
నుడిగి యున్నవాఁడ యుత్తముండు. ౯

వ. కావున నీవు గర్వంబు విడిచి యకోపనుండవై పరమశాంతులైన రైభ్యకొడుకులతోడ నిర్మత్సరుండవయి యుండుమనిన నట్లు సేయుదు నాకు రైభ్యుండు భవత్సమానుండ యని యవక్రీతుండు తనవిద్యావిభవంబు మునిసభల విస్తరించుచు నొక్కనాఁడు రైభ్యాశ్రమంబునకుం జని యందు.

ఉ. కోమలకీరషట్చరణకోకిలనాదమనోహరంబు ను
ద్దామవసంతపుష్పభరితక్షితిజప్రకరంబు నైన యా
రామమునందుఁజూచె మునిరాజకుమారుఁడు రైభ్యకోడలిం
దామరసాక్షిఁ గృష్ణ యనుదానిఁబరావసుభార్యఁ బ్రీతితోఁ.

గీ. దానిఁ జూచి మదన తప్తుఁడై తనయభి
ప్రాయ మెఱుఁగఁ జెప్పెఁ బంకజాక్షి
కదియు శాపభీతి నప్పటి కొడఁబడి
నట్లు పలికి పెలుచ నరుగుదెంచి. ౧౨

క. తమమామకుఁ దద్వృత్తాం
తము నంతయుఁ దెలియఁ జెప్పి తరుణి విలోలా

క్షుములందు బాష్పసలిలో
ద్గమము గఁ దల వంచి యుండెఁ గడుకోపమునన్. ౧౩

వ. రైభ్యుండు నయ్యవక్రీతున కలిగి నిజకోపానలశిఖాయమానైక జటావలంబనకరుండై హుతాశనునందు వేల్చి యయ్యగ్ని కుండంబునందు. ౧౪

క. లలితాంగిఁ బడసెఁ దనకో
డలిరూపముకంటెఁ గడు బెడంగగురూపో
జ్జ్వలకాంతి గలుగుదానిం
బోలఁతుక నొక్కర్తుఁ దనతపోవీర్యమునన్. ౧౫

వ. మఱియు నొక్కజట యవలంబించి వేల్చిన నందు వికృత దంష్ట్రాకరాళం బైనముఖంబుతో శూలహస్తుం డైన యొక్కరాక్షసుండు పుట్టె నయ్యిద్దఱు ముకుళీకృతహస్తులై మాకుం బని యేమి యని యడిగిన నవిసితుం డైనయవ క్రీతు వధియింపుం డని పంచిన. ౧౬

క. ఆతరుణి మున్ను సని మద
నాతురుఁడై విగతచేష్టుఁడై యున్న యవ
క్రీతుకరకమండలువుం
బ్రీతిఁ బ్రబోధించి కొనియె బెడఁగుగ నంతన్. ౧౭

క. అపహృతకమండలుండై
యపవిత్రుం డగుటఁ జేసి యధికతపోవీ
ర్యపరిక్షయమగుదును నా
తపస్విసుతు రాక్షసుండు దడయక తాఁకెన్. ౧౮

వ. వానికి వెఱచి యవక్రీతుండు కొలంకులకు మహానదులకుఁ
జొచ్చిన నవి శుష్కంబు లైనఁ దనజనకునగ్నిహోత్రంబుఁ
జొచ్చె నంత. ౧౯

గీ. మునికుమారు నెగిచికొని వచ్చి నిశితశూ
లాయుధమునఁ బొడిచి యాతురమున
రక్కసుండు చంపి యక్కాంతియును దాను
నరిగె రైభ్యుకడకు నాత్మఁ బొంగ. ౨౦

వ. రైభ్యుండును వానికి భార్యఁగాఁ గృత్తి నిచ్చె నంత నిట
భరద్వాజుండు వనంబుననుండి వచ్చి తొల్లి తన కెప్పుడుం
బ్రత్యుత్థానంబుఁ జేయునగ్ను లప్పు డడంగియున్న నచ్చెరు
వడి గృహపాలకుం డైనశూద్రునవలన నంతవృత్తాంతం బెఱింగి
నిహతుం డైనపుత్రుం జూచి దుఃఖితుం డై. ౨౧

గీ. రైభ్యుఁ డధికకోపపరతుఁ డంటి నమ్ముని
యాశ్రమంబు దెసకు నరుగవలవ
దంటి వినఁగ నొల్లవైతి నాపలుకులు
గర్వితునకు బుద్ధి గాన నగునె. ౨౨

వ. అని ప్రలాపించుచు భరద్వాజుండు వాని దహించి పుత్ర
శోకదహనంబు సహింప నోపక తద్దహనంబున దేహత్యా
గంబుఁ జేసె నంత బృహద్ద్యుమ్నుం డనురాజు సత్రయాగం
బుఁ జేయుచుండి రైభ్యపుత్రుల నర్వావసుపరావసులం దనకు
ఋత్విజులంగా వరియించిన నయ్యిరువురు దండ్రిచే ననుజ్ఞా
తులై వానియజ్ఞంబు నడపుచున్న నొక్కనాఁడు పరా

వసుండు నిజాశ్రమంబునకు వచ్చువాఁడు వేగుఁబోకచీఁకటి
నేకతంబ తనకు నెదురుగా వచ్చురైభ్యు నెఱుంగక మృగం
బుగా వగచి నిజప్రాణభయంబున వధియించి పదంపడి
యెఱింగి పరమదుఃఖితుండై ప్రేతకార్యంబులు దీర్చి బృహ
ద్ద్యుమ్నుసత్రంబునకు వచ్చి తనచేసినపితృఘాతం బగ్రజు
నకుం జెప్పి యిట్లనియె. ౨౩

గీ. నీవు దీని నొక్కరుఁడవు ♦ నిర్వహింప
నోప వే నొక్కరుండ నయ్యును గడంగి
నడుప నోపుదుఁ గావున ♦ నాతదర్థ
మాచరింపుము బ్రహ్మహ ♦ త్యావ్రతంబు. ౨౪

వ. అనిన నర్వావసుం డట్లు సేయుదు నని బ్రహ్మహత్యావ్రతం
బులు సలుపుచుండెం బరావసుండు నొక్కరుండ సత్ర
యాగంబు జరుపుచుండె నంత నర్వావసుండు బ్రహ్మహత్యా
ప్రాయశ్చిత్తంబులఁ జేసి యాసత్రయాగంబునకు వచ్చిన
వానిం జూచి పరావసుండు బృహద్ద్యుమ్నున కిట్లనియె. ౨౫

క. ఇమ్ముని నీయజ్ఞాయత
నమ్ముఁ బ్రవేశింపఁ దగఁడు ♦ నరనాయక యు
గ్రమ్ముగ సలిపెడు శుభకా
ర్యమ్ములకుం బాసి ♦ బ్రహ్మహత్యావ్రతముల్. ౨౬

వ. అనవుడు బృహద్ద్యుమ్నుప్రేరితులైన జనులచేత నుత్సార్య
మాణుం డయి యర్వావసుం డనియెఁ బరావసుండు గాని
యేను బ్రహ్మహత్యాపాతకుండఁ గాను వానికి వ్రతంబు సలిపి

తత్పాతకవిముక్తుండ నైతి నని చెప్పిన నర్వావసుయథార్థ
కథనంబునకు మెచ్చి యగ్నిపురోగము లయినదేవతలు వాని
కిట్లనిరి. ౨౭

గీ. తమ్ము చేసిన దురితముల్ దలఁగఁ బూని
ధర్మబుద్ధివై వ్రతములు పేర్మి సలిపి
తనఘ నీకు నభీష్టంబులైనవరము
లడుగు మిచ్చెద మామెచ్చు గడువ నగునె. ౨౮

వ. అనినఁ దనతండ్రియు భరద్వాజుండు ను యవక్రీతుండు నెప్పటి
యట్ల జీవించియుండను నిజజనకుండు పరావసుచేత నిహ
తుం డగుట ని స్తరింపవలయు నని ప్రార్థించి దేవతలవరం
బున నర్వావసుండు రైభ్యభరద్వాజయవక్రీతుల సంజీవితు
లం జేసిన నద్దేవతలకు యవక్రీతుం డిట్లనియె. ౨౯

గీ. ఏను వేదశాస్త్రిమ్ముల నెఱిఁగి వ్రతము
లెల్ల సలిపి యారైభ్యు చేఁ హింసితుండ
నైతి నాకంటె రైభ్యున కధికశక్తి
యైన తెఱఁ గేమి యనిన ని ట్లనిరి సురలు. ౩౦

క. గురుశుశ్రూష యొనర్చుచుఁ
బరమక్లేశమునఁ జేసి పడసినవిద్యల్
స్ఫురియించుఁ గాక గురుముఖ
విరహితముగఁ బడసినవియు వెలయునె యెందుఁన్. ౩౧

వ. నీవు గురుముఖంబునం బడయక యొండువిధంబునం బడ
యుటం జేసి నీయధ్యయనవ్రతంబులు నిర్వీర్యంబు లయ్యె.

గురుసంతోషకరుండై రైభ్యుండు బ్రహ్మజ్ఞానం బవలంబించెం
గావున నాతం డిష్టశక్తి వడసె నని దేవతలు దివంబున కరిగిరి.

---

## వ్యాఘ్రగోమాయుసంవాదము.

(భారతములోనిది.)

ఆ. పురిక యనఁగఁబరగు పురిఁ బౌరికుం డను
నృపతి క్రూరకర్మనిష్ఠఁ బరఁగు
నవ్విభుండు సచ్చి యధిప గోమాయువై
పుట్టెఁ బుట్టువుంగుబుద్ధితోడ. ౧

వ. ఇబ్భంగిం బుట్టినయానక్క మహితవ్రతశీలంబయి మాంసం
బు దినక హింస సేయక వనంబునం బతితఫలంబులుఁ బత్రం
బులు నాహారంబులుగా వర్తించుచుండఁ దోడినక్క లిది
యేటివ్రతంబు మాంసం బేము దెచ్చియిచ్చెద ముపయో
గించి సుఖివై యుండు మని ప్రార్థించిన నమ్మెయికిం జొరక
దృఢనిశ్చయంబై యుండె నంత నొక్కనాఁడు మృగంబుల
కెల్ల ముఖ్యంబైన శార్దూలం బత్తెఱం గెఱింగి వచ్చియ
గ్గోమాయువుతో నిట్లనియె. ౨

క. నిను సౌమ్యుఁడ వని యెఱిఁగితి
ననఘా ననుఁ జెంది నిలిచి యతులసుఖము లం
దిన మేలు నన్నుఁ గ్రూరుం
డను లోకం బిదియుఁ నుడుపకనగు నీశిక్షణ. 3

వ. నాతోడిబాంధవంబు సేయు మనిన నగ్గోమాయు విట్లనియె.

క. నీ వాశ్రయణీయుండవు
గావే విను భోగపరము౯గా కున్నని మ
ద్భావం బటుగాపున నా
కీవచనము లింపు సేయ ౯ విద్ధగుణాఢ్యా. ౫

వ. అది యట్లుండె భోగంబులు గాకున్న నేమి నీకుం గార్యా కార్యంబులు నాయెఱింగిన తెఱంగున నుపదేశించుచు మైత్రి పాటించి యునికి గర్హణీయంబై భవదీయమూలభృత్యు లసూయ సేసి భేదింతురు. దాన నొప్పమి వచ్చు. నీవు వారలు గలంచినఁ గలంగ కుండుటకును నాబుద్ధి పాటించుటకును సమయంబు సేసి నన్ను మన్నించి కొనియుండు మట్లైన నీకడ వర్తించి యుండెద ననుటయు నావ్యాఘ్రిం బాభంగి నడపం గలయది యై. ౬

ఆ. సంతసంబుతోడ ౯ సమయంబు సేసిన
నెలమిఁ బొంది నక్క ౯ పులికి బుద్ధి
సెప్పికొనుచుఁ దగ వసించెఁ దదీయని
కేతనమునఁ బులియు౯ బ్రీతి సలిపె. ౭

వ. కొండొకకాలంబునకు నమ్మృగరాజు మన్నించువిధంబును నగ్గోమాయువు దదీయహితాహితంబు లరసి బుద్ధిసాచివ్యంబు సేయుతెఱంగును జూచి చూపోపక యప్పులిమూలభృత్యులు దమలోనం గూడికొని యొక్కనాఁడు. ౮

క. పులి నమలెడుమాంసము వెర
వలవడఁ దా మపహరించి ౯ యానక్కకు ని

మ్ముల నిల్వం గావించిన
నిలయంబున గొందిఁ బెట్టి నేర్పారంగన్. ౯

వ. ఉన్నంత భక్ష్యపదార్థపరిరక్షణంబును దాన చేయునది
గావున నగ్గోమాయు వప్పునికిం జొచ్చి మాంసంబు గానక
యెవ్వ రేని మ్రుచ్చిలికొనుటగా నెఱింగినదియై శార్దూలం
బున కెఱింగించిన నామ్రుచ్చిమి యప్పులి యరయం దొడం
గిన నెప్పటికపటభృత్యులు గపటోపాయంబు నన్ని. ౧౦

క. నెమకుపరివార మమ్మాం
సము గను తెఱంగును ఘటింప శార్దూలముచి
త్తము నక్కవలన విరస
త్వము నొందిన నెఱిఁగి భృత్యతతి యిట్లనియెన్. ౧౧

ఆ. నక్క కేటివ్రతము స్రుక్కక యిమ్మాంస
మపహరించినపుడ యబ్బె నేని
నేమియైనఁ జేయు నిది పాపశీలంబు
గపటధర్మకంచుకంబు సువ్వె. ౧౨

క. తా నటు మాంసముఁ దిన దటు
యీనక్కయు బేలువెట్టి నిన్నాళ్లును నీ
యాన మఱుమాట వలుకం
గా నోడితి మిఱియ నడపఁ గార్యములయెడన్. ౧౩

క. అనుటయు మృగపతి మనమునఁ
గన లడరిన నక్కఁ బట్టఁగాఁ బంచి వధిం
పను బుచ్చె దాని నంతయు
విని యప్పులితల్లి గరము వెసఁ జనుదెంచెన్. ౧౪

వ. చనుదెంచి యా వ్యాఘ్రివరునితో నిట్లనియె. ౧౫

క. ఇట్టివి కృత్రిమములు గల
నట్టిదె యానక్క చేలోవైతివి భృత్యుల్
పుట్టినకోలెను గుటిలత
లెట్టెట్టివి సేయ రకట ఽ యెఱుక గలఁగనే. ౧౬

తే. బుద్ధిమంతునివలన దుర్బుద్ధు లధిక
వలన హీనులు రూపసివలనఁ గొనటి
వా రసూయలు సేయుదు ఽ రీరసమున
నింత యెఱుఁగంగ వలవదె ఽ యీవు గొడుక. ౧౭

క. ధర్మ మధర్మముభంగి న
ధర్మము ధర్మంబుమాడ్కిఁ ఽ దనయా తోఁచున్
నిర్మలమతి నరయవలయు
ధార్మికతన కోరువాఁడు ఽ దన కేర్పడఁగన్. ౧౮

క. విను మీ గోమాయువు వ
చ్చినయంతటనుండి మనకుఁ ఽ జేసినహితముల్
గని కొనవలదె యీ తర
మున వాఁ డిటు సేయఁ దనుసోమూహాయు వలదే. ౧౯

క. హితుఁ డగుమంత్రిం గుటిలుల
యతికపటోపాయములకు ఽ నగపడి చెఱుపన్
మతిఁ దలఁతురె పతి సుపరీ
క్షితంబు గావింప కొకటి ఽ సేయం దగునే. ౨౦

చ. అనవుడు నక్క రాఁ బనిచి యప్పులి గౌఁగిటఁ జేర్చి బాష్పము
లనుఁగనఁ గ్రమ్మ నుం బలుకులం దగఁ బెద్దయు గారవించిన

న్వినుము మృగేంద్ర మున్నటుల నీవు సభన్ ననువీఁడు మంచివాఁ
డనికొనియాడి యిప్డు దెగటార్చితి పెంపును నాదుమానమున్.

వ. అని పలికి యగ్గోమాయువు వెండియు. ౨౨

క. నను నీవు పదస్థునిఁ గా
ననఘా చేయంగఁ దలఁచితి నప్పుడ నీభృ
త్యనికాయముకఱపులఁ బడ
కునికియు నాబుద్ధివినుట యును మఱవమికిన్. ౨౩

వ. భాస సేయవే యట్లుం గాక. ౨౪

ఆ. ఎఱిఁగి యైన నెఱుఁగకేనియు నొక్కని
భంగపెట్టి పిదప సంగతుఁడుగఁ
జేసికొనుట మేలె సిరిగలవారికి
నట్టి నిలుపు వానికగునె హితము. ౨౫

క. అని పాసి యరణ్యమునకుఁ
జని యనశనదీక్ష నొంది సద్భావ ఖ్యా
తి నెఱయఁ బరమస్థానం
బున కగ్గోమాయు వరిగెఁ బురుషవరేణ్యా. ౨౬

## పలితరోమశ సంవాదము.

(భారతములోనిది.)

సీ. అడవిలో నొకమఱ్ఱి యడుగున లాఁగలఁ
బలితుండు నా నొక్క యెలుకయుండు,
నమ్మహీజముమీఁద ననిశంబు రోమశుం
డనుపిల్లి వసియించు నాసమీప

మున సంజకడ నిత్యమును మృగంబుల కురు
లొడ్డి వేఁకువ వచ్చి యొక్కమాలఁ
డగపడ్డ వానిఁ గొం చరుగు నొకప్పు డా
హారంబునకుఁ బిల్లి యచటఁ దిరుగఁ

తే. బోయి యురిఁ బడి యుండఁగఁ బొంచి చూచి
భయము దక్కి యచ్చోటన పలితుఁ డెరకుఁ
గ్రుమ్మరఁగఁ జంద్రకుం డను గూబపులుఁగు
హాలికుం డను ముంగియు నంతఁ దోఁచె. ౧

వ. ఎరలకై వచ్చి యిట్లు దోఁచిన నయ్యులుక యారెంటిబారికిం దప్పిపోవరామి దలంచి బెగ్గలించియు ధైర్యంబుకలిమిం గార్యం బూహించి యప్పిల్లిం గొండొక చేరం జనుచు దానితో నిట్లనియె. ౨

క. ఉరి ద్రెవ్వఁ గొఱికి యిప్పుడ
వెర వారఁగ నీకు నేను విడుగర సేయం
దొరకొనుట నీకు భాగ్యం
బరిత్వము దొలఁగి మైత్రి యలవఱుపు మదిన్. ౩

క. ముంగికి గూబకు నగపడి
యంగంబులు వడఁకుచున్న యవి నాకిమ్మై
సంగతి గలిగిన నీ యు
త్సంగంబున నుండి భయము దక్కుదు నేనున్. ౪

చ. అనవుడుఁ బిల్లి యిట్టు లను నార్తశరణ్యుఁడ నయ్యె దిట్టి నీ
వనఘ హితంబు సేయ వల దయ్య జగత్పతి సాక్షిగాఁగ ని

ప్పని దగఁ బూనితిఁ వెఱపుఁ బాచి ననుం గదియంగ రమ్ము వ
చ్చిన నకులంబు గూఁబయును జేరఁగ నేరవు నాకు నోడుటన్ గి

ఆ. అనిన నట్ల యగుట నాత్మ నెఱింగి య
కాదె సంధియైన నాకు బ్రదుకు
నీకు విషగరయును నిజమగు టూహించి
నిన్నుఁ జెందె బుద్ధి నిశ్చయంబు. ౬

క. అని పలికి పిల్లిపొడిగిట
ననయము నిశ్శంకవృత్తి నయ్యొలుక నసిం
చినఁ జూచి యయ్యులూకం
బును నకులము నచటు వాసి పోయె నిజేచ్ఛన్. ౭

క. నకులము నులూకమును బో
కకు సంతసమంది యుండి గ్రక్కున నమ్మూ
షిక మయ్యరిచేరులు గొఱు
కక యలసత నల్లనల్ల గఱచుచు నుండెన్. ౮

వ. అమ్మెయిఁ బలితుండు గొనకొని యయ్యరిం గొఱుక
కుండుట యెఱింగి లోమశుం డిట్లనియె. ౯

క. తగునే యిట్లు కృతార్థుఁడ
వగు నీ కురి గొఱుక కిట్టు లాలస్యము సేఁ
త గటా కృతఘ్నతకు నెల
వగు టొప్పునె కొఱుకు కడఁక నద్రోహుఁడవై. ౧౦

చ. అనుటయు నెల్క యిట్టు లను నాశ్రితరక్షణశీలు నిన్నుఁ గీ
డునఁ బొరయంగ నిత్తునె కడుం జెడుగుం దనమేను భీతి నూ

సినమునేఁ బడ నమ్మిమిన నెట్టన యియ్యురిఁ ద్రెంప నియ్యెడన్
మనమున నెగ్గుగాఁగొనకు మాలని గాంచినయప్డ త్రెంచెదన్.

క. ఉరిఁ బాసి యేమి దలఁతో
యరిత్వమున వినుమ ప్రబలుఁ డైనయతనితోఁ
వెరపున సంధి యొనర్చియుఁ
గరంబు నమ్మమియ సితిఁగాఁ గొంద్రు బుధుల్. ౧౨

ఉ. మాలనిరాక చూచి భయమర్దిత మైన మనంబుతోడ న
క్కాలమునందు నీకుఁ జనఁగావలయున్ వెస మ్రానిపైకి నా
యాలయముం జొరన్ సమయమప్పుడ నాకునుగానయత్తతి
స్నేలోనరింతు నమ్ము మిది నిక్కముగర్జము నీవెఱుంగవే. ౧౩

క. అనవుడు నల్లేల తలఁప
వినుము భవత్ప్రాణరక్షు వెసఁ జేసితి నే
ననఘా నీవును నెమ్మియి
నను నాపదఁ బాపవలదె నమ్మి రయమునన్. ౧౪

ఆ. అనినఁ బిల్లి కిట్టు లను నెల్క వేగిర
పడకు ముచితకాలభావ్య మైన
యత్నవిధి గదా సమగ్రఫలత్వంబు
నొందు నెండు దలఁప గూరకుండు. ౧౫

వ. అని యి ట్లప్పలితుండు ను రోమశుండు ను నెండొరులంతో
మాటలాడుచుండ వేకువ యయ్యె నట్టియెడ. ౧౬

క. తనత్రోఁ గొందఱు కుక్కలఁ
గొని యే తెరంగఁ గేలఁ గ్రూరకృపాణం

బును భీకరభంగిగ వెసఁ
జనుదెంచెన్ మాలఁ డధికసంరంభమునన్. ౧౭

ఆ. పరిఘునాముఁ డైనపాపాత్ముఁ గని భయ
మడరఁ బిల్లి యిట్టు లనియె నింక
నేమి సేయువాఁడ నిదె వచ్చె జముదూత
వోలె సత్వరముగ మాలవాఁడు. ౧౮

క. అనిన విని యోడ కోడకు
మనుచుం దెగఁ గొఱికె వేగ మయ్యూరిఁ బలితుం
డనయముఁ జకితాత్ముం డై
చనియెన్ రోమశుఁడు నవనిజము పైకి వెసన్. ౧౯

చ. ఎలుకయుఁ గల్గులోపలికి నేఁగి ముదంబున బొంచిచూడ సం
కులముగ నేఁగుదెంచి పరిఘుం డురి నుగ్గగు టెల్లఁ జూచి ని
ష్ఫలతకుఁ జిత్తమెంతయు విషాదము వొందఁగఁ బోయెఁ బిల్లి యా
య్యెలుకకు నిట్లనుం జెవికి నింపగు రీతి నుదాత్తభంగిగన్. ౨౦

ఆ. మేలు సేసి తగినమిత్త్రునిఁ బడసి త
త్సుచరితముల వచ్చుసుఖము లనుభ
వింపఁ జూచు టుడిగి వేర్పడి యుండుట
యరయ నీతివిదుల తెరువు గాదు. ౨౧

చ. అనఘ భయంబు నొందుటిది యారయ బేలఁ దనంబు నెమ్మిమై
మును నను నమ్మి చెంది భయమోక్షణముం గని నాకుఁ జాల మే
లొనరఁగఁ జేసి తీవు దుది నుల్లమునం దగ విశ్వసింప కి
ట్లునికి సుఖంబె నాకు సిరి కుక్తుఁడ వయ్యెదు రమ్ము ప్రీతితోన్. ౨౨

క. బలవంతు లైన చుట్టం
బులు నేను ను నీకు మేలు పొనరింపఁగ ని
మ్ముల మనుట యొప్పదే నను
గలసి మెలఁగు విడువు శంకఁ గను మభిమతముల్. ౨౩

వ. అనిన విని యప్పలితుండు రోమశునితో నీపలుకు లుచితం
బులు నామాటలు విను మని యిట్లనియె. ౨౪

చ. అరులనుమిత్రులం దెలియ నారయ నెంతయు సూక్ష్మకృత్యమం
ద్వైర వతిదుర్లభం బగులు పీరన నుండియు మిత్రభావముం
బొరయుటయున్ సుహృజ్జనులపోలికి గల్గియు శత్రుతాగుణ
స్ఫురణ మొకప్డుసూపుటయుఁ జూతుము గాదె ధరిత్రి నెల్లెడన్.

వ. కావున నిన్నుఁ బెద్దయుఁ గదియుట గర్జంబు గాదు నిన్ను
మద్వాశగతిం బొందుటఁ జూచి తేనియు నేమఱం జన దెట్లంటేని.

క. బలవద్రిపులు ప్రయోజన
ములకై లోఁబడుట గల్గుఁ బాలనుల నేనుం
గులు దీమంబులపజ్జఁ ద
గిలి నెట్టిన పట్టువడినక్రియఁ జతురమతీ. ౨౫

చ. అరియెడ మిత్రభావ మొకయప్పుడు కార్యముపొందెఁ గల్గిన
న్వైరఘనం బాముఁ బట్టు నెడ నిక్కము నమ్మక దానివాతికిం
గరము దొలంగఁ జేయు నరుకర్జము వట్టి చరించు టొప్పదే
పొరుగుననుండి నీకు హితముందగఁ జేసెద నెప్డు పంచినన్. ౨౬

మ. విను నీ కామిష మేను నీయెడఁ గదున్ విశ్వాసముం బూని చే
రిన నీచిత్త మొకప్డు దుద్గతవికారీభూతమై దుర్వినో

దనహింసారుచినొందు నీసుతసుహృద్బంధువ్రజం బేని మున్
ననుఁ గన్నన్ సహియింప దాత్మఁ గరుణన్ మన్నింపు
[మిట్లుండెదన్. ౨౯

వ. అని యంత నిలువక. ౩౦

క. బలితపుటురిఁ బడి పేరాఁ
కలితోరే యెల్ల నున్నకతమున నీకుం
జలిది వలసి పిలిచెద విటు
వలయునె నీపలుకు నమ్మి వత్తునె చేరన్. ౩౧

ఆ. అనుడు నిట్లు దలఁప నగునె మత్ప్రాణర
క్షకుఁడ వైననిన్ను శత్రుఁగాఁగఁ
దలతునే కృతజ్ఞతయుఁ బౌరుషంబును
గలుగునేను వెఱవ వలవ దనఘ. ౩౨

వ. అనిన రోమశునకుఁ బలితుం డిట్లనియె. ౩౩

క. నీవలన నేను బ్రదికితి
నీవును నాకతన మూలనికి నగపడ వై
తీవిధమునఁ గల్గు సుహృ
ద్భావమ చాలు నినుఁ జేరఁ దగ దిటమీఁదన్. ౩౪

వ. ఇవ్విధంబునకు శుక్రువాక్యంబులుం గల వాకర్ణింపుము.

క. బలవంతుఁ డైన శత్రుని
వలనఁ బ్రయోజనము గలిగి వలనుకలిమిఁ దాఁ
గలసియు నది గడ చనఁగాఁ
బొలఁగనలయు నమ్మనేనిఁ జుద్దిఁ గీడొలయున్. ౩౫

ఆ. నమ్మఁదగనివారి నమ్మక యున్నది
తగినవారి నైనఁ దద్ద నమ్మి
యుండఁదగదు తన్ను నొరులు నమ్మెడునట్లు
యుండి యొరుల నమ్మ కునికి నీతి. ౩౭

వ. ఇట్టిద బ్రదుకుఁదెరు వగుటం జేసి. ౩౮

క. నినుబోంట్లను నమ్మక యే
ను ను బ్రదికెద ననఘ నీవు నుం గని చండా
లునియట్టివారిమాయలు
నినుఁ బొందక యుండ బ్రదుకు నెఱిఁ బొ మ్మింకన్. ౩౯

క. అనిన విని సిగ్గువడి తన
చనుచోటికిఁ జనియెఁ బిల్లి నమ్మతిఁ బలితుం
డు ను వేఱొక తగులాఁగకుఁ
జని సముచితవర్తనమున సౌఖ్యముఁ బొందెన్. ౪౦

---

## నాడీజంఘునిచరిత్రము

(భారతములోనిది.)

చ. విను మొకబ్రాహ్మణుండు కులవృత్తము లెల్లఁ దొఱంగి [బోయదా
ని నొకతె నాలిఁ జేసికొని నెమ్మిఁ గిరాతులఁ గూడి వేఁటకుం
జనుఁ దిను మాంసమద్దురితసక్తుఁడు భోగపరుండు గావునన్
ధనము ఘటింపఁగాఁ దగువిధం బని చూచి వణిగ్జనంబుతోన్.

వ. చెలిమి సేసి కొందఱు గోమట్లు బేహారంబువెంట దేశాంత
రంబునకుం జనఁ దాను ను వారితోడం గూడి పోవంబోవ
గిరిగహనదుర్గమస్థలంబున నొక్క వనగజంబు. ౨

ఆ. సాతులోని కుటికి । జనముల నున్మద
లీల నేలఁ బెట్టి । కాలఁ జమరఁ
జొచ్చుట యును భీతి । విచ్చి నల్దిక్కులఁ
బఱచి రెల్లవారుఁ । బటురయమున. 3

క. ఆయన యుఁ గాందిశీకుం
డై యుత్తరదిక్కు వాతె । నతిదూరముగా
నాయెడ నొకమార్గము గని
పోయెను దాను నట పోవఁ । బోవం గెలనన్. ౪

తే. పొదలతఱచున జొంపమై । పొడవుఁ బఱపుఁ
గలిగి వట్రువఁదనమునం । జెలువు మిగిలి
యున్న వటభూరుహముఁ గని । యుల్ల మచట
నిలువఁ గోరిన నామ్రానికినీడఁ జేరి. ౫

క. వనలతలకుసుమగంధము
గొని సుడివడుగాడ్పు డప్పిఁ । గొండొక దేర్పం
దనుపారునచటఁ గూర్చుం
డె నతం డల్లండ నచ్చోటికి లలితగతిన్. ౬

వ. ఒక్కమహాబకంబు వచ్చె నది పద్మభవునకుం బ్రసాదపా
త్రం బగుచు నాడీజంఘుండు ను రాజధర్ముండు ననుపేళ్లం
బరఁగు నాకొక్కరకు నమ్మఱ్ఱి నివాసంబై యుండు నప్పుడి

య ట్లేతెంచి యవ్విప్రునిఁ గాంచి ప్రియంబు దలకొనఁ జూడ్కి నాదరించి. ౭

క. ఎందుండి యేమిపనికై
యెందుల కరిగెదవు భూసురేశ్వర ప్రీతిం
బొంగెతి నినుఁ గని తగియెడు
విందవయితి నాకు నీకుశవిధముం జెపుమా. ౮

వ. అని యడిగిన నతం డేను మధ్యదేశీయుండ గౌతముం డను నొక్కమహనీయ చరిత్రునిపుత్రుండ నాలస్యంబున వేదాధ్యయనాదివిప్రకర్మవిరహితుండ నయి కామలోలత్వంబున బోయత యిల్లాలుఁగా బోయలం గలసి యుండి పేదఱికంబునకు నలసి బేహారంబువెంట నొక్కసాతుం గూడి పరదేశంబున కరుగుచోట గిరిగహనదుర్గమప్రదేశంబున. ౯

క. వనకరి యొక్కటి యాసా
తునకుఁ గవిసి జనచయంబుఁ ద్రుంపఁ దొడఁగుడున్
విను మెల్లవారునుం గను
కనిఁ బఱచిరి భీతి నేను గాననభూమిన్. ౧౦

ఆ. పఱచి దిక్కు దప్పి భాగ్యంబుకల్మి నీ
దైననిలయమునకు నరుగుదేరఁ
గంటి ననిన మేలు గాక నీదారిద్ర్య
మపనయింతుఁ జింత యపనయింపు. ౧౧

వ. అంతకు నియ్యాతిథ్యంబుఁ గయికొను మని రుచిమంతంబు లగు మందాకినీమీనంబులు సుపక్వంబులు సేసి మధురంబు

లగువన్యఫలంబులు దెచ్చి తృప్తి యగునట్లుగా నతనికి నా
హారవిధి యొనర్చి రాత్రియగుటయుం బల్లవపుష్పసాంద్రం
బగు శయనంబు గల్పించి యబ్బకపతి యద్ధరణీసురునితోడి
సముచితసల్లాపంబులను సుఖనిద్రను నారాత్రి గడపి వేగుట
యు నవ్విప్రు నాలోకించి. ౧౨

క. విను మిత్రుండును రజతముఁ
గనకము బుద్ధియు ను నాల్గు కారణములు మ
ర్త్యనిదారిద్ర్యము వాయుట
కని దేవగురుండు సెప్పె నన్నిటిలోనన్. ౧౩

క. మిత్రుం డొక్కఁడు కాశ్యప
పుత్రుఁడ నగునేను నీకు భూసురవరస
న్మైత్రి యనుష్ఠించెద నట
పాత్రము గాకుండుదే యశఃపాత్రశ్రీకిన్. ౧౪

తే. నాసఖుండు విరూపాక్షనామధేయుఁ
డతనిపురము మధురనగరమదియు మూఁడు
యోజనము లిచ్చటికిదానియున్న తెరువు
నట్టి వే చని యాదైత్యభర్తఁ గనుము. ౧౫

క. కాంచి యతనితో నేఁ బు
త్తెంచితి నని చెప్పు మతఁ డతిప్రీతుండై
కాంచనము ను రత్నంబులు
నంచితుఁగాఁ జేసి యిచ్చు నప్పుడ నీకున్. ౧౬

క. అని యప్పురి దెస సెప్పినఁ
జని యాతం డతనిఁ గాంచి సముచితభంగిన్

వినిపించె రాజధర్మ
కనుగలమగుసఖుఁడ ననియు ఘనతనిపనుపునన్. ౧౭

తే. అనఘు దెంచితి నని యు ధర్మార్థ ననియు
నిట్లు వినిపించుటయు రాక్షసేశ్వరుండుఁ
దేటకొనఁ జూచి యాత్మ నిర్వాణుఁ డధముఁ
డగుట దోఁచుచు నుద్ధరి యెడఁగవలయు. ౧౮

వ. అని తలంచి. ౧౯

క. కులము ను విద్య యు వృత్తముఁ
గలవాఁ పెఱుఁగింపు మనిసఁ గలఁగక తన్నుం
దెలియంగఁ జెప్పె విప్రుం
డలఘుం డగునసురపతి యు నవికృతుఁ డగుచున్. ౨౦

క. ఇతఁ డెట్టిఁడైన నే మగు
నతనికి సఖుఁ డట్టి బకమహాత్తరసఖ్యం
బితనిం బాత్రముఁ జేయదె
యితనికిఁ దృప్తి యగునట్టు లిత్తు ధనంబుల్. ౨౧

వ. అని నిశ్చయించి యతనికి నాహారసంభారంబులు సమీ
చీనంబులు గా నిర్వర్తింపఁ దగువారి నియోగించి మఱు
నాఁడు కార్తికపౌర్ణమాసి యైన భూసురసహస్రంబులు దన
గృహంబునం బసిండిపళ్లెరంబుల భోజనంబులు సేయను
బహుళదక్షిణలు ప్రతిగ్రహింపను గలనైమిత్తికక్రియా
నుష్ఠానంబులు గలిగిన నమ్మహాజనంబులలోఁ గలిపి యత్యం
తాదరంబున. ౨౨

క. మహనీయబహుళపూజా
సహితంబుగ భోజనంబు సంతృప్తిగ న
మ్మహితాత్ముండు నడపి దు
ర్వహభారము గాఁగఁ గనకరాశియు మణులున్. ౨౩

చ. కుడిచినపళ్లెరంబును నకుంఠితహర్షముతోడ నిచ్చి సం
గడుముద మందియెత్తికొనిగాఢభరంబున మార్చిమోవఁగా
మెడయునువీపుమూపులునుమిక్కిలినొవ్వఁగొంకుపోవనె
క్కుడువెసనేఁగుదెంచెఁగనకోక్కరసమ్మదమంద మట్టికిన్.

తే. అట్లు సంతోషమునఁ దేలియతని దప్పి
పోవ బకవల్లభుఁడు పక్షపుటయుగమున
నల్ల వీచి యాహారసమర్పణంబు
సేసి నిశి హైన సుఖనిద్ర సేయుచుండ. ౨౫

వ. ఆదుర్బ్రాహ్మణుండు దనకేపటిపయనంబునకు నాహారంబు
చింతించి యిమ్మహాబకంబుశరీరంబు క్రొవ్వియున్నది. దీని
యందు మాంసంబు సాలం దిది గలదేమఱి నిద్రవోయెడుఁ
జాన నడిచి చెండుకొనిపోయెదం గాక యని పాపనిశ్చ
యుండై చీర సక్కం గట్టికొని యొక్కకాష్ఠంబు గరయు
గంబునం జిక్కనమర్చికొని. ౨౬

క. అందంద మెడయుఁ దలయు న
మందాటోపమునఁ బెక్కుమాఱు లడిచి చా
వుం దెలియఁ జూచి యలరెడు
డెందముతో నీఁక లన్నిటిని వెస నూడ్చెన్. ౨౭

తే. ఊర్చి బొందుపు వ్రచ్చి మేను విరిచి నంజు
డంతయును బుచ్చి పాదుకగా నమరఁ గట్టి
కొనుచు వేగుఁబోకగుటయుఁ జనియె నట్టి
సమయమున మేలుకని దనుజప్రభుండు. ౨౮

క. పాల వలచె నేమి గీడొకొ
కలిగెడు నని తలఁచి మనసు గలఁగఁగఁ దనవా
రలతోడ నుగ్గడించుచుఁ
జలియించుచు నుండెఁ బ్రొద్దుజా మెక్కుటయున్. ౨౯

వ. రాజధర్మునిం దలంచి. ౩౦

ఉ. నిచ్చలు వచ్చు వేపకడ నెయ్య మెలర్పఁగ మత్సఖుండు నేఁ
డిచ్చటి కేల రాఁడు గుణహీనత విప్రునియందుఁ గల్మి నా
యిచ్చఁ దలంచి చింతిలుచువా యేమిదలంచెనొ యక్కటా మది
బొచ్చెము లేదు నమ్ము బకపుంగవుఁ డెట్లగునొక్కొ దైవమా.

క. అని తూర వగచి యారయఁ
బనిచెం బని గలపి భటులఁ బలుపుర వారుం
జని బకముడొక్క యేర్పడఁ
గని యతనికిఁ జెప్పి పుచ్చి కడు వేగమునన్. ౩౨

వ. అవ్విప్రునిచొప్పు పట్టి. ౩౩

చ. పరిమెయిఁ బాఱి వానిఁ గనిపట్టి వడిం బెడగేలు గట్టి తె
చ్చి రసురభర్త సూచి యిటు సేరఁగఁ దేవల దీకృతఘ్నునిం
బోరిగొని వే తినుం డనినఁ బోకడమాలినవారమయ్య యి
ద్దురితశరీరముం దినఁగ దోసము మా కని వార లొల్లమిన్.

వ. అతండు. ౩౫

క. తినుఁడు తినకుఁ డొం డేమై
నను జేయుఁడు వీని నేల నాముందటికిం
గొని వచ్చితి రని పలికిన
దనుజులు పురి వెడలఁ దెచ్చి తద్గాత్రంబున్. ౩౬

క. వెడగోఁతల నెత్తు రొలుకఁ
బడఁద్రోచిన వచ్చి కుక్క పదుపు వెనుకకుఁ
జడిసెఁ గబళింప నొల్లక
కడుపులు నకనకఁ బడంగఁ గౌరవముఖ్యా. ౩౭

వ. అని చెప్పి భీష్ముండు. ౩౮

క. విను మది యట్టిదె కుక్కలుఁ
దినఁగా రోయుఁ గృతఘ్ను దేహముమాంసం
బని చెప్ప నాగమంబులు
మనుజేశ్వర తెల్ల మయ్యె మన కిచ్చోటన్. ౩౯

వ. అని పలికి వెండియు నిట్లనియె. ౪౦

క. పురపురఁ బొక్కుచు బకపతి
కరంక మటఁ దేరఁ బనిచి గారవమున నె
య్యురఁ దాను నగ్ని యిచ్చి య
సురపతి యున్నంత వచ్చె సురపతి నెమ్మిన్. ౪౧

క. కని యతఁడు సంభ్రమంబును
వినయంబును బెరయ గారవించి యడిగె నా

తని రాజధర్మ్మ నీవే
యని దైన్యము దోఁప నడచి యశ్రులు దొరఁగన్. ౮౩

వ. అడిగిన నమరవిభుండు నీసఖుండు చతుర్ముఖునకు సఖుం డగుట యెఱుంగవే వానికి నగవ నేల యవ్వారిజాసనుండు దనపాలికి ననుదినంబు వాఁడు వచ్చుటం గోరుచుండుం గావున

క. పలుమాఱు నురామికి ను
త్తలపడియెను దాన నిట్టిదశ నతఁ డొందెం
జెలి యగుట నితనిఁ డొక్కకు
నలఘువిధిఁ నహ్ని యిచ్చి తద మేల కదా. ౮౪

వ. అట్లగ్నిసంస్కారంబు సేసి నీవు వచ్చినయనంతరంబ తచ్చి తాసమీపంబున. ౮౫

క. కడు నస్థిలిఁ గ్రేపుం జను
గుడుపఁ దొడఁగె నొక్కసురభి గుఱుపాల్వెరయం
బడువత్సవక్త్రఫేనము
సుడిగాలిం దూలిపడియె సాదపై ననఘా. ౮౬

వ. దానం జేసి యన్నాడీజంఘుండు సంజీవితుండయి యెప్పటి యట్ల యెప్పొడునాకారంబుతో నరుగుదెంచుచున్నవాఁ డిట్లగుటకుం గారణంబును సద్ద్విజుని మహానుభావంబ. ౮౭

క. అని చెప్పె నంత బకపతి
సనుదెంచెను దనుజపతికి సమ్మద మెసఁగన్
మును వాసవుఁ డజువాక్యము
నన పాశనిబద్ధుఁ జేసినాఁ డవ్విప్రున్. ౮౮

క. ఆనాఁడీజంఘుండు ను
దాని నెఱిఁగి భూసురునకుఁ దనకతమున న
ద్దీనదశ యగుట కోర్వక
వాని విడుపు గోరి వేఁడె వరముగ నింద్రున్. ౪౯

చ. అతఁడును దివ్యబోధమున నాసమయంబున బ్రహ్మసత్కృపా
న్వితుఁ డగు టేర్పడం గని వినీతితముండగు రాజధర్మవాం
ఛిత మొనరించె విప్రునకుఁ జేర్చిరి తెచ్చినవారు తద్ధన
ప్రతతియు దైత్యనాయకుఁడు పంప బకాధిపుఁ బ్రస్తుతించుచున్.

వ. అవ్విప్రుండు ధనసంచయంబు మోచికొని మరలిమరలి చూచుచు సంభ్రమంబునం బోయెఁ దదనంతరంబ. ౫౧

క. సురపతియుఁ ద్రివిష్టపమున
కరిగె బకాధీశుఁడు ను నిజాలయమునకున్
గరిమంబు మెఱయఁ జనియెం
బరితుష్టుం డగుచు దైత్యపాలుం డనుపన్. ౫౨

---

## కాకాదు లొంటెను జంపించిన కథ.

(పంచతంత్రములోనిది.)

గీ. ఎన్న నిప్పుడు పెద్దలు పిన్నలనక
వితతమాయోపజీవితయుతులు గాన
సాధులకుఁ గీడు దలఁతురు జగతి నుష్ట్ర
మునకుఁ గాకాదు లేకమై మొనసినట్లు. ౧

వ. అనిన విని దమనకుండక్కథ నాకెఱింగింపు మన్న సంజీవ
కుం డిట్లనియె. ౨

చ. అతులమహోగ్రకాననము నందు మదోత్కటనామసింహము
ధతిఁజరియించు దానికిఁ బ్రధానులు కాకముజంబుకముల్
మతిగలజంబుకంబును గ్రమంబునఁ బెంపొనరింపుచుండియొ
క్కతఱి నరణ్యదేశమునఁ గాంచిరియుష్ట్రమునిందు వేడుకన్.

మ. కని నీ వెచ్చట నుండి వచ్చి తనినం గాకాదిజంతుత్రియం
బునకున్ వందనమాచరించియని యొక్కముల్ సార్థవాహుండు పీ
పున మోపింపఁగ మోసిడస్సియెచటం బోలేక దాగున్న వాఁ
డను మీ రేగతిసన్నుఁ బ్రోచిసను వేడ్కన్నిల్తుమీ చేరికన్.

వ. అని పలికినయుష్ట్రంబునకు జంబుకుం డిట్లనియె. ౫

క. ఈకాన నొకమృగేంద్రుఁడు,
చేకొని సామ్రాజ్యపదవిఁ జెన్నుగ నహించుర్
మా కతఁడు కులస్వామిగఁ,
గైకొని సేవింతు మెల్ల కాలము కడఁకన్. ౬

క. నీవు ను మాలో నొకఁడవు,
గావున మృగరాజుసమ్ముఖంబున నిడి నే
నీవిధము దెలియఁబలికి శు,
భావహమగు భంగినీకు నసుసంధింతున్. ౭

చ. వెఱవక విశ్వసింపు మము వింతఁగఁ జూడక వచ్చి తేని ని
న్నెఱుక పడన్ మృగేంద్రునకు నింపుగఁ జెప్పి త్వదీయ భక్తికిన్

గుఱుతుగ నిన్ను జేసి మనకోరిక లెల్ల నతండు దీర్పఁగా
నెఱసిన వేడ్క నల్వురము నెమ్మదినుండుద మెల్లకాలమున్.

క. అనుటయు నాలొట్టియయును,
దనమది ముదమంది వెంటఁ దగిలిన వానిం
గొని చని మృగపతి ముందట,
వినయముతో నతని గొఱఁగు వినిపించుటయున్. ౯

వ. ఆమృగేంద్రుఁడు ను నయ్యుష్ట్రంబు నభయవాక్యంబులఁ బ్రమోదం బెసంగంజేసి క్రథనకనామధేయం బిడి నాపూర్వామాత్యులలో నొకండవై యుండు మని నియమించిన గోమాయుపుండరీకకాకంబులం గలిసి యతిస్నేహంబునఁ బెద్దకాలం బున్నసమయంబున నొక్కనాఁడు మదోత్కటుండు కాకవ్యాఘ్రగోమాయూష్ట్రంబులం గనుఁగొని యిట్లనియె. ౧౦

ఉ. కల్యమునందు భక్ష్యమును గానక మేను కృశించె రోగదౌ
ర్బల్యము నాకుఁ గల్గుటను భద్రగజేంద్రశిరః పలాదబా
హుల్యము లేమి నుద్ధతికి నోపక చిక్కితిఁ గాన దేహవై
కల్యము మానుకై వడి సుఖంబగుపథ్యముఁ దెచ్చిపెట్టుఁడీ. ౧౧

వ. అనిపలికిన మృగేంద్రునకు నన్నలువురు నేకవాక్యంబుగా నిట్లనిరి. ౧౨

సీ. మీకుఁ దగిన యాహారంబు మేము దెచ్చి
ప్రీతి నొకపూటకైనను బెట్టలేము

చాల నల్పులమగుట మాకెచందమట్టి
వనిన మృగరాజు వారితో ॥ ననియె నపుడు. ౧౩

క. ఏపాటి యశన మబ్బిన
నాపాటిం బ్రొద్దుగడిపి ॥ యుల్లసిల్లెద నా
కీపాటపుఁ దెప్ప లొదవెం
జూపోపక దైవమిట్లు ॥ సొంపడంగించెన్. ౧౪

వ. అట్లు గావున. ౧౫

క. వడిఁ బోయి మీర లిప్పటి
కడిఁదికి నేమాంసమైన ॥ గ్రక్కునఁ గొని రం
డెడ సేయ కనుచుఁ బనిచినఁ
గడువడి నలువురును బోయి ॥ గహనములోనన్. ౧౬

గీ. పొదలు సొచ్చి చూచి ॥ పుట్టలు వీక్షించి
చెట్టు గుట్ట మొదలు చేరి కాంచి
గిరులు నదులు దొనలుఁ ॥ బరికించి పరికించి
కాన నొకమృగంబుఁ ॥ గాన లేక. ౧౭

మ. కాక వ్యాఘ్రగోమాయూష్ట్రంబులు నలుదిక్కులం జెదరి
వెదకం బోయి క్రథనకుండు వెలిగా నొక్కచో ముప్వురుఁ
గూడుకొన్న సమయంబునఁ గాకం బి ట్లనియె. ౧౮

తే. స్వామిపని పూనివచ్చిన ॥ చండమునకు
నడవిలోపల నేమియు ॥ నబ్బ దయ్యెఁ
గంటకాహారుఁ డైనయా క్రథనకాఖ్యు
నతని కాహారముగఁ జేయ ॥ ననువు గాదె. ౧౯

వ. తచ్ఛేషంబును మనకుఁ గొన్నిదినంబు లుదరపోషణమునకుఁ జాలు. గతకాలంబున ననేకమృగమాంసంబుల మనలఁ బోషించిన రాజున కాసంకటంబుఁ బాపం దగదే యనినఁ గాకంబునకు నవి యిట్లనియె. ౨౦

ఆ. అభయ మిచ్చి కరుణ । నందఱకంజెను
విభవ మిచ్చినట్టి । విభుని మొఱఁగి
మనము వీనిఁ జంప । మానెఱింగిరయేని
నాగ్రహించి మనల । నాజ్ఞ సేయు. ౨౧

క. పేరెఱుకమాత్ర నధిపతి
చేరువ నంతంతఁ గుఱుగు । చిఱుతనినైనం
గారించె నేని సచివుని
భూరమణుఁడు గినియుఁ బిని । బొసఁగునె చంపన్. ౨౨

వ. కావున మనస్వామి యెఱుంగకయుండ నతనిఁ జంపుట కార్యంబు గా దనినఁ బుండరీకజంబుకంబులకుఁ గాకం బిట్లనియె. ౨౩

తే. చావు తథ్యంబు మనకు వి । చార మేల
పెక్కుదివసంబు లాఁకటి । వెల్లు కుడుచు
హరికి నెచ్చోట నేమియు । దొరకదయ్యె
నరయ నింతకు దైవికం । బట్లు కాదె. ౨౪

చ. మది నధికక్షుధార్తుఁ డగు । మానవుఁ డాలిని బిడ్డనెల్ల డిం
పు దనర సర్పముండనకుఁ । బుట్టినయండములన్ భుజించునె
ప్పుడదఱిగినట్టిచోటను । బుభుక్షితుఁడై దురితంబు సేయఁగా
మదిఁ దలపోయకుండు నె । ప్రమాదముపుట్టెడు దాలంగిపోదమా.

వ. అనినఁ గాకంబునకు శార్దూలం బిట్లనియె. ఘనస్వామి మహావ్యాధిపీడితుండును బుభుక్షితుండు ను నై యున్న యెడఁ దొలంగిపోవుట న్యాయంబు గా దతనిసమ్ముఖంబు నకుం బోవద మని కదలునంతం గథనకుండు గూడుకొన్న నన్నలువురుం జని సింహంబు బహిర్ద్వారంబునఁ గథనకుని నిలిపి మువ్వురుం జని మదోత్కటమునకుం బ్రణమిల్లి యిట్లనిరి. ౨౮

తే. అధిప గిరిగహ్వరముల కు । గ్రాటవులకు
నరిగి యామిష మబ్బక । తిరిగి తిరిగి
చిక్కితిమి నీవు చిక్కి । వశింపనేల
విన్నవించెద మే మొక్క । వెరవు వినుము. ౨౯

వ. అని కాకంబు పలికిన విని మృగేంద్రుండు కర్ణస్పర్శపూర్వకంబుగా హరిస్మరణంబు సేయుచు సభయవాక్యంబు లొసంగి కొలిపించుకొని యిట్లు సేయందగునే విను మని యిట్లనియె.

మ. ధనదానంబును నన్నదానమును గో । దానంబు భూదానముల్
విను మిట్లీయభయప్రదానమునకున్ । నిక్కంబు తుల్యంబులౌ
ననరా దీయెడ నశ్వమేధమఖ । పుణ్యంబుల్ భయభ్రాంతుఁ గా
చినపుణ్యంబునఁ బోల దంచు । సుజనుల్ చెప్పంగ వింటిందగన్.

వ. అనినం గాకం బిట్లనియె. ౩౦

ఆ. కులముకొఱకు విడుచుఁ । గొఱగానిపుత్రునిఁ
గులమువిడుచు నూరు । నిలుపుకొఱకు
భూమికొఱకు విడుచు । బోరున గ్రామంబు
ధాత్రి విడుచు నృపుఁడు । తనకుఁగాను. ౩౧

వ. కావున మే మిందఱముం గలిగియుఁ బ్రయోజనంబు లేదు. సకలజంతురక్షకుండ వగునీశరీరంబు నిల్చినం జాలు. నా దేహం బీపూట కాహారంబు సేయ నవధరింపుము. అని వాయసంబు పలికిన విని మృగపతి యూరకున్న యెడ లబ్ధావకాశులై తక్కినమువ్వురుం గూడుకొని యతనిముందర నిలిచియుండ వాయసంబు మఱియు నిట్లనియె. 3౨

ఆ. తప్పుఁ జూచి నన్ను నొప్పింపఁ జాలవు
చాల కున్న నేని చత్తు నాశ
రీరమాంస మిపుడు ప్రియమున భక్షింపు
మనఘ నాకు దీన నగు ముదంబు. 33

వ. అనినఁ గాకంబునకు సింహం బిట్లనియె. 3౪

ఆ. అల్పమాంస మిందు నాప్యాయనము గాదు
వట్టిహింస నాకుఁ గట్టనేల
యనిన నాలకించి యమ్మృగేంద్రునితోడ
జంబుకంబుపలికె సౌమ్యఫణితి. 3౫

క. నాదేహము నీ కిచ్చితిఁ
గాదనక భుజింపు స్వామికార్యము సేయం
బ్రోదిగలనాకు నిదె నీ
పాదంబులె దిక్కుసూవె పరమార్థముగన్. 3౬

వ. అనిన విని మదోత్కటుండు కాకంబుతోడఁ బల్కినట్ల యమ్మృగధూర్తంబునకుం బ్రత్యుత్తరంబిచ్చినఁ బులి కది యంజనుదెంచి సాష్టాంగనమస్కారము సేసి వినయపూర్వకంబుగా నిట్లనియె. 3౭

క. ఎవ్వరు నేటికి నామెయిఁ
గ్రొవ్విన మాంసంబుగలదు కొను మాఁకలియున్
నొవ్వియును దీఱు నంతట
నవ్వల నారోగ్య మగు మృగాధిప నీకున్. ౩౮

వ. అని శార్దూలంబు పలికిన మృగేంద్రుం డిట్లనియె. ౩౯

ఉ. గోవుల విప్రులం దఱిమి కూడఁగ ముట్టి భుజించి తచ్ఛరీ
రావృతమాంసపోషణముచేఁదనిశంబును మేనుపెంచుటన్
గా నిటువంటికల్మషవికారపుమేనులు భక్ష్యభోజ్యముల్
నీవు చాలంగు మాఁకటికి నేఁడును నోర్చెద వ్యాఘ్రపుంగవా.

వ. అని మదోత్కటుండు పలికినఁ బుండరీకంబును లజ్జావనత వదనఖిన్నత్వంబునం దోలంగి చనినఁ దదనంతరంబ కథనకుం డతనిం గదియం జని మచ్ఛరీరంబున భవదాత్మరక్షణంబుఁ గావింపందగునన్న నాక్షణంబ. ౪౧

క. వడినుఱికి లొట్టిపిట్టను
మెడఁగోఱలఁ గఱచిపట్టి మేదినిమీఁదం
బడ దిగిచిన శార్దూలము
నొడఁగూడిన నక్క తానునునుదరము వ్రచ్చెన్. ౪౨

వ. వ్రచ్చి తచ్ఛరీరమాంసంబు మృగపతికిం బెట్టి తచ్ఛేషంబు గోమాయువ్యాఘ్రకాకంబు లనుభవించె గావునఁ గ్రొత్త గాఁగొలిచిన సేవకుం డెంత బలవంతుం డయ్యును రాజునకు ను బరివారమునకు ను హాత్త నేఱఁడు. ౪౩

## విక్రమార్కుని కృతజ్ఞత.

(జక్కన ప్రణీతము.)

ఆ. వితరణంబుగని వివేకంబు కందువ
సత్యశౌచములకు జన్మభూమి
సాహసంబు నెలవు శౌర్యంబుపొడవు నా
విక్రమార్కవిభుఁడు వినుతికెక్కె. ౧

క. సజ్జన పరితోషకుఁడు జ
గజ్జనజనకుండు శత్రుగణకంఠాసృ
గ్మజ్జనకౌక్షేయకుఁడు న
య్యుజ్జయినీ నగరమేలుచుండెను గడిమిన్. ౨

వ. అట్లుండి. ౩

శా. ఆభూపాలకుఁ డొక్కనాఁడు మృగయావ్యాపారలీలాగతిన్
శోభాబంధుర వాహవారణరథస్తోమంబు దుర్గాటవీ
క్షోభంబుం బొదలింపఁగా మెలఁగ నచ్చో నొక్కచో నొంటిమై
నాభీలం బగుదంష్ట్రివెంట నటఁ దయ్యం బాజిఖిన్నాంగుఁడై.

క. ఘనవటవిటపిచ్ఛాయను
జనపతి శయనించి యున్నసమయమున జగ
జ్జననుతుఁడు దేవదత్తుం
డనుభూసురవర్యుఁ డొక్కఁ డతనిం గాంచెన్. ౫

తే. కాంచి యవ్విభుతనుపరిక్లాంతి యెఱిఁగి
చేతికుండికాజలముల సేద దేర్చి

యాత్మపురమున కేతేర నవధరింపు
మండలాధీశ యొంటిమై నుండ నేల ౬

చ. అనినఁ బ్రమోదమంది వసుధామరవర్యునిఁ గూడి విక్రమా
ర్కనృపవరేణ్యుఁ డాత్మనగరంబునకుం జని యొక్కద్విజుండునుం
డనసదనంబు చేరెఁ బ్రముదంబున నమ్మఱునాఁడు పిల్చి య
జ్జనపతి దేవదత్తునకు సన్మతి నిచ్చెఁ బురోహితత్వమున్. ౭

వ. ఇచ్చి యొక్కనాఁడు. ౮

తే. కలయఁగాఁ జూచి కొల్వులోఁ గల్గువారు
వినఁగ దేవదత్తుఁడు మొన్న విపినభూమిఁ
గోరి నాకుఁ జేసినయుపకారమునకు
మాఱు సేయ నెన్నఁడు సమకూఱు నొక్కొ. ౯

వ. అనిన నమ్మాటకు దేవదత్తుఁడు నృపోత్తమునియాసన్నవర్తి
త్వంబునం జేసి తనవర్తనం బఖిలజనంబులు పరికీర్తనంబు సే
యం బ్రవర్తించుచు నొక్కనాఁడు సర్వాభరణభూషితుం
డయినరాజకుమారుండు ముంగిట నాడ ముద్దాడువాఁడునుం
బోలె నెవ్వరు నెఱుఁగకుండ గూఢవృత్తి నెత్తుకొని నిజనివా
సంబునకుం జనియె. అంతనక్కుమారు నెల్లవారు నెల్లెడల
నరసి కానక ధాత్రీశ్వరున కత్తెఱం గెఱింగించిన నతండును
గుమారాన్వేషణంబునకుఁ దలవరుల నియోగించిన నయ్యారె
కులు చని పురంబు సర్వంబును శోధించి విపణివీథిం దదీ
యాభరణమ్ము లమ్ము నమ్మహీసురు మచ్చంబుతోడం బట్టి
తెచ్చి సమ్ముఖంబునం బెట్టిన నమ్మహీపాలుం డుచితాలా
పంబుల వెఱపు వాపి యడుగుటయు. ౧౦

ఉ. భూసురముఖ్యుఁ డిట్లనియె • భూషణసంగ్రహణాభిలాషినై
యాసురవృత్తి బూని భవదాత్మజుఁ జెప్పఁగరానిచేత నేఁ
జేసితి నాప్రదుర్గ సభ సశేషజనమ్ములుఁ గ్రూరు దండితుం
జేసినఁ గాక యీచెడుగుసేసినచేత సహింప వచ్చునే. ౧౧

క. ఈభూషణంబు లెక్కడ
నాభూపకుమారుఁ డేడ • నకటా కృప లే
కేభంగిఁ దెగి వధించితి
వేభూముల జెప్పఁ గలరె • యిట్టిదురాత్మల్. ౧౨

వ. అని కలుషించి దండింపఁ దలంచి. ౧౩

ఆ. కొలువు వెడల నీడ్చికొనిపోవ నతిసంభ్ర
మమున విక్రమార్కమనుజవిభుఁడు
వారి నగుడఁ బిలిచి • వల దని వారించి
యెల్లవారు వినఁగ • నిట్టు లనియె. ౧౪

క. ము న్నొకపురుషార్థము మది
నెన్నఁడు మఱునంగ రాని • దితఁ డొనరించెఁ
నన్నును నేనెఱుఁగక పడి
యున్నెడ వనభూమి శీత • లోదక మొసఁగెఁ. ౧౫

ఉ. ఆపద చిక్కఁబెట్టి తన • యక్కఱ లెల్లనుదీర్చి యెయ్యెడం
బ్రాపయినట్టి కార్యములపట్టున నిర్వహణం బొనర్పఁగా
నోపి తను స్మరించిన బుధోత్తము నొప్పరికించునమ్మహా
పాపికి నెన్నిజన్మములఁబాయునొకో క్రిమికీటజన్మముల్. ౧౬

ఉ. కావున నీతఁ డెంత యపకారము సేసిన నైనఁ బాడి యే
నావిపినంబు వెల్వడి కళదా పురికిం జనుదెంచి రాజనై

యీవిభవంబుమై మనుటకే యెంతటితప్పిది నాకుఁ దప్పినన్
దైవముసాక్షియీతనికిఁ దప్ప నొకింతయుమాట లేటికిన్.౧౭

ఉ. నావుడు రాజుసభ్యవచనంబున కెంతయు సంతసిల్లి భూ
దేవుఁడు మందిరంబునకు నిగ్గనఁ బాఱి కుమారుఁ దెచ్చి ధా
త్రీవరునంకపీఠి నిడి దీవన లొప్పఁగ నిచ్చి తత్సభా
కోవిదకోటి డెందమునకుం బ్రమదంబు జనింప నిట్లనున్. ౧౮

ఉ. దేవర నేఁడు కొల్వున మదింగడు నెంతయు సంతసిల్లి సం
భావన మీఱ నాకు నొక ప్రత్యుపకారము సేయఁ బూనుటే
నావల నీవలన్ విని యథార్థమెఱుంగుటకై యొనర్చితిన్
నా వెఱబుద్ధికి న్మనమునం గలుషింపకు మయ్య వేఁడెదన్.౧౯

క. అనవుడు ధరామరేంద్రుని
కనుపమ మణిభూషణాదులగు సంపదలన్
మన మలరఁ జేసి గృహమున
కనిచె సభాసదులు నిచ్చ నచ్చెఱువందన్. ౨౦

వ. ఇత్తెఱంగున విక్రమార్కావనీశ్వరుండు సత్యవచన ప్రత్యుప
కారపరాయణుండై ధరాపరిపాలనంబు సేయుచుండె. ౨౧

---

## మారీచవధ.

(భాస్కర రామాయణము లోనిది.)

వ. అమ్మారీచుండు దనమనంబున నీచుచేతం జచ్చుటకంటె
రఘురాముచేతఁ జచ్చినం బరమగతి గలదు. కావున నిది
మేలుకార్యం బని రావణున కనేకమాయోపాయంబు లుప

దేశించుచుం జనియె నతండు నీవు నాకుం బ్రాణమిత్రుం
డవు పూర్వామాత్యుండ విక్కార్యంబు సిద్ధించిన నర్ధరాజ్యం
బిత్తు నని యుపచరించుచు నెడనెడ గిరులు నదులు వనం
బులు గనుంగొనుచుం బెక్కుదేశంబులు గడచి దండకార
ణ్యంబు సొచ్చి నానాతరుశోభితం బగుచున్న పంచవటీతీరం
బునం దేరు డిగ్గి మారీచుం జూచి మనవచ్చినకార్యం బను
ష్ఠింతువుగా కని నియోగించిన వాఁడును. ౧

సీ. సుచిరవైదూర్యంబు రూపార నచ్చున
వచ్చినవిధమున వదన మమర
భర్మనిర్మితపద్మ పత్త్రంబు లలవడె
నొత్తినక్రియఁ గర్ణయుగము మెఱయ
లలితమాణిక్యశలాకల లాగు నై
కొన నమర్చినభంగిఁ గొమ్ము లొప్ప
నింద్రనీలములబా గేర్పడఁ ద్రచ్చి వై
చినగతి గొరిజలు చెలువు మిగుల

తే. నుదర మిందుబింబద్యుతి నుల్లసిల్లఁ
గనక కేసరాంకురరోమ కాంతి నిగుడ
నొక్కమాయాకురంగ మై యొయ్య నొయ్యఁ,
జనియె నిలుచుచు నాపర్ణశాలకడకు. ౨

సీ. నెలలోనియిఱ్ఱికి నీలకంఠునిచేతఁ
బొలుపాఱు లేడికిఁ బుట్టె నొక్కొ
యజుఁ డన్నిరత్నంబులందును గలుగ క్రొ
మ్మించుల దీనిఁ గల్పించె నొక్కొ

రోహణాచలము మేరువుఁ గూడి యురుతర
ప్రభల నీహారణంబుఁ బడసె నొక్కొ.
క్రొక్కాఱుమెఱుఁగులుఁ జుక్కలమెఱుపును
గలసి యామ్యగమయి వెలసె నొక్కొ
తే. దీనిఁ బోలంగ జంతువుల్ త్రిభువనమున
యందు మఱికలవొక్కొ యని యాత్మ మెచ్చి
ప్రీతి వనదేవతలు చూడ సీతదృష్టి
మార్గమున కల్ల జేరు నమ్మాయముట్లు. ౩
ఉ. అత్తఱి నెమ్మొగంబుజగి నచ్చపువెన్నెల గాయ నింపు ద
ళ్కొత్తుసమీపభూజములనెయ్యపుఁబుష్పములుగోయుచున్న రా
జోత్తముదేవిచూచెఁ జగుపోత్తడువేడ్కలు సందడింపఁగా
గ్రొత్తమెఱుంగు లేణమునకుం దనకున్ స్నుహుపల్లు నిండఁగన్.
మ. స్ర. ధరణీసంజాతప్రీతిందనుఁ గనుఁగొన నుద్వృత్తితిం బాఱుఁ
[దారుం
బొరి డాయుం బల్లు మేయుం బొలుపుగ నిగుడుం బొంగు
[గ్రుంగుం జెలంగుం
దిరుగుం గుప్పించుమించున్ దెసల నెసఁగ పర్తించు వేచాకళింపన్
గరమొప్పన్నిల్చుఁబొల్చుం గనకహరిణముఁ గానాంతంబులోనన్.
క. మరగినవిధమునఁ జేసువఁ
దిరుగుం బసిగొనుచుఁ గలయఁ దృణములు వెదకున్
ఖురపుటమునఁగడు పొయ్యన
బరికికొనుచుఁ జక్కఁ నిలుచు బలుమఱు నెదురన్. ౬
క. ఈలీలం బొలయఁగ నా
లోలాక్షి విలోలవృత్తి విలోకించి మహీ

పాలుని లక్ష్మణుఁ బిలిచినఁ
జాలఁగ దెస నేఁగి కనిరి సారంగంబున్. ౮

గీ. అపుడు లక్ష్మణుఁ డేర్పడ నామృగంబు
నద్భుతాకారవిలసన మధికసంశ
యాత్ముఁడై చూచి నిజబుద్ధి నసురమాయ
గా నిరూపించి యనియె నగ్రజునితోడ. ౯

మ. మనలం బిల్చుటభూమిపుత్రి మది నీమాయామృగంబున్ నిజం
బని భావింపఁగఁ బోలుపేఁడసుర మాయారూపుఁ డెందే ను
క్కనెపం బిమ్మెయిఁ జూచి చిక్కువడుపం గాఁ జూచె [మోహంబునన్
జననాథోత్తమ పట్టఁ జూచెను సుమీ చర్చింపకుద్యద్గతిన్.

క. అని పలుకఁగ నాలోనన
జనకజ నడి డగ్గఱంగఁ జనుదెంచి కనుం
గొను రాజముఖ్య యొప్పుల
గని యగునీమృగవిలాసకమనీయగతుల్. ౧౦

క. కరువునఁ గండరుపెనఁ జి,
త్తరువున నినచంద్రరుచులఁ దారలరుచులన్
హరిహరధాత్రాదుల కీ
హరిణముసరిరూపు వడయ నలవియె యెందున్. ౧౧

వ. అనుచు సాభిలాషంబుగాఁ బెక్కుచందంబులం గొనియాడి.

చ. అలఘుచరిత్ర దీని వెరవారఁగ నెమ్మెయినైనఁ బట్టితే
వలయు నరేంద్రమిమ్ముఁ బనిఁబంపెడుదాననదీనిమీఁదమా

రలరుచుఁజూచుభంగిఁగొని యాడితిఁగన్నులపండు వెప్పుడుం
గలుగునె యెల్లనాఁడు నధికంబుగ నీమృగచర్మ మిచ్చుటన్.

చ. అనిమది వేడ్కతోఁ బ్రియుని నామృగలోచన వేఁడినన్ మనం
బునఁ గడునుత్సవం బొదవఁ బోయెద నిప్పుడ పట్టితెచ్చెదం
గనుఁగొను మంచుఁబూన నిజకాంతునితో ననురాగభావసం
జనితవికాసభాసి యయి జానకి యిట్లనుఁ గౌతుకంబునన్.

గీ. ఎట్లు గ్రుంకులు వెట్టుచు నేచి పట్ట
నీక యెటఁ బాఱెనేనిఁ బోనీక శరము
పాలుపడఁ జేసి తెమ్ము భూపాల యొప్పఁ
జారుతర మైనయీమృగచర్మమైన. ౧౫

వ. అని పలుకునవసరంబున సౌమిత్రి విన్నఁబోవుచు నింతయె
ఱుంగమి గలదె యసుర మాయం దగిలి రామచంద్రునకు
హరిణరూపం బై కలంకం బొందె ననుచుఁ దద్విఘ్నవచ
నంబు లాడ నోడి వెఱచుచుండె వెండియు రఘువరుండు. ౧౬

క. సౌమిత్రిఁ బిలిచి లక్ష్మణ
యీమృగముం దనకుఁ దెచ్చి యిమ్మనియెడు న
భ్భూమిజ విలునమ్ములుఁ దె
మ్మేమఱకుము వచ్చునంత కిట మీనదినన్. ౧౭

క. అన విని యతఁ డన్నకు ని
ట్లనుఁ దాపసహింస చేయు నలమారీచుం
డనువాఁడు కనకమృగమై
చనుదెంచెం బొసఁగ విట్టిచందము లెందున్. ౧౮

క. వసుమతి మన మింతకు మును
వసుధాధిప కంటిమే సువర్ణమృగము రా
ఘుసకృత్య మ్మిది వలవదు
మసలుఁడు సతు లతులచపలమతులు దలంపన్. ౧౯

వ. అనిన వినికౌసల్యానందనుండు సుమిత్రానందనున కిట్లనియె.

క. అడిగినవస్తువు లెప్పుడు
నెడపక గలిగించుకతన నీయబల మనం
బొడఁబడి పురి నున్నట్టుల
కడుముదమునఁ బొందియుండుఁ గాంతారమునన్. ౨౧

గీ. పసిఁడిమృగము నిక్కంబైనఁ బట్టి తెచ్చి
జనకసుతకోర్కెఁ దీర్చెద సమ్మదమున
లేక మాయామృగంబైన లీలఁ ద్రుంచి
హిత మొనర్చెద మునులకు నెల్ల లెస్స. ౨౨

క. అని పలికి విపులబాణా
సనమును గవదొనలుఁ బూని సౌమిత్రిఁ గనుం
గొని జనకతనయ సుమ్మీ
యని పలుమఱు నప్పగించి యటఁ జన నగియున్. ౨౩

చ. నిలువక మెల్ల దారుసటు నిల్చిన మెల్పు నటించుఁ బట్టఁ జే
యలఁతికిఁ జేరినం జిదిమినట్టుల దూరము దాటుఁ గ్రమ్మఱం
గొలఁదికి డాసినం బొదలుఁ గొంములు సొచ్చు నడంగె నన్నన
వ్వలఁ బొడసూపు మాటుగొని వచ్చిన వెండియు నుండునొండెడన్.

వ. అప్పుడు రఘువరుం డపరభాగనిరూఢశరాసనుండును నా
కుంచితాంగుండు నగుచు నొయ్య. ౨౫

క. మునివ్రేళ్లు నేల మోపుచు
వెనుకదెసం జడ్డు గాక వెరపున గనియుం
దనుఁ జూచియు దెప్పలకడ
లను లేఁ గటు నిలుచు నిలిచి లోఁబడుకొలఁదిన్. ౨౬

క. పిఱిఁదికిఁ బోనిచ్చినవి
ల్లుఱితికినై యల్లఁ జాఁప నది గనుఁగొని పె
ల్లుఱికి చను లతలు పులువడఁ
జిఱుముఁ గడు నాశ పుట్ట శృంగాగ్రములన్. ౨౭

వ. ఇవ్విధంబునం బెక్కుదూరం బరిగి యోషమాః లుడ
కంబు లని తలంచుచుఁ దృష్ణాతిరేకంబునం దగులుమృగపతి
యునుంబోలె నారామచంద్రుండు. ౨౮

సీ. పొద దండఁగాఁ జేరి యురుదుఁబాటునఁ బట్టఁ
బొంచెద నని మది బొంచి పొంచి
మొక్కలంబున మిన్ను ముట్టి పడ్డఁగ పెయ్యఁ
బాఱి పట్టెద నని పాఱి పాఱి
దొడ్డిక ట్టయి యున్నకొఱరంపుటీరంబుఁ
జొరఁ జొప్పి వెనువెంటఁ దిరిగి తిరిగి
పొరకలు మెయినిండఁ బూఁచుకొని వచ్చు
చెట్టుచందమునఁ జేరి చేరి

తే. మడుగులకు నల్లఁ దార్చుచు నడుసు గలుగు
కొలఁదిఁ బట్టఁగ నగు నని వెలిచి వెలిచి
యలమృగము వెంట నొయ్య నాసాసఁ దిరిగె
నామృగవ్యాధరుద్రుఁడో యనఁగ విభుఁడు. ౨౯

వ. మఱియు నందంద తెఱుముచుఁ బ్రిదిలిపోవుచు నిత్తెఱం
గునఁ దాఁగుసమయంబున. ౩౦

క. నిలువక తరుగుల్మాంతర
ములలోఁ బడిఁ బాఱునపుడు మొగిళులు వాఱం
దలతల వెలుఁగుచు నెడనెడఁ
బలుమఱుఁ జందురుఁడు దోఁచుపగిదిం దోఁచున్. ౩౧

వ. ఇట్లు తోఁచిన విస్మితుం డగుచు. ౩౨

మ. కదియం జొప్పడ కంత కంత కట నాకాంతారమధ్యంబునం
దది యెందుం గమియించినం బదపడం డాయం బాఱుచుం బట్టలే
కిది మాయామృగమచ్చుగాఁ బొసఁగు నింకే దీనిఁ బోనీక చం
పెద దూరం బెలయించె నంచు నలుకం బృథ్వీశుఁ డేతేరఁగన్.

క. మాయాహరిణము మిగులను
వాయువు వెగఁ బఱతు ధరణీవలయము కడతుం
దోయధి దాఁటును సముక్రియఁ
గాయద్ద్యుతు లపర నాకగతిఁ దెగి నిగిడెన్. ౩౪

క. నిగిడి కడు నలసి యట నొక
మృగయూథముఁ జొరఁగ బోవ నెమ్మొయిఁ దోడనె వెం
దగిలి యగపాటు గని యొఱ
పగు వెఱపున నిల్చి రాముఁ డయ్యేణంబున్. ౩౫

శా. చంచత్కాంచనకంకపత్త్రము ధనుర్జ్యావల్లి సంధించి ర
త్నాంచత్పుంఖముఁ గర్ణచుంబితముగా నాకృష్టిఁ గావించి క్రొ
మ్మించుంగీలలు గ్రమ్మ నేయ నదియున్ మేనుచ్చి హా లక్ష్మణా
యంచుం గూలె నిజాకృతిం బుడమిపై నయ్యస్త్రపాతంబునన్.

# ANNOTATIONS

## టిప్పణము.

---

### భాగవతము – ప్రథమస్కంధము.

### పరీక్షిచ్ఛాపము.

భాగవతము:—భగవంతునియందు భక్తిగలవారు భాగవతులు. భాగవతుల చరిత్రములుగలది భాగవతము. ఈభాగవతమును బమ్మెరపోతరాజు రచియించెను. ఈకవి క్రీస్తుశకము పదునాల్గవశతాబ్దారంభమునం దుండెను. ఈతనివాసస్థలము కడపమండలములోని యొంటిమిట్ట (ఏకశిలానగరము) అని కొంద ఱందురు. మఱికొందఱు నైజాములోని ఓరంగల్లు అందురు. ఈగ్రంథమునందలి పదజాలముఁ బరికించిన నొంటిమిట్టయనుటయే భావ్యమని తోఁచుచున్నది. ఈకవి నియోగిబ్రాహ్మణుఁడు. కౌండిన్యగోత్రుఁడు. కవిత్వము రసవంతము. సంస్కృతపద భూయిష్ఠము.

కథాసంగ్రహము:—పాండవమధ్యముఁడయిన యర్జునునిపౌత్రుఁడు పరీక్షిత్తు. ఇతఁడు రాజ్యము నేలుచు నొకనాఁడు మృగయాభిలాషతో వేఁటకేగి వేఁటాడి మృగములవెంబడించి యలసి దప్పిగొని శమీకమహాముని యాశ్రమమున కేగెను. ఆసమయమున నా మునీశ్వరుఁడు సమాధినిష్ఠ నుండుటం జేసి తన కతిథిపూజసల్పి దప్పి వాపమిం గోపమున రాజు సమీపమునందుఁ జచ్చిపడియున్న పాము నెత్తి మునీంద్రుని మెడను వైచి పోయెను.

ఈవృత్తాంతము విని యా మునిపుత్రుఁడగు శృంగి కోపంబున వెనుకముం దరయక రాజును శపించెను. ఇంతలో సమాధినుండి లేచిన శమీకమహా

షుని తనపుత్రునివలన నడచిన వృత్తాంతమునెల్ల నెఱింగి యందులకుఁగుంది రాజున కీవిషయమును శిష్యునిమూలమునఁ జెప్పిపుచ్చె.

అది విని రాజు తొలుదొల్త శృంగిపైఁ గినిసెంగాని యనంతరము తన తప్పు తా నెఱింగి విరక్తుండై వ్యాసమహర్షి పుత్రుండగు శుకమహర్షివలన భాగవతమును వినెను.

౧ అనాదిమధ్యాంతుఁడు=పుట్టుట పెరుగుట చచ్చుటయును లేనివాఁడు.

౨ మిముబోఁటి = మీవంటివారు. (ఇందలిబోఁటి శబ్దము ఉపమావాచకమైన విశేషణము. దీనికి స్వతంత్రప్రయోగము లేదు.) బోఁటి=ఆడుది. విశేష్యము. వృద్ధమాన్యుఁడను=పెద్దలచే మన్నింపఁబడువాఁడను. కులహీనుఁడు=కులము తక్కువవాఁడు (తృతీయా తత్పురుషసమాసము) నారాయణుండు (వ్యు) సకలజీవుల కాధారమయినవాఁడు. కథనములు=కథలు. కడఁకన్=ప్రయత్నముతో. మహోజ్జ్వలకులజత్వము=మిగుల వన్నెకెక్కినకులమునందుఁ బుట్టుక. మునులు= (వ్యు) నిజముఁ గన్నవారు.

3 జాలము=సముదాయము (నా) గారడి. అనంతుఁడు=అంతములేనివాఁడు. విబుధులు=దేవతలు. (నా) పండితులు. (వ్యు) ఎక్కువగఁ దెలిసినవారు. బ్రహ్మ—(వి)బమ్మ, (వ్యు) వృద్ధిఁబొందువాఁడు. పాదము=అడుగు. (నా.) నాలవవంతు పాతిక. పద్మము=తామరపువ్వు. (వ్యు) లక్ష్మియుండునది. ధన్యుఁడు=పుణ్యవంతుఁడు. ధన్యత=మంచితలంపు. భగవంతుఁడు = దేవుఁడు. (సకలప్రాణులపోకడ, రాకడ, పుట్టుక, చావు, విద్య, అవిద్య అను నాఱింటిని నెఱింగినవాఁడు.) అర్థ+ఆకృతి=అర్థాకృతి, సవర్ణదీర్ఘసంధి. సంగకోటి=సంసర్గముల సముదాయము. పరమహంస=బ్రహ్మము. పరమహంస్యంబు = బ్రహ్మత్వము. (తద్ధితాంతము.)

౪ మింటికిన్=ఆకాశమునకు. మిన్ను, కన్ను, మన్ను మొదలగునవి ఔపవిభక్తికాంతములు. విహంగము=పక్షి (వ్యు) ఆకాశమునందుఁ బోవునది. పారము=అంతు. హరి=విష్ణువు, (వ్యు) దుష్టులను సంహరించువాఁడు.

౫ వేదండపురము=హాస్తిపురము.

ఇయ్యది హాస్తి యనురాజేంద్రునిచేఁ గట్టింపఁబడినది. హాస్తియనఁగా నేనుఁగు. కాఁబట్టి దాని పర్యాయపదములతోఁ జేర్చిన పురవాచకశబ్దములు హాస్తిపురపర్యాయములని యెఱుంగవలయును.

గహనము=అడవి. వేదండ+ఆదులు=ఏనుఁగులు మొదలగునవి. దండ=వైపు. (నా)పూలమాల, సమీపము. ఎగచెఱ=తఱిమెను. బలిమిఁ=బలముతో.

౬ ఒగ్గము = ఏనుఁగులుపడుటకుఁగాఁ ద్రవ్వి కప్పియుంచినపల్లము. (అవపాతము, ఓదము అనియు పేర్లు గలవు) (వ్యు) ఒగ్గఁబడినది. ఒగ్గు=అమర్చు. తూలు=పడు, (నా) చిక్కు, తగులుకొను.

౭ కోలము=పంది. (నా) వేషము. గవయము = ఒకానొకజంతువు. ఇది చూచుట కావువలె నుండును. (దీనికి గంగడోలుమాత్ర ముండదు) తరక్షువు=సివంగి. లోహితము=కేసరిమృగము. ఓలము - చెట్లు లోనగువానిచే మఱుఁగగుచోటు.

౮ మృగయులు=వేఁటకాండ్రు. నర+ఇంద్రుఁడు=నరేంద్రుఁడు (గుణసంధి). మృగము=జింక. (నా.) చతుష్పాత్తు.

౯ నాటుకొను=సక్తమయినది (కలిసికొన్నది). తమకంబు=మోహంబు (నా) త్వర. బుభుక్ష=ఆఁకలి (వ్యు) తినుటకిచ్ఛ. పిపాస=దప్పి. (వ్యు) త్రాగుటకిచ్ఛ.

౧౦ మీలితనేత్రుఁడు = కనులు మూసికొన్నవాఁడు. పంచ+ఇంద్రియంబులు=కన్ను, ముక్కు, చెవి, చర్మము, నాలుక. ఈయయిదును విషయములఁ దెలిసికొనుసాధనములు. జాగరణాదికస్థానత్రయము=మేలుకువ, కల, నిద్దుర యను మూఁడుస్థానములు. బ్రహ్మభూతత్వము=బ్రహ్మమగుట. సంప్రాప్తి=లాభము. విక్రియుఁడు=చేష్టలుతక్కినవాఁడు. రురుచర్మ=నల్లచారల దుప్పితోలు. ఎలుఁగు=మాట (నా) భల్లూకము.

౧౧ తోయములు=నీళ్లు. ఈతోయము=ఈవిధము (వా) ఈ సమయము. తోయమువారలు=అనుచరులు (భటులు). జలదాహము=దప్పి. దుస్సహము=మిక్కిలికష్టముతో నోర్వఁదగినది.

౧౨ సమాధి=మనస్సును బ్రహ్మమునందు లయము నొందించి యుండుట. విస్మృత...చారుఁడు=అంతరింద్రియములయిన మనోబుద్ధి చిత్తాహంకారములయు, బాహ్యేంద్రియములయిన త్వగాదులయు వాగాదులయు వ్యాపారమును మఱచినవాఁడు.

౧౩. గర్వము (వి) గరువము. తపస్+చరణము=తపశ్చరణము=తపముచేఁత. అప్రతిమప్రభావములు=ఈఁడులేని శక్తులు.

౧౪ వారి=జలము. వారితంబు=అడ్డఁబడినది. ఇడఁడు (ఇచ్చుధాతువు వ్యతిరేకార్థక ప్రథమైకవచనము) దాహవారి = దప్పితీర్చువాఁడు.

౧౫ మనుజులు (వ్యు) మనువువలనఁ బుట్టినవారు, (రూ) మానవులు, మనుష్యులు. మనుజ+ఈశ్వరుఁడు = మనుజేశ్వరుఁడు-గుణసంధి. సంయమి=ముని. (వ్యు) మంచియింద్రియనిగ్రహము గలవాఁడు. పురాజనములు—(రూ) పురాజులు, వింటికొప్పునక = వింటికొనతో (విల్లుశబ్దము ఔపవిభక్తికాంతము. ఇట్లే పల్లు, ముల్లు, కల్లు మొ)కొప్పు=కొన. ముని+ఇంద్రుఁడు = మునీంద్రుఁడు సవర్ణదీర్ఘసంధి. ప్రతి+ఆహృతములు = విషయములనుండి త్రిప్పఁబడినవి. (యణ్సంధి.) మీలితలోచనుండు= కన్నులు మూసికొన్న వాఁడు. ఓపును+ఓ—'ఓ' సంశయార్థకము. గత+ఆగతులు=పోయెడివారును వచ్చెడివారును.

౧౬ క్షత్రుఁడు = దెబ్బనుండితప్పించువాఁడు. (రూ) క్షత్రియుఁడు. క్షత్రబంధువు = స్వధర్మమును విడిచిన క్షత్రియుఁడు (ఇందు బంధుశబ్దము నిందార్థమునందు వచ్చెను.) గతాసువు = చచ్చినది. సమీపవర్తులు = చెంతనున్న వారు. నందనుఁడు (వ్యు) సంతసింపఁజేయువాఁడు.

౧౭ గంధగజము = మదపుటేనుఁగు, గంధము (నా) వాసన, గంధకము, గర్వము, బల్యాన్నము, లేశము. తురగము = గుఱ్ఱము (వ్యు) వేగముగఁ బోవునది. ఉరగము = పాము (వ్యు)ఱొమ్ముతోఁబోవునది.

౧౮ బలి + అన్నంబు = (యణ్సంధి) బలిపుష్టంబులు = కాకులు (వ్యు) సారమేయంబులు = కుక్కలు (వ్యు) సరమయొక్క సంతానము. దాసభూతులు = సేవకులవంటివారు. తత్ + కృతంబులు = వారిచేఁజేయఁబడినవి (వారుచేసినవనిభావము)

౧౯ గురుండు = తండ్రి. గురువు (నా) ఉపాధ్యాయుఁడు, బృహస్పతి. ఫణి=పాము (వ్యు) పడగగలది.

౨౦ హిరణ్యము + దానములు=హిరణ్యదానములు (ద్వంద్వసమాసము). సువచనంబులుగ = మోసములతో. వేసరింపఁగాన్=నొప్పింపఁగా. (వేసరు ప్రేరణము.) గృహావిరాములము = ఇంట నూఱటఁజెందువారలము. అర్గళము = గడియమ్రాను.

౨౧ కువలయము = భూమండలము (నా) కలువ. పత్ + నగము = పాము (వ్యు) పాదములతో నడువనిది.

౨౨ తగవు+అరి=తగవరి = న్యాయము చెప్పువాఁడు. అకటా = అగ్యో (రూ) అక్కటా. (సంతాపార్థకము.)

౨౩ బాలకులు=బాలురు. స్వార్థమునందు 'క' ప్రత్యయము వచ్చును. అల్పార్థమునందును 'క' ప్రత్యయము వచ్చును. ధరిత్రీపాలకుఁడు = రాజు (వ్యు) భూమినేలువాఁడు. (భూవాచకములతో పాలకశబ్దమునుజేర్చినవియన్నియు ప్రభువాచకములగును) భూపాలకుఁడు, ధరణీపాలకుఁడు, జగతీపాలకుఁడు మొ. (రూ) ధరిత్రీపాలుఁడు. త్రిలోకపాలకులు=ముల్లోకముల కధిపతులు.

౨౪ జల + ఉపస్పర్శనంబుచేసి = జలమంటి (ఆచమనముచేసి యనియుఁ జెప్పనగును.)

౨౫ ఒడ్డినన్ = అడ్డగించినను. హేతిసంహతి = జ్వాలలసముదాయము.

౨౬ కంఠలగ్నము = మెడఁజిక్కినది. కాకోదరము = పాము (వ్యు) కొంచెమంతో వంకరగమనముగల పొట్టగలది యనియును, కాకిపొట్టవంటి పొట్ట గలదియనియును, కాకమను విషము పొట్టయందుఁగలదియనియునుఁ జెప్పనగును.

౨౭ రండు + ఏ = (రారే) ప్రార్థనార్థమునందు ఎదాదులు పరమగునపుడు ధాతువున కేకవచనమునందు 'వుజ్' యాగమంబును బహువచనమునందు 'రుజ్' యాగమంబు నగును. తివియుఁడు + ఏ = తివియరే) (రూ) తివరే. రక్షింపుఁడు + ఏ = రక్షింపరే.

౨౯ ఆంగీరసుండు = అంగిరస్సువంశమునందుఁ బుట్టినవాఁడు. తద్ధితాంతము. కుమారకుండు = చిన్నబిడ్డఁడు. (అల్పార్థమునందు కప్రత్యయము) ఇట్లే పుత్రకుఁడు. వృక్షకము మొ.

3౨ బెట్టు + ఇదము = క్రూరము. దట్టము + ద్రోహము = మిశ్రసమాసము.

33 కట్టా - అయ్యో! సంతాపార్థకము. (రూ) కటా. కమలనాభుకరుణఁ గలిగినాఁడు:—అశ్వత్థామ పాండవవంశము లేకుండఁ జేయుతలంపున బ్రహ్మాస్త్రమును బ్రయోగింపఁగా నుత్తరాగర్భంబున నున్న పరీక్షిత్తు హతుండయ్యెను. అప్పుడు కుంతియు నుత్తరయును బ్రార్థింపఁ బాండవ పక్షపాతియగు కృష్ణుఁ డాశిశువును బ్రతికించెను. కాఁబట్టి కమల నాభునికరుణఁ గలిగినవాఁడు. దట్ట = ధైర్యముగలవాఁడు. వడుగు = బ్రహ్మచారి.

3౪ కాపు + అరి కాపరి = కాచువాఁడు. మత్వర్థక తద్ధితాంతము.

3౪ కంటుకులు = తుంటరులు. (వ్యు) ముల్లువంటివారు. చోరులు = దొం

గలు. ఏపు + అరి = పెంపుతగ్గి. చెల్లరే సంతాపార్థకము. ఈపరి పాటిద్రోహము = ఈమాత్రపుం దప్పిదము.

౩౫ దార = భార్య. వైదికంబు = వేదచోదితము. మర్కటము = కోంతి. (వ్యు) ఎగిరెగిరి పోవునది.

౩౬ భారతులు = భరతునివంశమునం బుట్టినవారు. భారతవంశము = (షష్ఠీ తత్పురుషము). వంశజుండు = (వ్యు) వంశమునందుం బుట్టినవాండు. వంశము (వి) వంగసము. పరమభాగవతుండు. కర్మధారయసమాసము) హయమేధయాజి = అశ్వమేధయాగము చేసినవాండు. సత్కారము = పూజ. బుద్ధిచాపలము = బుద్ధిచపలత (తెలివి తక్కువయని భావము).

౩౯ పరులు = ఇతరులు, (నా) శత్రువులు.

౪౦ ప్రేషితుండు = పంపంబడినవాండు. విరక్తిబీజంబు = వైరాగ్యమునకుం గారణము.

౪౧ దైవయోగమున = కర్మప్రాప్తిని. (మున్ను తాంజేసినకర్మమునకుం దగిన ఫలమును).

౪౨ సౌదామినింబోలుజీవనము = మెఱుపువంటిబ్రతుకు (క్షణభంగురమని భావము).

౪౩ వనము = జలము. (నా) ఆశ్రమము. దందశూకము = పాము (వ్యు) కుత్సితముగాం గఱచునది.

౪౬ సామర్థ్యము = సమర్థునిభావము, నేర్పు.

# అశ్వత్థామావమానసము—

## భాగవత ప్రథమస్కంధములోని కథ.

కథాసంగ్రహము. కురుపాండవయుద్ధమునందు ధృతరాష్ట్రుని పుత్రులందఱు నశించిరి. దుర్యోధనుఁడు తొడలు విఱిగిపడియుండెను. అతని సంతుష్టుంజేయుటకై గురుపుత్రుఁ డశ్వత్థామ నిద్రించుచున్న వారల నుపపాండవులను ద్రౌపదిపుత్రులను (ప్రతివింధ్యుఁడు, శ్రుతసోముఁడు, శ్రుతకీర్తి, శతానీకుఁడు, శ్రుతసేనుఁడు) ఏవురను సంహరించెను.

ఆవార్త విని ద్రౌపది దుఃఖించుచుండ నర్జునుండు దోదార్చి యశ్వత్థామం బట్టితెచ్చి చంపనుంకించి ద్రౌపదియే యందులకు సమ్మతింపమింజేసి తలగొఱిగి యూరు వెడలఁదఱిమెను. కవిప్రశంసాదికమును గూర్చి చూ॥ ౬౭ పుట.

౧ కడంగి = కలఁకఁబాఱి (గూ) కలంగి. పాంచాలతనూజ = ద్రౌపది. (పాంచాలదేశమునకు రాజు పాంచాలుఁడు) తనూజ (వ్యు) శరీరమునుండి పుట్టినది. పాంచాలునియొక్క తనూజ = (ద్రుపదుని పుత్రిక). జాలి = విచారము. మంజు = ఇంపు. వాచాలత = మాటలనేర్పు. వాచాలుఁడు >< వాచాటుఁడు. చికురములు = కేశములు. క్రీడి = అర్జునుఁడు (ప్ర) కిరీటి.

౨ ధరణీశాత్మజ. = (రాజపుత్రి). ద్రౌపది సంబోధనము.) ద్రౌణి = అశ్వత్థామ (వ్యు) ద్రోణుని పుత్రుఁడు. విదళించెన్ = చంపెను. గాండీవము = అర్జుననివిల్లు. నిర్ముక్తము = విడువఁబడినది. తత్ + శిరము = ఆతల. జలంబు లాడుము = స్నానముచేయుము. శీతాంశుఁడు = చంద్రుఁడు. (వ్యు) చల్లనికిరణములు గలవాఁడు. శీతాంశుబింబానన = చంద్రబింబమువంటి ముఖముగలది. స్త్రీ. ద్రౌపదిసంబోధనము.

3 ఒడంబరిచి = ఒప్పించి. కపిధ్వజుండు = అర్జునుఁడు (వ్యు) కోఁతిటెక్కెముగలవాఁడు.

౪ విజయుఁడు=అర్జునుఁడు. (ఇతనికి అర్జునుఁడు, ఫల్గునుఁడు, పార్థుఁడు,. కిరీటి, శ్వేతవాహనుఁడు, బీభత్సుఁడు, విజయుఁడు, కృష్ణుఁడు, సవ్యసాచి, ధనంజయుఁడు అని పదినామములు ప్రసిద్ధములు)

తొల్లి యొకానొకప్పుడు బ్రహ్మ తనపుత్రికతో నాడుటకు మృగరూపమును ధరించెను. ఇంతలో నక్కడకు హరుఁడు వచ్చెను. అతనింజూచి భయంపడి బ్రహ్మ పరుగెత్తెను. అని యితిహాసము.

౫ ఒండు+ఉపాయంబు = మఱొకయుక్తి. వార్చి = ఆచమనముచేసి. (రూ) వారిచి. ప్రయోగంబు+అ = వేయుటయే. ఉపసంహారంబు= తీయుట. ప్రాణసంరక్షణ + అర్థమునకై = ప్రాణములు కాపాడుకొనుట యను ప్రయోజనముకొఱకు.

౮ ప్రకృతి = మాయ. పరుండవు=ఉత్తముఁడవు. ప్రబోధము=జ్ఞానము. నిశ్శ్రేయస+ఆత్మయందుఁ=ముక్తిస్వరూపమునందు.మాయ(వ్యు.)లేనిది. అవని=భూమి. (వ్యు) ప్రజలను రక్షించునది. Or రాజులచేరక్షింపఁబడునది. చిహ్నము(వి) చిన్నె. సుజనులు >< దుర్జనులు. జగత్+నివాసుఁడు=సకలలోకములకు నునికిపట్టయినవాఁడు.చదలు =ఆకాశము. దిక్కు=దెస. (వ్యు) అవకాశమిచ్చునది. సర్వంకషము=సకలము నొరపిడిచేయునది. దేవ+ఈశుఁడు=దేవతలకుఁ బ్రభువు.

౯ జిహ్మత్వంబునన్=కౌటిల్యముచేత. దుశ్శీలుఁడు >< సుశీలుఁడు.ప్రాణ+ఇచ్ఛువు=బ్రదుకఁగోరువాఁడు. బీభత్సుఁడు=(వ్యు) రణమున శత్రువులఁ జిక్కుపఱచువాఁడు. బ్రహ్మ+అపత్యము=బ్రాహ్మణపుత్త్రుఁడు. (అశ్వత్థామయనుట) అర్జునుఁడు (వ్యు) తెల్లని వన్నెకాఁడు. ప్రదక్షిణంబు >< అప్రదక్షిణంబు.

౧౦ మాధవుఁడు=కృష్ణుఁడు (వ్యు) లచ్చికి మగఁడు. ఆజ్ఞ (వి) ఆన. ద్వంద్వము=జంట.

౧౧ ధనంజయుండు = రాజసూయమునకు దిక్కులు జయించి ధనము తెచ్చిన వాఁడు.(అర్జునుఁడు) యాజకుండు = ఋత్విక్కు (వ్యు) యజ్ఞము చేయించువాఁడు. శిబిరము = దండువిడిసిన చోటు.

౧౨ సమర్థులు >< అసమర్థులు. క్రూరకర్ముఁడు × సాధుకర్ముఁడు. పాతకుఁడు = పాపము చేసినవాఁడు. ఊర్చుచుఁ = ఊపిరివిడుచుచు. కృదంతము ఊర్పు. కావకు = రక్షింపకుము.

౧౩ వేఁదుఱు = పిచ్చి. భగ్నుఁడు = భంగపడినవాఁడు. వాచఱచినవాఁడు = మొఱపెట్టుకొన్న వాఁడు. ఫల్గునుఁడు = ఫల్గునీనక్షత్రమునందుఁ బుట్టిన వాఁడు. (అర్జునుఁడు).

౧౪ దండము = శిక్ష.

౧౫ వధ్యుండు = చంపఁదగినవాఁడు. వధ్యుఁడు × అవధ్యుఁడు. ప్రతిజ్ఞ (వి) ప్రతిన.

౧౬ సురరాజసుతుఁడు = అర్జునుఁడు.

౧౭ పరాఙ్ముఖుఁడు = వెడమొగము పెట్టినవాఁడు. సుస్వభావ × దుస్స్వభావ.

౧౮ పుత్త్రాకృతిఁ = పుత్త్రరూపముతో.

౧౯ అనుచితకృత్యము = చెడ్డపని.

౨౦ యుద్ధావని = రణరంగము. బల + ఉత్సేకంబుతోఁ = గర్వాతిరేకముతో. రణప్రౌఢక్రియాహీనులు = యుద్ధము చేయుటయందు గట్టినేర్పు లేనివారు. నిద్రాసక్తులు = నిద్రించుచున్న వారు. నిద్ర (వి) నిదుర. (గ్రా)నిద్దుర.

౨౧ పొక్కుచున్నది = దుఃఖించుచున్నది.

౨౩ శిఖి = అగ్ని (వ్యు) మంటలుగలది. ద్రోణకుటుంబిని = ద్రోణునిభార్య. (కృపి) ప్రాణవిముక్తుఁడు = చంపఁబడినవాఁడు.

౨౫ ధర్మ్యంబు = ధర్మమునుండి తొలఁగనిది. నిర్వ్యలీకంబు = సత్యము. నిర్ + వి + అలీకంబు = బొంకులేనిది.

౨౭ చతుర్భుజుండు = నాలుగుబాహువులు గలవాఁడు. ద్రోణి = పెట్టె.

౨౮ అవ్యుఁడు = రక్షింపఁదగినవాఁడు. ఆతతాయి - చంపయత్నించిన వాఁడు. (అగ్గిపెట్టువాఁడు, విషముపెట్టువాఁడు, నఱకువాఁడు, ధనము దొంగిలువాఁడు, నేల నపహరించువాఁడు, ఆలి నపహరించువాఁడు, ఈ యాఱుగురు ఆతతాయు లనఁబడుదురు.) హంతవ్యుఁడు - చంపఁదగిన వాఁడు. బ్రహ్మబంధుఁడు = బ్రాహ్మణధర్మమునుండి తొలఁగినవాఁడు. (నీచబ్రాహ్మణుఁడని భావము.)

౨౯ భీమసేనుఁడు = (నా) భీముఁడు.

౩౦ శిరోజముల్ = వెండ్రుకలు. చూడ - జుత్తు, ఊడ్చి - విప్పి.

౩౧ సిబ్బితి = సిగ్గు. గబ్బు - మదము (నా) కంపు.

౩౨ ఆలయంబు = ఇల్లు.

## III

### అష్టావక్రునిచరిత్రము.

భారతము:—భరతవంశపురాజులు భారతులు. వారల చరిత్రములఁ దెలుపునది కావున దీనికి 'భారతము' అను నామ మయ్యెను. సంస్కృతమున శ్రీ వేదవ్యాస మహాముని రచియించిన భారతమునకుఁ గొంచెము తక్కువగా మూఁడు పర్వములు నన్నయభట్టు తెలిఁగించెను. తక్కిన పదునైదు పర్వములను తిక్కన సోమయాజి తెలిఁగించెను. అరణ్యపర్వశేషమును ఎఱ్ఱాప్రగ్గడ తెలిఁగించెను.

అష్టావక్రుని చరిత్రము:—ఇది యారణ్యపర్వములోనిది. ఈపర్వమును రచియించిన మహాకవి నన్నయభట్టు. ఇతనికి వాగనుశాసనుఁ డను బిరుద నామముకూడఁ గలదు. వైదికబ్రాహ్మణుఁడు. వేదాధ్యయనసంపన్నుఁడు. సంస్కృతాంధ్రభాషలయం దసమానపాండిత్యము గలవాఁడు. ఉభయభాషల యందును కవిత్వము చెప్పఁగలమహాకవి. ఈకవి రాజమహేంద్రవరమును రాజధానిగాఁగొని వేఁగిదేశము నేలిన చాళుక్యులలో నొకఁడగు రాజరాజనరేంద్రునియాస్థానపండితుఁడు. పదునొకండవ శతాబ్దారంభమున నున్నవాఁడు. ఈతనికవిత్వము మృదువై సులభమై రసవంతమై ద్రాక్షాపాకమున నొప్పు

చుండును. ఈకవి ఆంధ్రశబ్దచింతామణి యను నాంధ్రవ్యాకరణమును సంస్కృత భాషను రచియించె ననియుఁ జెప్పుదురు.

కథాసందర్భము:—వనవాసముచేయుచున్న ధర్మరాజు తీర్థములఁ దిలకించుచు నష్టావక్రమునీంద్రు నాశ్రమమునకు వచ్చెను. అప్పుడు రోమశమునీంద్రుఁ డీచరిత్రమును ధర్మరాజునకుఁ జెప్పెను.

౧ ఏకపాదుండు = ఒంటికాలువాఁడు. విద్యావిభవంబునన్ =విద్యాసంపదచేత. విద్య (వి) విద్దె. సుజాత (వ్యు) మంచిపుట్టుక గలది. అనవరతము = ఎడతెరపిలేక (ఎల్లప్పుడు). అర్భకుఁడు = పసిపాప.

౨ ఎడపడక = విశ్రాంతిలేక. అహస్సు+రాత్రి=అహోరాత్రము (ద్వంద్వము.) (బహువచనము) అహోరాత్రములు (రూ) అహోరాత్రులు. లేమి × కలిమి. జడమతులు = బుద్ధిమందగించిన వారు.

3 ఉపలంభించి = ఆక్షేపించి, వక్రంబు (వి) వంకర. శాపంబు = తిట్టు.

౪ అగ్నికల్పుఁడు = అగ్నివంటివాఁడు. (కల్పప్రత్యయము కొంచెము తక్కువ యను నర్థమునందు సంస్కృతపదములకు వచ్చును.) మృతకల్పుఁడు, విద్వత్కల్పుఁడు మొ. సరసిజ+అక్షి=తామరకన్నులుగలది. (సుజాతసంబోధనము) ప్రసవకాలము = కనుప్రొద్దు.

౫ ఘృతము = నెయ్యి. తైలము = చమురు. చెర+చెర = చెచ్చెర.

౬ ధనార్థి = ధనముకోరువాఁడు. యజ్ఞము (వి) జన్నము. లజ్జామగ్నుఁడు = సిగ్గనుసముద్రమున మునిగినవాఁడు (సిగ్గునొందినవాఁడని భావము). మాతులుఁడు = తల్లితోఁబుట్టువు (మేనమామ) భాగినేయుఁడు = మేనల్లుఁడు (వ్యు) తోఁబుట్టినదానిబిడ్డఁడు. సవయస్కులు = ఒక్కయీడువారు. ఒక్కటను=ఏకకాలమునందు. అధ్యయనశూరులు = చదువున గట్టివారు.

౭ కరము = మిక్కిలి (అవ్యయము). కప్పము=చెయ్యి, (విశేష్యము.)

౮ కురువు = తొడ. ఈవు (రూ) నీవు,

౯ తెల్లముగన్ = తెలియునట్లు. తపః + శ్రీ = తపస్సంపద.
నెయ్యమునన్ = స్నేహముచే. దౌవారికుఁడు = ద్వారపాలకుఁడు.

౧౦ మూకుఁడు = మూగవాఁడు. అంధుఁడు = గ్రుడ్డివాఁడు. బధిరుఁడు=చెవిటి. పంగుఁడు = కుంటివాఁడు.

౧౧ యాజ్ఞికులకు = యజ్ఞము నడపువారలకు. చొరన్ = ప్రవేశించుటకు, (చొచ్చుధాతువు తుమున్నంతము.) అర్హంబు = తగినది. అర్హంబు × అనర్హంబు. వలదు >< వలయును. ఈరు (రూ) మీరు.

౧౨ ఏండ్లు (రూ) ఏఁడులు. (దీర్ఘముమీఁద సాధ్యపూర్ణము లేదను విధియున్నను, దానిని బాధించి ఏండ్లు పూండ్లు కాండ్లు మొదలగు స్థలముల సంయుక్తము పరమగునపుడు ఖండబిందువు పూర్ణబిందు వగును.) నర = వెండ్రుకలు తెల్లనగుట. కలఁడు = ఉన్నవాఁడు.

౧౩ కృతాధ్యయనశీలుండు = చదువుకొన్నవాఁడు. సంభావనీయుండు = గౌరవింపఁ దగినవాఁడు. సంస్తవనీయుఁడు = నుతింపఁదగినవాఁడు. వేదవాదులు = వేదవిచారణచేయువారలు. వాదంబు = చర్చ. సమకట్టి = పూని. లబ్ధప్రవేశులన్ = ప్రవేశము గలవారలను.

౧౪ ఓడిచి=ఓడించి. తద్విజితులు = అతనిచే జయింపఁబడినవారు (ఓడినవారని భావము) నిగ్రహముక్తులు = చెఱనుండి విడువఁబడినవారలు.

---

## IV

## శ్వేతకేతుచరిత్రము.

ఇది భారతమం దరణ్యపర్వములోనిది. దీనిని నన్నయభట్టు రచియించెను. ఇతనినిగూర్చి 22-వ పుట చూడుఁడు.

౧ రైభ్యభరద్వాజులు = ద్వంద్వసమాసము. సుహృదులు = మిత్రులు. (వ్యు) మంచితలంపుగలవారు. విశుద్ధతపోనిశ్చలితమతులు = నిర్మలమయిన తపస్సుచేతఁ జలింపని చిత్తములు గలవారు. ఒలసి = ప్రవేశించి.

౨ కృతాధ్యయనశూరులు = చదువులయందు మంచి పరిశ్రమ యొనర్చిన విద్వాంసులు.

అర్వావసుఁడు:—కొన్ని గ్రంథములయందు అర్థావసువు అని కాన్పించుచున్నది. సంస్కృతమునందు అర్వావసువనియే యున్నది. ఇట్లేకొన్ని గ్రంథములయందు అవక్రీతుఁడని పాఠభేదమున్నను సంస్కృతమున యవక్రీతుఁడని యుండుటంజేసి యాపాఠమే వ్రాయఁబడియె.

భరద్వాజసుతుఁడు = భరద్వాజమునిపుత్రుఁడు (యవక్రీతుఁడు)
తపః + బలంబు = తపోబలంబు, తపశ్శక్తి.

వేదములు:—ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వవేదములు అని నాలుగువేదములు.

శాస్త్రములు:—తర్కము, వ్యాకరణము, ధర్మము, మీమాంస, వైద్యము, జ్యోతిషము, అని శాస్త్రము లాఱు.

సమిద్ధము = మంటచేయఁబడిన. ధాయ్యా = అగ్నిని ప్రజ్వలింపఁజేయునవుడుపఠించునట్టిఋక్కు. సంధించుచుఁ = చెప్పుచు. ఉగ్రతపంబు = ఘోరతపస్సు. ఇంద్రుఁడు (వ్యు) పరమైశ్వర్యము గలవాఁడు. శక్రుఁడు = ఇంద్రుఁడు. సంభవిల్లవలయును = కలుగవలయును. (రావలయునని భావము).

౫ దుష్కరము = కష్టపడి చేయఁదగినది. దుష్కరము >< సుకరము. పరమార్థము = ఉత్తమవిషయము. మత్సరము (వి) మచ్చరము.

౬ ఉపార్జనంబునకు = గడించుటకు. వాసవుండు = ఇంద్రుఁడు. వృద్ధశ్రవుండు = ఇంద్రుఁడు. శోషించిన = ఎండిపోయిన. సికతాముష్టి = ఇసుక

పిడికిలి. (మధ్యమపదలోపసమాసము) అపారగంభీరము = అంతు లేనిలోతు. సేతుబంధంబుచేయుచున్నన్ = కట్టకట్టుచుండఁగా.

౭ శతవర్షవృద్ధుఁడవు = నూఱేండ్లముదుసలివి. అతికృశుఁడవు = మిక్కిలి బక్క చిక్కియున్నవాఁడవు. అశక్యము = వీలుకానిది. అశక్యము >< శక్యము. అర్థము = విషయము. ఆతతశక్తింజేసి = పనిపడుటచేత ? దుర్మతి >< సుమతి.

౮ అఘటమానము = నెఱవేరనిది. నిరర్థకము = లాభములేనిది. నిరర్థకము >< సార్థకము. తత్ప్రకారంబు = ఆవిధము. గర్వంబు (వి) గరువము. వేద గీతలు = వేదమునఁజెప్పఁబడినవి. గాథ = చరిత్ర. (నా) పాట.

౯ వేల్పులు (రూ) వేలుపులు. చిరజీవి = దీర్ఘకాలము జీవించువాఁడు. మెచ్చు - కృదంతము, మెప్పు. తపస్వి = ముని. (వ్యు) తపముచేయు వాఁడు. (వి) తపసి. అంతకుఁడు — యముఁడు. (వ్యు) చంపువాఁడు. చెట్ట = కీడు. (నా) చెయ్యి. క్రాఁచున్ = తపింపఁజేయును. క్రాఁగు ధాతువునకు ప్రేరణము. (రూ) కాఁచున్.

౧౦ అకోపనుండు = కోపములేనివాఁడు, కోపనుఁడు >< అకోపనుఁడు. స్త్రీ లింగము—కోపన. నిర్మత్సరుండవు = ద్వేషము లేనివాఁడవు. మత్స రము = ద్వేషము. (వి) మచ్చరము. విస్తరించుచున్ = పెంపుచేయుచు.

౧౧ కీరము = చిలుక. (వ్యు) కీ యనుశబ్దమును గ్రహించునది. షట్చరణము = తుమ్మెద. (వ్యు) ఆఱుకాళ్లుగలది. క్షితిజములు = వృక్షములు. ఆరా మము = ఉద్యానవనము. (వ్యు) విహారస్థానము.

౧౨ శాపభీతి = తిట్టువలని భయము. పంచమీతత్పురుష. పెలుచన్ = కోప ముతో (రూ) పెలుచన.

౧౩ విలోల + అక్షములయందున్ = చంచల నేత్రములయందు.

౧౪ శిఖాయమాన = జ్వాలయగుచున్న. ఏకజట + అవలంబిత = ఒక్కజడకాశ్ర యమైన. హుతాశనుండు = అగ్ని. (వ్యు) హోమముచేసినదానిని తిను

వాఁడు. వేల్చి = హోమముచేసి. అగ్నికుండము = అగ్గిగుండము. (నిప్పుల గుంట)

౧౫ బెడంగు = అందము. రూప+ఉజ్జ్వలకాంతి = రూపుచేత వెలుఁగునట్టి మెఱుఁగు. పొలఁతుక = ఆఁడుది. స్వార్థమునందు ఉకప్రత్యయము. తద్ధితాంతము. వీర్యము = శక్తి.

౧౬ అవలంబించి = పట్టుకొని. (తీసికొనియని భావము). వికృతదంష్ట్రాకరాళంబు = వికారములగు కోరలచేత భీతిఁగొలుపునది. రాక్షసుండు (వి) రక్కసుఁడు. ముకుళీకృతహస్తులు = చేతులు ముడుచుకొన్నవారు. అవినీతుఁడు = గరువపోతు. అవినీతుఁడు >< వినీతుఁడు. పంచినన్ = పంపఁగా.

౧౭ మున్ను = ముందు. ప్రబోధించి = హెచ్చరించి.

౧౮ అపహృతకమండలుండు = కమండలువు నెత్తికొన్నవాఁడు. బహువ్రీహిసమాసము. అపవిత్రుఁడు >< పవిత్రుఁడు. పరిక్షయము = నాశనము. తడయక = ఆలస్యముచేయక.

౧౯ కొలఁకులు = సరస్సులు. ఏకవచనము-కొలను. (రూ) కొలఁకులు. అగ్నిహోత్రంబు — అగ్నిహోత్రిగృహమని లక్ష్యార్థము.

౨౦ ఎగిచికొనివచ్చి = తఱుముకొనివచ్చి. ఎగుచుధాతువు. ఆతురము = త్వర (రూ) ఆత్రము.

౨౧ కృత్తి = మంత్రాదులవలనఁ గలిగినశక్తి. ప్రత్యుత్థానంబు = ఎదుర్కొనుట. అచ్చెరు (ప్ర) ఆశ్చర్యము. (రూ) అచ్చెరువు. గృహపాలకుండు = ఇంటికాపరి. నిహతుండు = చంపఁబడినవాఁడు.

౨౨ దెస (ప్ర) దిశ. అంటిని = చెప్పితిని. అనుధాతువు భూతార్థకోత్తమపురుషైకవచనము. ఒల్లవు = ఇష్టపడవు.

౨౩ ప్రలాపించుచున్ = బిగ్గరనేడ్చుచు. కృదంతము-ప్రలాపము. దహనము = అగ్ని (వ్యు) కాల్చునది. సత్రయాగంబు = ఒకానొకయజ్ఞము. (ఇది యనేకవిధములు. ఇందు ముఖ్యముగ ననేకవిధములయిన విద్యాప్రసంగ

ములు జరుగుచుండును. ఎల్ల తెగలవారలకు సన్నదానము సన్నిధిగ జరుగును.) అనుజ్ఞాతులు = ఆజ్ఞాపింపఁబడినవారు. వేగుఁబోక = తెల్లవాఱఁ బోవుటకు ముందు. ఏకతంబు + అ = ఒంటరిగా. వగచి = తలంచి. వగచుధాతువు క్త్వార్థకము. (నా) దుఃఖించి. పదంపడి = పిమ్మట. (రూ) పదపడి. (అవ్య) ప్రేతము = పీనుఁగు. ప్రేతకార్యంబులు = దహనసంచయనములు. పితృఘాతము = పితృహత్య. అగ్రజుఁడు = అన్న (వ్యు) ముందుఁ బుట్టినవాఁడు. అగ్రజుఁడు >< అనుజుఁడు. స్త్రీవాచకము—అగ్రజ >< అనుజ.

౨౪ నాతదర్థము = నానిమిత్తము. బ్రహ్మహత్యావ్రతంబు = బ్రహ్మహత్య తొలఁగుటకుఁ జేయు వ్రతము. మధ్యమపదలోపసమాసము.

౨౫ ప్రాయశ్చిత్తంబు = పాపము తొలఁగుటకుఁ జేయుకర్మము.

౨౬ యజ్ఞ + ఆయతనమ్ము = యాగశాల. ఉగ్రమ్ముగన్ = క్రూరముగా. శుభకార్యమ్ములకుం బాసి = శుభకార్యముల విడిచి.

౨౭ ప్రేరితులు = ప్రేరింపఁబడినవారు. ఉత్సార్యమాణుండు = నెట్టఁబడుచున్నవాఁడు. తత్పాతక విముక్తుండను = ఆపాపమునుండి తొలఁగింపఁబడినవాఁడను. అగ్నిపురోగములు = అగ్ని మొదలగువారు, పురోగములు = ముందు నడచువారు.

౨౮ తమ్ముచేసిన దురితములు = తమ్ముఁడు చేసిన పాపములు. (సమాసమున డుప్రత్యయమునకు లోపము. ప్రయోగవైచిత్ర్యము.) సలిపితి + అనఘ—మధ్యమపురుషము నందలి యికారములకు సంధి నిత్యము.

౨౯ సంజీవితులం జేసినన్ = బ్రదికింపఁగా.

3౦ శక్తి (వి) సత్తి. సురలు = దేవతలు. నిత్యబహువచనము. సమాసమునందు ఏకవచనప్రయోగ ముండును.

3౧ నిర్వీర్యంబులు = శక్తి లేనివి. బహువ్రీహి. దివంబు = స్వర్గము (వి) దివి.

# వ్యాఘ్రగోమాయుసంవాదము.

ఈ కథ శాంతిపర్వమునందలిది. దీనిని మహాకవి తిక్కనసోమయాజి రచియించెను. ఈకవి నెల్లూరు మండలములోని పాటూరు గ్రామస్థుఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. నెల్లూరురాజధానిఁగాఁగొని రాజ్యపాలన మొనర్చిన మనుమసిద్ధిరాజుకడ నాస్థానపండితుఁడుగా నుండెను. ఈతఁడు నిర్వచనోత్తరరామాయణమును దొలుత రచియించెను. అనంతరము యాగ మొనర్చి సోమయాజియై భారతము నాంధ్రీకరించెను. మనుమసిద్ధి యాస్థానపండితుఁడగుటంజేసి పదుమూఁడవ శతాబ్దారంభమున నీకవి యుండెనని చరిత్రములు దెల్పుచున్నవి. ఈతని కవిత్వము కడుంగడు శ్లాఘ్యమై విరాజిల్లుచున్నది. "వింటే భారతమే వినవలయును. తింటే గారెలె తినవలయును." అను నాంధ్రలోకోక్తియె యాంధ్రభారతము గౌరవము నెల్లవిషయముల వేనోళ్లఁ జాటుచున్నది.

కథాసందర్భము:—భారతయుద్ధానంతరము కురువృద్ధుండయిన భీష్మునివలన సకలధర్మములను వినుచున్న ధర్మరాజు "సౌమ్యులు అసౌమ్యులవలెను, అసౌమ్యులు సౌమ్యులవలె నవివేకంబునంజేసి తోఁతురు. వారి నెఱుంగఁదగిన యుపాయ మెయ్యదియో యెఱుంగఁ జేయవలయునని ప్రశ్నించె. అంత భీష్ముండు నీప్రశ్నమునకు సదుత్తరమ్ముగా నొక్కకథ గలదు. దానిం జెప్పెద వినుము. అని వ్యాఘ్రగోమాయుసంవాదమును జెప్పెను.

౧ పౌరికుఁడు = ఒకానొక రాజు (వ్యు) పురికకు రాజు. నృపతి = రాజు. (వ్యు) మనుష్యులకుఁ బ్రభువు. క్రూరకర్మనిష్ఠన్ = చెడ్డపనులుచేయు పట్టుతో. గోమాయువు = నక్క. పుట్టెఱుంగుబుద్ధి = పూర్వజన్మజ్ఞానము.

౨ ఈ+భంగి=ఇబ్భంగి. (ఈలక్ష్యమునందుంబోలె నాంధ్రంబున ఝల్లులకు జత్త్వము నిచ్చుట కాధారము మృగ్యము. పెక్కండ్రు ఈరూపమును వాడియున్నారు. ఇభ్భంగి యని యుండనగును.) పతితఫలంబులు = రాలిన పండ్లు. (కర్మధార.) పత్రంబులు=ఆకులు. ఏటివ్రతంబు = ఎటు

వంటి నోము. ఇది నిందయందు ఎట్టికి బదులుగా నుపయోగింపఁబడును. స్వతంత్ర ప్రయోగము లేదు. ఆ + మెయికిఁ = ఆ విధమునకు (మాంసము తినుటకని భావము.) దృఢనిశ్చయంబు = గట్టిపట్టుగలది. (బహువ్రీహి సమాసము.) మృగంబులు (వి) మెకములు. శార్దూలంబు = పెద్దపులి (వ్యు) హింసించునది.

3 సౌమ్యుఁడవు = తిన్ననివాఁడవు (సాధువని భావము) మేలు >< కీడు. లోకంబు = లోకులు (లోకములోనివారని భావము) శిక్ష - ఉపదేశము. (నా) దండనము.

౪ బాంధవంబు = స్నేహము (నా) చుట్టఱికము.

౫ ఆశ్రయణీయుండవు = ఆశ్రయింపఁ దగిన వాఁడవు. కావు + ఏ = కావా? కాకుస్వరము. అగుదువని భావము. భావంబు = మనస్సు. ఇద్ధ + గుణ + ఆఢ్యా = సుగుణసంపన్నుఁడా.

౬ కార్య + అకార్యంబులు = మంచిచెడుగులు. ద్వంద్వసమాసము ఉనికి = ఉండుట (రూ) ఉన్కి. గర్హణీయంబు = నిందింపఁదగినది. (రూ) గర్హ్యము. మూలభృత్యులు = దగ్గటిసేవకులు. భేదింతురు = వేఱు సేయుదురు. ఒప్పమి = కీడు. ఒప్పు >< ఒప్పమి. సమయంబు = ప్రతిన. వ్యాఘ్రంబు = పులి (వ్యు) చంపునప్పుడు వాసన చూచునది.

౭ ఎలమిఁ = సంతోషమును. నికేతనము = ఇల్లు. (వ్యు) నివసింపఁదగినది.

౮ సచివుఁడు = మంత్రి, సహాయుఁడు. సాచివ్యంబు = మంత్రిత్వము, సాహాయ్యము. బుద్ధిసాచివ్యంబు = ఆలోచన. చూపు + ఓపక = ఓర్వలేక.

౯ వెరవు + అలవడఁ = ఉపాయము చిక్కఁగా. నిల్వంగావించిన = నిలువఁ జేసియుంచిన. నిలయము = ఇల్లు. (వ్యు) జనులు ఇముడఁదగినది.

౧౦ భక్ష్యపదార్థములు = తినుబండములు. ముచ్చిలి = దొంగిలించి. ముచ్చిమి = దొంగతనము (రూ) ముచ్చిలి. ఎప్పటి కపటభృత్యులు అప్పటి = దుష్టసేవకులు.

౧౧ సేమకపరివారము = వెదకునట్టిసేవకులు. జాత్యేకవచనము. ఘటింపఁగ = కలుగఁజేయఁగా. శార్దూలముచిత్తము - షష్ఠీతత్పురుషసమాసము. విరసత్వము = విరసునిభావము (వి) సరసుఁడు >< విరసుఁడు. సరసత >< విరసత.

౧౨ బ్రుక్కక = వెనుతీయక (నా) భయపడక. అబ్బె నేనిఁగ - చిక్కిన యెడల. పాపశీలంబు = పాపస్వభావముగలది. కపటధర్మకంచుకంబు = కపటాచారమను చొక్కాయగలది. (కపటాచారమున మోసముచేయు నది) చుమ్ము + ఎ = చుమ్మె. (ఎదాదులు పరంబగునపుడు వుఁజేప్రత్య యము వచ్చును.)

౧౩ అటె - ఆశ్చర్యార్థకమయిన యవ్యయము. బేలువెట్టెను - మోసపుచ్చెను. నాఁడు = దినము (బ) నాఁడులు, నాళులు. నాళ్లు. (ఇన్ని + నాళ్లు = ఇన్నాళ్లు.) ఆనఁగ - ఆజ్ఞచేత.

౧౪ కనలు - కోపము. ధాతువు కనలు. అడరినఁగ - కలుగఁగా. పులితల్లి = షష్ఠీతత్పురుషసమాసము.

౧౬ బేలవు = తెలివి తక్కువవాఁడవు. (మూఢుఁడవు.) పుట్టినకోలెను = పుట్టినది మొదలుకొని. కుటిలతిలు = దుష్టబుద్ధిగలవారు. బుద్ధిమంతులు >< బుద్ధిహీనులు. దుర్బుద్ధులు >< సుబుద్ధులు. అధికులు >< అల్పులు (హీనులు). రూపసి >< అందగాఁడు. (రూ) రూపరి. రూపరి >< రూపటి. కొనటి = రూపహీనుఁడు. ఈసము (ప్ర) ఈర్ష్య. (రూ) ఈరసం.

౧౭ ధార్మికత = ధార్మికునిభావము. ధార్మికుఁడు = ధర్మచింతగలవాఁడు.

౧౯ ఈతము = ఈజన్మము. సమ్ + ఊహ = మంచియాలోచన. ఒకటి = మఱియొకటి.

౨౩ పదస్థుఁడు = కొలువునందున్నవాఁడు. భృత్య + నికాయము + కఱ పులఁగ = సేవకుల సముదాయముయొక్క బోధలను. ఉనికి = ఉండుట.

(ఉండుధాతువు కృదంతము) వినిక - వినుధాతువుకృదంతము. మఱి
ఏమి >< మఱచుట. చేయవు+ఏ.

౨౫ ఎఱుఁగుధాతువు కృదంతము ఎఱుక. సంగతుఁడు - స్నేహితుఁడు.
నిలుపు = నిశ్చలముగా ఉండుట. (ఉనికి).

౨౬ పాసి = విడిచి. పరమస్థానము = ఉత్తమపదవి. పురుషవరేణ్యా =
పురుషోత్తమా.

---

## పలితరోమశసంవాదము.

శాంతిపర్వములోనిది; తిక్కన సోమయాజి ప్రణీతము చూ. ౮౪.

కథాసందర్భము:— భారతయుద్ధాంతమున శరతల్పగతుండగు
భీష్మునివలన ధర్మరాజు ఆపద్ధర్మములను వినుచున్నవాఁడు 'పెక్కుశత్రు
వులకుఁ జిక్కి బలహీనుఁడగు రాజాయాపదనుండి యెట్లు తప్పించుకొనును?'
అని ప్రశ్నించెను. అంత భీష్ముఁ డాప్రశ్నమునకుఁదగిన యుత్తరంబును పలిత
రోమశసంవాదరూపంబు నగు నీకథఁ జెప్పెను.

౧ లాఁగ = కలుఁగు (ఎలుకబొక్క). పలితుండు=ఒకానొక యెలుక
(వ్యు) ముదిమిచేఁ బండినవాఁడు. రోమశుఁడు = ఒకానొకపిల్లి. (వ్యు)
రోమములుగలది. సంజ (ప్ర) సంధ్య. చంద్రకుఁడు = ఒకానొక గుడ్ల
గూబ. హారికుఁడు = ఒకానొక ముంగిస. హారిచంద్రశబ్దములకు సంజ్ఞ
యందు 'క' ప్రత్యయము రాఁగా 'హారికుఁడు' చంద్రకుఁడు, అనురూప
ము లయ్యె.

౨ తప్పిపోవరామి=తప్పించుకొన వీలులేకుండుట. పోవక - పోవు. కు
మున్నాద్యర్థకరూపము. రామి - వచ్చు. వ్యతిరేకభావార్థకరూపము.
(హారిశబ్దమువలె) బెగ్గలించి =భయపడి.(రూ) బెగ్గడించి, బెగ్గిలి. ధైర్యం
బుకలిమి = ధైర్యసంపద. మిశ్రసమాసము. కలిమి >< లేమి. కొం
డొక =కొంత.

౩ తీరవారఁగన్ = యుక్తమగునట్లు. (యథోచితముగా) విడుగర=విడుదల. విడుచుధాతువునకు కర్త్రర్థమునందు 'గర' ప్రత్యయము రాఁగా విడుగర, యను కృదంతరూపము వచ్చెను. తొలంగి=విడిచి. అలవఱుపుము = అలవాటుచేయుము. అలవడు ప్రేరణరూపము.

౪ సంగతి=స్నేహము. ఓసుట=భయపడుట. ఓసు-భావార్థకరూపకము.

౭ నిశ్శంకవృత్తి = జంకులేని నడవడి. ఉలూకము = గుడ్లగూబ (వ్యు) కంటిమంటఁ గాకులను గాల్చునది. అచట (రూ) అచ్చోటు, ఆచోటు.

౮ పోక =పోవుట. పోవుధాతువు క్త్వర్థరూపము. పోక >< రాక. పోఁక = వక్క. మూషికము = ఎలుక (వ్యు) దొంగిలించునది. ఉరిచేరులు = ఉచ్చుత్రాళ్ళు. అలసత = ఒళ్ళుబరువు. (సోమరితనము. అలసుని భావము).

౧౦ కృతార్థుఁడు=పని నెఱవేరినవాఁడు. కృతార్థుఁడు >< అకృతార్థుఁడు. ఆలస్యము = జాగు (అలసునిభావము) కృతఘ్నత=చేసిన మేలు మఱచుట. కృతఘ్నత><కృతజ్ఞత. నెలవు = స్థానము. కడఁకన్ =పూనికతో. అద్రోహుఁడు = చెడుతలంపు లేనివాఁడు. నఞ్ బహువ్రీహి సమాసము. అద్రోహుఁడు><ద్రోహి.

౧౧ పొరయంగనిత్తునె = పొందఁజేయుదునా? పొందఁజేయనని భావము. నెట్టన=తప్పనిసరిగా. (అవ్యయము.) ఎగ్గు=తప్పు. ఎగ్గు >< లగ్గు. అప్డు+ అ - (రూ) అపుడు+ అ. ఇందు 'అ' అవధారణార్థకము.

౧౨ అరిత్వము = విరోధము. నమ్మి+అమి (వ్యతిరేకభావార్థకము.) కొంద్రు (రూ) కొందురు.

౧౩ వెసన్ = వేగముగా. కర్జము=కార్యము. అమ్మెయిన్ =ఆవిధముగా.

౧౪ అనవుడున్ =అన్న వెంటనే (రూ) నావుడున్. ఒండొరులు=ఒరులు + ఒరులు.)

౧౭ ఏతేరన్ = రాఁగా, ఏతెంచు ధాతువు. కృపాణము = కత్తి. (వ్యు) ఘాత చేయుటలో గట్టిది. క్రూరము = పదను. (వి) క్రూరు. కూరు అనియుఁ గానంబడియెడి. మాలఁడు (రూ) మాలవాఁడు. సంరంభము = తొందర.

౧౮ ఓడకుము + ఓడకుము = ఓడకోడకుము = భయపడవద్దు. చకిత + ఆత్ముఁడు = మనసుకలఁగినవాఁడు. బహువ్రీహి సమాసము. అవనిజము = చెట్టు (వ్యు) అవనియందుఁబుట్టినది. భూవాచకశబ్దములకు 'జము' చేర్చిన వృక్షనామములగును. భూజము, క్ష్మాజము, ధరణీజము, కుజము మొ.

౨౦ నిష్ఫలత = లాభములేమి (నష్టము) ఉదాత్తరీతిగన్ = బిగ్గరగా.

౨౧ వేర్పడి = తొలఁగి (రూ) వేరుపడి.

౨౨ బేలతనంబు = తెలివిలేమి. (మాఢ్యము) నెమ్మిమై = ప్రేమతో. తృతీయార్థకమయిన యవ్యయము. (రూ) మెయి, మయి. భయమోక్షణము = భయముతొలఁగుట. ఉల్లము = మనస్సు. ఉక్తుఁడవు - ఆలోచన చెప్పువాఁడవు. (మంత్రివని భావము).

౨౩ ఇమ్ములన్ = సుఖముగా.

౨౪ సూక్ష్మకృత్యము = మెలఁకువతోఁ జేయఁదగిన పని. వెరవు = ఉపాయము. అనసుండియున్ = అనునట్లుగాఁ గనుపడియును. శత్రుతాగుణము = శత్రుసముదాయముయొక్క స్వభావము. శత్రుత (వ్యు) శత్రువుల సముదాయము. ఇట్టే జనత, బంధుత మొ. స్ఫురణము = స్ఫూర్తి. (తోఁపు)

౨౫ కర్జంబుగాదు = తగదు. మద్వశగతిన్ = నావశమగుటచేత.

౨౭ దీమంబు = మచ్చు (Bait). పజ్జ = చెంత.

౨౮ కార్యము పొంటెన్ = కార్యముకొఱకు. సంప్రదానార్థమునందు వచ్చునట్టి ద్రుతాంతావ్యయము. వాటికిన్ = నోటికి. ఔపవిభక్తికాంతము. ఇట్లు. గోయి, నూయి నేయి మొ. నరుకర్జమువట్టి చరించుట = మనుష్యుని చేష్టలనుబట్టి ప్రవర్తించుట. పంచినన్ = ఆజ్ఞాపించినను.

౨౯ ఆమిషము = మాంసము (వ్యు) రోగమును గలిగించునది. ఉద్గతవికారీభూతమై = ఎక్కుడు మార్పునొందినదై.

౩౦ రే (రూ) రేయి (ప్ర) రాత్రి. చలిచె = ఉదయపుతిండి (వ్యు) చల్లారినది.

౩౪ నాకతనన్ = నామూలముగా. ద్రుతాంతమయిన యవ్యయము.

౩౫ నలనుకలిమిన్ = నేర్పుకలుగుటచేత. (నేర్పుగలందియని భావము.) కడచనఁగాన్ = వేవేఁగా.

౩౬ తద్ద = మిక్కిలి.

౩౭ నినుబోంట్లు = నీవంటివారు. (ఏకవచనము) బోఁటి. (రూ) బోఁటు. స్వతంత్రప్రయోగము లేదు. బోటి=ఆఁడుది. దీనికి స్వతంత్ర ప్రయోగము కలదు. నెఱిన్ = న్యాయముగా (తగినట్లని భావము.)

---

## నాడీజంఘుని చరిత్రము.

శాంతిపర్వములోనిది. తిక్కన సోమయాజిప్రణీతము. మూ. 84 పు.

కథాసందర్భము:— భారతయుద్ధానంతర మాపద్ధర్మముల వినుచున్న ధర్మరాజు "రాజునకు వలయువారెవ్వరు? వలవనివార లెవ్వరు? అని పితామహుండగు భీష్ము నడుగ నాతండు

"ఉ. తాలిమిఁ జేర్చువారలును । ధర్మవిధజ్ఞులు సత్యవంతులున్
లోలత లేనివారు మద । లోభ నిరర్థక కోపహీనులు
న్శీలసమేతులుం బలుక । నేర్చుట కార్యము గాన్పు పెంపుమైఁ
జాలుట గల్గుభృత్యులును । సంపదసేయుదు రాత్మభర్తకున్."

అని రాజులకు వలయువారలం దెల్పి.

"ఉ. క్రూరుఁడులోభియున్మరుఁడు । గొండియుఁడున్ జడుఁడుం గృతఘ్నుఁడున్
నేరనివాఁడు బొంకరియు । నిందకు నోర్చునతండుఁ బందయున్
ధీరతలేమి దుర్నయ మ । తివ్యసనత్వము గల్గువారలుం

జేరఁబనుప్క భూపతికిఁ జెట్టయొనర్చు నరేశ్వరోత్తమా." అని వల పనివారలం దెల్పి వారిలోఁ జేసిన మేలు మఱచువాఁడెంతయు వధముండు. వానిం గూర్చి యొక్క కథ గలదు. దానిం దెల్పెద నని నాడీజంఘునిచరిత్రమును భీష్ముఁడు ధర్మరాజునకుం జెప్పెను.

౧ బ్రాహ్మణుఁడు (వ్యు) బ్రహ్మమునందు నిష్ఠగలవాఁడు. (వి) బాపఁడు. కులవృత్తములు = కులాచారములు. కిరాతులు (వ్యు) కికియనియఱచుచుండువారు. తొలంగి = వదలి. దురితసక్తుఁడు = పాపములఁ దగిలినవాఁడు.

౨ బేహారంబు = వర్తకము (ప్ర) వ్యవహారము. వెంట = విషయము. దేశాంతరము — అన్యమగు దేశము. కర్మధారయసమాసము.

౩ సాతు = వర్తకులగుంపు. ఉన్మదలీలన్ = మదోద్రేకముతో.

౪ కాందిశీకుఁడు = భయమునఁ బరుగెత్తినవాఁడు (వ్యు) ఏదిక్కునకుఁ బోవుదునని తలంచుచుఁ బరుగెత్తినవాఁడు.

౫ దప్పి = దాహము (రూ) దప్పి. తనుసారు + అచ్చటన్ = చల్లనియాప్రదేశమునందు.

౬ పద్మభవుఁడు = బ్రహ్మ. (వ్యు) విష్ణువు నాభికమలమునఁ బుట్టినవాఁడు. మధ్యదేశీయుండను = మధ్యదేశమునందుఁ బుట్టినవాఁడను.

౯ బోయత = బోయజాతి చిన్నది. ఇట — 'త' స్త్రీత్వద్యోతకము. ఇట్లు చాకిత, సాలెత మొ.

౧౦ కనుకని = తత్తరము. భయము.

౧౧ భాగ్యంబుకల్మిన్ = భాగ్యాతిశయమున. (అదృష్టవశమున) మిశ్రసమాసము. దారిద్ర్యము = దైన్యము (వ్యు) దరిద్రునిభావము. అపనయింతును = పోఁగొట్టుదును. అపనయింపుము = మానుము.

౧౨ ఆతిథ్యము = అతిథిపూజ. మందాకిని = ఆకాశగంగ. (వ్యు) మెల్లగఁ బాఱునది. వేగుట = తెల్లవాఱుట.

౧౩ మిత్రుఁడు (వ్యు) స్నేహించువాఁడు. రజతము=వెండి (వ్యు) లోహము లకుఁ బూతపూయఁదగినది. కనకము=బంగారు. (వ్యు) ప్రకాశించునది.

౧౪ నామధేయము=పేరు. (రూ) నామము. (నామ రూప భాగశబ్దములకు స్వార్థమునందు ధేయప్రత్యయము వచ్చును. రూపము, రూపధేయము. భాగము, భాగధేయము.)

౧౭ సముచిత భంగిఁ=తగినట్లు. అనుగలము = అనుకూలము. పనుపు= ఉత్తరువు.

౧౮ ధనార్థి=ధనముకోరువాఁడు. విద్యార్థి = విద్యకోరువాఁడు. పాఱుఁడు = బ్రాహ్మణుఁడు (వ్యు) పరుగెత్తువాఁడు.

౨౦ నృత్తము = నడవడి. కలరూపు=ఉన్నయునికి. అలఘుఁడు = గొప్పవాఁడు.

౨౧ ఎట్టిఁడు = ఎట్టివాఁడు. అట్టె=ఆశ్చర్యార్థకము. (రూ) అటె. మహాత్తు మహత్తరము, మహత్తమము:— రెంటిలోని యెచ్చుతగ్గులఁ దెల్పునది తరప్రత్యయము, పెక్కింటిలోని యెచ్చుతగ్గులఁ దెల్పునది తమప్రత్యయము.

౨౨ సంభారములు=పదార్థములు. సమీచీనములు=మంచివి. నిర్వర్తింపఁ= నడపుటకు. నియోగించి =ఏర్పఱచి. పౌర్ణమాసి = నిండు చంద్రుఁడుగల దినము. (రూ) పూర్ణిమ. (వి) పున్నమ. కార్తికము=ఒకానొకమాసము. (వ్యు) కృత్తికానక్షత్రముతోఁగూడిన పున్నమగల మాసము. నైమిత్తికము (వ్యు) నిమిత్తమువలనఁ గలుగునది. అనుష్ఠానము=ఆచరణము.

౨౩ మహితాత్ముండు=గొప్పతలంపులు గలవాఁడు.

౨౪ దుర్బ్రాహ్మణుఁడు=చెడ్డబాపఁడు. అడిచి=కొట్టి. చీర = వస్త్రము. (దోవతియని భావము) కాష్ఠంబు=బడియ (వి) కట్టియ.

౨౫ అమంద+ఆటోపము=అతిత్వర, వెసఁ=త్వరగా.

౨౮ ఊడ్చి = ఊడఁదీసి. బొందువు = ఎఱకలు పెరికిన దేహము. (రూ) బొందువు. వ్రచ్చి = చీల్చి. ప్రయ్యు - క్త్వార్థకము. మేను + ఉరివి = తోలొలిచి. నంజుఁడు = మాంసము. పుచ్చి = తీసికొని. పొనుక = మూట.

3౧ రేపకడ = ప్రొద్దున. గుణహీనత = గుణలోపము. పొచ్చెము = కపటము.

3౨ తూరవగచి = కొంతవిచారపడి.

33 చొప్పు = జాడ.

3౪ పరిమెయి = చుట్టుముట్టడితో. పెడకేలు = పెడ కెక్కలు. కేలు = నిత్యైకవచనము. పొరిగొని = చంపి. పోకడమాలినవారు = గతిలేనివారు.

3౬ గాత్రంబు = శరీరము (వ్యు) పోవునది.

3౭ పెడ = అల్పము. పదువు = గుంపు. కౌరవులు = కురురాజు సంతతివారు. కౌరవముఖ్యుఁడు = ధర్మరాజు.

3౯ ఆగమంబులు = శాస్త్రములు.

౪౧ బకపతి = కొంగలరాయఁడు. కరంకము = మాంసమెత్తిన డొక్క, నెయ్యూరు = వెలికాఁడు. అగ్నియిచ్చి = దహనముచేసి (కాల్చి). అసురపతి = రాక్షసరాజు (విరూపాక్షుఁడు) సురపతి = దేవేంద్రుఁడు.

౪3 చతుర్ముఖుఁడు = బ్రహ్మ. (వ్యు) నాలుగు మొగములు గలవాఁడు. వారిజ + ఆసనుఁడు = బ్రహ్మ. (వ్యు) తామరగద్దెగలవాఁడు.

౪౫ తత్ + చితాసమీపంబునన్ = ఆపాద దగ్గర.

౪౬ నర్మిలిన్ = అపేక్షతో. క్రేపు = దూడ. సురభి = ఆవు. కుఱుపాలు = పాలచుక్కలు. (కొంచెము పాలు అని భావము) బెరయన్ = వ్యాపింపఁగా. (కాఱఁగా)

౪౭ సంజీవితుండు = బ్రతికినవాఁడు.

౪౮ వాసవుండు = ఇంద్రుఁడు. (వ్యు) వసువు (అనగా రత్నములు) గలవాఁడు. అజువాక్యమునన = బ్రహ్మదేవుని యాజ్ఞచేతనే. పాశనిబద్ధుఁడు = త్రాటఁ గట్టఁబడినవాఁడు.

౪౯ దీనదశ=దుస్థితి. (చిక్కు)

౫౦ దివ్యబోధమునన్ = దివ్యజ్ఞానముతో. సత్కృపాన్వితుఁడు = మంచి దయతోఁగూడినవాఁడు. (దయాళువని భావము) ఏర్పడన్ = చక్కఁగా. వినీతుఁడు = చక్కఁగ విద్యగఱచినవాఁడు. వినీతతరుఁడు; వినీతతముఁడు. వాంఛితము=కోరిక. బకాధిపుఁడు = కొంగలరాయఁడు.

౫౧ ధనసంచయంబు = ధనరాశి.

౫౨ త్రివిష్టపము = స్వర్గము. (వ్యు) మూఁడవలోకము).

---

## కాకాదు లొంటెను జంపిన కథ.

పంచతంత్రము:—ఇది యయిదుతంత్రముల పద్యకావ్యము. దీనికి మాతృక సంస్కృతపంచతంత్రము. విష్ణుశర్మయను విద్వాంసునిచే ననేకగ్రంథములనుండి సంగ్రహించి పొందుపఱచిన తంత్రములపుట్టి యీశాస్త్రము. దీని నాంధ్రీకరించిన కవు లిరువురు. బైచరాజు వేంకటనాథకవి యొకఁడు. దూబగుంట నారాయణకవి మఱియొకఁడు. ఈ లొట్టియకథ యీ నారాయణకవి పంచతంత్రములోనిది. ఈకవు లిరువురును పదునైదవశతాబ్ద ప్రాంతమువారని యును కాలనిర్ణయముచేయుట కాధారములు సరియయిన వేవియును వారి గ్రంథములయందు లేమింజేసి యిదమిత్థమని నిర్ణయింప వలనుపడదనియును కందుకూరి వీరేశలింగముపంతులుగారి కవిజీవితమువలనఁ దెలియుచున్నది. వేంకటనాథకవి క్షత్రియుఁడు. నారాయణకవి బ్రాహ్మణుఁడు.

కథాసందర్భము:—కరటకదమనకము లను జంబుకములు రెండు సంజీవకుఁడను వృషభరాజునకు పింగళకుఁడను మృగరాజుతోఁ జెలిమి యొడఁగూర్చెను. వృషభేంద్రుని సుగుణములకు మెచ్చి మృగేంద్రుఁ డాతనికిఁ బ్రధానామాత్యపదవినొసంగి యెంతయు గౌరవముతోఁ జూచుచుండె. అందులకు సహింపక దమనకుండు లేనిపోని నేరములు మోపి వృషభముపై సింగమునకుఁ గోపము వొడమునటులఁ జేసి యా వృత్తాంతమును సంజీవకునకుఁ దెల్పెను.

అంత సంజీవకుండు "లొట్టియను గాకాదులు కెడుచేసినట్లు మాయావులు సాధువుల కపకారము దలంతురు" అనెను. అదివిని దమనకుం డాకథయెట్టులన సంజీవకుండు దమనకున కీ కథ సెప్పెను.

౧ మాంసా+ఉపజీవితము = మాంసముతోడి జీవనము. దానితోఁ గూడిన వారు మాంసోపజీవిత యందురు. ఉష్ట్రము = ఒంటె (వ్యు) ఎల్లప్పు డెండకుఁ దపించునది.

౩ మహాత్+ఉగ్ర+కాననము మిక్కిలి భయంకరమయినయడవి. ప్రధానులు = ముఖ్యులు. (మంత్రులని భావము) అరణ్యదేశమునన్ = అడవి యందు.

౪ జంతుత్రయము = మూఁడుమృగములు. ష. త. స. సార్థవాహుఁడు = వర్తకుఁడు. (వ్యు) సరకులమూటలను పరదేశములకుఁ దీసికొనిపోవు వాఁడు. దాగి+ఉన్న వాఁడను. ఇకారమున కిందు సంధి చేయఁబడెను. ఇందుల కాధారము మృగ్యము. చేరికన్ = సమీపమునందు.

౬ సామ్రాజ్యపదవి = రాజ్యపదవి. (రాజాధికారమని భావము.) కులస్వామి (వి) కొలముసామి.

౭ సమ్ముఖంబునన్ = ఎదుట. శుభావహము = మేలుకలుగఁ జేయునది.

౯ విశ్వసింపుము = నమ్ముము. త్వదీయభక్తికిన్ = నీదుభక్తికి. భక్తి (వి) బత్తి. నెఱసిన వేడ్కన్ = పూర్ణానందముతో, నెఱ+మది = నిండు మనము).

౧౦ క్రథనకనామధేయము = క్రథనకమను పేరు. గోమాయుపుండరీక కాకంబులు-ద్వంద్వసమాసము. సమాసలక్షణప్రకారము కాక గోమాయు పుండరీకములనుట యుక్తము. పుండరీకము = పులి. (నా) తెల్లతామర.

౧౧ కల్యమునందు = వేకువను, భక్ష్యము = ఆహారము. (వ్యు) సమలందగినది. భద్రగజము = భద్రజాతి యేనుఁగు. భద్రము, మందము, మృగము. అని

యేనుఁగులజాతులు మూఁడు. శిరఃపలాదబాహుల్యము = కుంభస్థలము నందలి మాంసమును తెలుచుగాఁ దినుట. పథ్యము = హితమగుతిండి.

౧౪ పాటి = కొలఁది. ఏపాటి = ఏమాత్రము. ప్రొద్దు = కాలము. (నా) కూర్యుఁడు, దినము. తెవులు = రోగము. (రూ) తెగులు. చూపు + ఓపక = చూడలేక.

౧౬ కడిఁది = ఆపద. గహనము = అడవి.

౧౭ కానన్ = అడవియందు. మృగము = మెకము. కానన్ = చూచుటకు. కను ధాతువుతుమున్నంతము.

౧౮ వెలిగాన్ = లేకుండ. ముప్వురు (రూ) ముగ్గురు.

౧౯ కంటక + ఆహారుఁడు = ముల్లుముడుకులును దినువాఁడు. (ఒంటెయని భావము) అనువు + కాదు + ఏ = తగదా. (తగునని భావము,)

౨౦ రత్ + శేషము = అడెతినఁగామిగిలినది. (శ్చుత్వసంధి.) ఉదరపోషణము = పొట్టఁ బోసికొనుట. సంకటంబు = ఆపద.

౨౧ మొఱఁగి = వంచించి, ఎఱింగినయేనిన్ = తెలిసికొనినట్లైన. ఆజ్ఞ చేయున్ = ఆనతిచ్చును. (శిక్షించునని భావము.) అంతన్ + అంతన్ = అంతంతన్ = దూరదూరముగా, చిఱుతఁడు = చిన్నవాఁడు. కారించెను = బాధించెను. కినియున్ = కోపించును.

౨౪ హరికిన్ = సింహమునకు. (వ్యు) మృగములఁ జంపునది. దైవికంబు = విధిచేష్ట.

౨౫ అధికక్షుధార్తుఁడు = మిక్కిలి యాఁకలిగొన్నవాఁడు. అండము = గ్రుడ్డు. బుభుక్షితుఁడు = ఆఁకలిగొన్నవాఁడు. పోదము + ఆ = (రూ) పోవుదమా.

౨౬ సిఁహంబు —(వి) సింగంబు. బహిర్ద్వారంబునన్ = వీధివాఁకిట.

౨౭ గిరిగహ్వరంబులు = కొండగుహాలు. ఉగ్ర + అటవులు = భయంకరములయిన యడవులు. ఆమిషము = మాంసము. చిక్కితిమి = మిగిలితిమి. చిక్కి = సన్నగిల్లి.

౨౮ కర్ణస్పర్శపూర్వకంబుగాన్ = చెవులు మూసికొనియని భావము.

౨౯ అశ్వమేధమఖపుణ్యంబున్ = అశ్వమేధయాగమువలని పుణ్యము సంయుతము.

౩౦ బోరనన్ - త్వరగా. ధాత్రి భూమి. (నా) దాది.

౩౨ వాయసంబు = కాకి.

౩౫ ఆప్యాయనము = తృప్తి. (నా) ఆప్యాయము. సాప్యాయనోక్తిన్ = మంచి మాటలతో.

౩౬ ప్రోవ = పోషణము. (సామర్థ్యమని భావము.)

౩౭ మృగధూర్తము = నక్క. (మోసగాఁడయిన మృగము) ప్రతి + ఉత్తరము = జవాబు. అష్టాంగములు:—కరయుగములు, చరణంబులు, ఉరము, లలాటము, భుజములు. ఈయంగములు నేల తాఁకునటుల నమస్కరించు నమస్కారము సాష్టాంగనమస్కార మనఁబడును.

౩౮ కల్మషము = పాపము.

౪౩ వార్త నేఱఁడు - కలియఁజాలఁడు. వార్తు. (గ్రా) ప్రత్తు.

---

## విక్రమార్కచరిత్రము.

కవిప్రశంస :— ఈగ్రంథమును జక్కన యనుకవి రచించెను. ఈతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. అన్నయామాత్యుని కుమారుఁడు. పెద్దయామాత్యుని మనుమఁడు. ఈకవి సిద్ధనమంత్రి యనునాతనికి దీని నంకితముఁజేసెను. క్రీస్తుశకము ౧౪౨౨వ సంవత్సరము మొదలు ౧౪౪౬వ సంవత్సరమువఱకు కర్ణాటకరాజ్యము నేలిన దేవరాయమహారాజుపజ్జ నీసిద్ధనమంత్రియు, నీతనితండ్రియు మంత్రులుగ నుండినట్లు శ్రీ. కం. వీరేశలింగము పంతులవారి "యాంధ్రకవుల చరిత్రము"న నున్నది. ఈతనికవిత్వము మిక్కిలి రసవంతమై యలరారుచుండు. కృతిపతి కవినిఁ గొనియాడిన పద్య మీక్రింద నుదాహరించుటచే నాతనిఁ గూర్చి విపులముగ వ్రాయవలసిన దనవసరమై యుండు.

"చక్కన నీవైదుష్యముఁ జక్కన నీకావ్యరచనచాతుర్యంబుల్
చక్కన నీవాగ్వైఖరిఁ జక్కన నీవంశమహిమ జక్కనసుకవీ"

కథాసంగ్రహము:— పూర్వము విక్రమార్కుఁడను మహారాజుజ్జయినీనగరమును బాలించుచుండెను. ఈతఁ డింద్రునివలన నొకసింహాసనముఁ బడసెను. అయ్యది యనర్ఘరత్నస్థగితమై ద్వాత్రింశత్సాలభంజికలతో నొప్పియుండు. దాని నధిష్ఠింపఁగోరిన వా ప్రతిమ శిరమ్ముల నడుగులిడి యారోహింపవలసియుండు. కొంతకాలమున కాసింహాసనము భోజునకు లభించెను. భోజుఁడు సుముహూర్తమున 'జయజయ' నినాదములతో నాసింహాసనము నలంకరింప నుద్యుక్తుఁడై మొదటి ప్రతిమశిరమ్మునఁ దనపాదమిడెను. అంత నా ప్రతిమ "రాజా! నిలునిలు! విక్రమార్కునివలె నీకును సాహసౌదార్యవిక్రమంబులు గలవేని, దీని నధిష్ఠింపుము. లేకున్న నీ వీయడియాస వదలుకొను" మనియె. రాజును జిన్నవోయిన ముఖముతో "ఆవిక్రమార్కుఁడు నాకంటె నెట్లధికుఁడగును? నాకేమిలోపమున్నది? స్థగితమైన నీవావిక్రమార్కునిఁ గూర్చి యేమెఱుంగుదు" వనెను. అట్టియెడ విక్రమార్కుని సాహసౌదార్యములంగూర్చి ప్రతిబొమ్మయు నొక్కొకకథ నొక్కొకనాఁడు నుడివెను. అందు నాల్గవనాఁడు నాల్గవసాలభంజిక విక్రమార్కుని కృతజ్ఞతంగూర్చి యీకథ చెప్పెను.

౧ ఈపద్యమున గని, కందువ, జన్మభూమి, నెలవు, పాదువు వీని కన్నిఁటికిని నొక్కటే యర్థము. గని ప్ర. ఖని. (వ్యు) రత్నములు, లోహములు మున్నగునవి దీనియందుఁ ద్రవ్వఁబడును. వితరణంబుగని = మిక్కిలి దాత. వివేకంబుకందువ = మహాజ్ఞాని. ఇట్లే తక్కినవి. (నాఁ. రూ. అనన్. అనవుడున్, నావుడున్ = ఆనంతర్యార్థకములు.)

౨ సజ్జనపరితోషకుఁడు = మంచివారిని సంతోషపెట్టువాఁడు. (సత్ + జన - జశ్త్వశ్చుత్వసంధులు) శత్రు + గణ + కంఠ + అసృక్ + మజ్జన + కాక్షేయుఁడు—(శత్రువులను ఖండించుటయం దతిసమర్థుఁ

డనిభావము) (అస్మాక్ + వర్జన. అనునాసికసంధి.) కౌక్షేయకము = కత్తి. (వ్యు) ఒరలో నుండునది. కడిమిన్ = అతిశయముతో.

౬ మృగయావ్యాపారలీలాగతిన్ = వేటాడునిమిత్తమై. శోభాబంధుర వాహ వారణ స్యందనంబు = కాంతితో నిండిన అశ్వ, గజ, రథంబుల సమూహము. దుర్గాటవీక్షోణీజంబు బొదలింపంగా = దట్టమైన యడవిని కలంగనొందునట్లు చేయంగా. నిఖిలంబగు = భయంకరమైన. దంష్ట్రి వెంటన్ = పందివెంబడి. దంష్ట్రి (వ్యు) వాండికోరలుగలది. దయ్యపుబాటి = గంబాటి దయ్యమువాండై. దయ్యన్ + పాటి. (ఖిన్న + అంగుండు - స. దీ. సంధి.) అయి అగుధాతువు క్త్వార్థకము. (చోటు శబ్దము ఔపవిభక్తికము. అచ్చోన్. ఒక్కచోన్. సప్తమ్యేకవచనరూపములు.

౭ ఘనవటవిటపిచ్ఛాయన్ = విశాలమగు మఱ్ఱిచెట్టునీడయందు.) విటపి + ఛాయ, తుగాగమ సంధి.) ఉన్న - వర్తమానార్థకవిశేషణము. దేవదత్తుండు - బ్రాహ్మణుని పేరు. (వీనితండ్రి చాలకాలము పుత్రసంతతిలేకయుండి పరమేశ్వరుంగూర్చి తపమాచరించి వీని శివువరమునం బడసెనని కథ.) భూసురవర్యుండు = బ్రాహ్మణశ్రేష్ఠుండు.

౮ క్లాంతి = బడలిక. కుండిక = కమండలువు. వి. గిండి. (వ్యు) కుండవలె గుండ్రముగ నుండునది. సేదన్ = బడలికను. అవధరింపు = వినుము.

౯ కలయంగాంజూచి = నలుదెసలంజూచి. కాపినభూమిన్ = అడవిలో. మాఱుసేయన్ = బదులుపకారము సేయుటకు.

౧౦ నృప + ఉత్తముని. గు. సం. ఆసన్నవర్తి = సమీపమునందుండువాండు. వర్తనము = నడవడి. ముంగిట = ఇంటిమధ్యప్రదేశమునందు. గూఢవృత్తిన్ = రహస్యముగ. నిజనివాసమునకున్ = తనయింటికి. అరసి = వెదకి. (కుమార + అన్వేషణము) తలవరులు = తలారివాండ్రు, ఆరెకులు. వై. వి. విపణివీథి = అంగడివీథి. మచ్చంబుతోడన్ = గుఱుతుతోడ. (వెలపున్ + పాపి.)

౧౧ ఆసురవృత్తి - రాక్షస కృత్యము. (భవత్ + ఆత్మజుఁడు) చెప్పఁగ రానిచేఁత = వచియింపఁగూడని పని (చంపుట). చేఁత - చేయుధాతువు కృదంతము. అశేషజనమ్ములు = ఎల్లజనులు. చెడుగు = దుర్మార్గుఁడు.

౧౨ అకటా! సంతాపార్థకము. (రూ) కటకట! కట్టా! తెగి = ధైర్యముఁ బూని. ఏభూములఁ జెప్పఁ గలరె = (ఇట్టిదుర్మార్గుఁ డేదేశములో నైనఁ గలఁడా యని సభ్యు లనుకొనుట.)

౧౩ కలుషించి - కోపించి, లేక, కలఁతఁజేసి.

౧౪ అతిసంభ్రమమునన్ = మిక్కిలి వేగిరపాటుతో. మగుడఁబిలిచి = తిరిగి రమ్మని, వారించి - అడ్డగించి.

౧౫ పురుషార్థములు ౪ — ధర్మము, అర్థము, కామము, మోక్షము.

౧౬ వెలి + పడి = బయలుదేఱి. మనుట = బ్రదుకుట. మనుధాతుభావా. ఎంతటితప్పిదము = నన్ను నే మఱచి పడియుండినపుడె నన్నురక్షించిన యీ బ్రాహ్మణునికి నే నపకార మొనరించుట చాల తప్పిదమనుట. నాకుఁ దప్పినన్ దైవము సాక్షి = నాకీతఁ డుపకార మొనరించిన భగవంతుఁడు విచారించుఁగాక నే నితని కెంతమాత్రముఁ గీడు సేయఁజాలను.

౧౭ నిర్వాహణము = భారము (ఎట్టికష్టమగు కార్యము నైన నెఱవేర్చుశక్తి) ఒప్పరికించు = ఉపేక్షించు. క్రిమికీటములు = పురుగులు, అనఁగా చెమట వలనఁ బుట్టెడు పేలు లోనగునవి.

౧౮ అంకపీఠిన్ = పీఁటవంటి తొడయందు. విశాలమగు తొడపైనని భావము. దీవన = ఆశీర్వాదము. కోవిదకోటి = పండితబృందము.

౧౯ సంభావన = మంచితలంపు (నా) మంచితలంపుతోఁ జేయు సత్కారము. వెడబుద్ధి = అల్పబుద్ధి. కలుషింపకుము = ఆయాసపడకుము.

---

# భాస్కర రామాయణము.

కవిప్రశంస:—ఈ రామాయణమున బాలకాండము, కిష్కింధాకాండము, సుందరకాండ మను నీ మూఁటిని మల్లికార్జునభట్టును, అయోధ్యాకాండమును కుమారరుద్రదేవుఁడును, అరణ్యకాండమును మంత్రిభాస్కరుఁడును, యుద్ధకాండమున మొదటిభాగమును హుళిక్కి భాస్కరుఁడును, కడపటిభాగమును అయ్యలార్యుఁడును రచించిరి. ఇయ్యది సాహిణిమారున కంకితము చేయఁబడినది. ఈగ్రంథము పలువురచే రచియింపఁబడినను, దీనికిమంత్రిభాస్కరుఁడు ప్రేరకుఁడగుటకతన భాస్కరరామాయణమని వ్యవహరింపఁబడుచున్నదని తోఁచెడిని. ఈమంత్రి భాస్కరుఁడు క్రీ॥ శ॥ పండ్రెండవ శతాబ్దాంతమున నుండినట్లు తెలియవచ్చెడిని. ఇయ్యది పలువురచేఁ దెనిగింపఁబడినదగుటకతన శైలి బహువిధములుగ నుండు. ఇట్లుండినను మొత్తమున నిందలిపద్యములు హృద్యములై సుహృజ్జనాహ్లాదజనకంబులై యలరారుచుండు.

కథాసంగ్రహము:— రాముఁడు సీతాలక్ష్మణులతో దశరథమహారాజు నాజ్ఞప్రకారము వనవాసమునకుఁ బోయెను. అప్పు డా యరణ్యములయందు దుష్టులగురాక్షసులు తపోధనులతపంబులకు విఘ్నంబులు గావించుచుండ దండకారణ్యమునఁబర్ణశాల నిర్మించుకొని వాసముచేయుచున్న రాముఁడు మునుల పురికొలుపఁ బెక్కండ్రు రాక్షసులఁ జంపెను. అంత మారీచుం డను రక్కసుండు రావణప్రేరితుండయి కనకమృగరూపంబునఁ బర్ణశాలాప్రాంతంబుల సంచరించు సీతాదేవి దృష్టిపథంబునంబడియె. సీతయు నామాయజింకం జూపి తనకుఁబట్టియీయ రాము వేఁడె. రామచంద్రుండు ధనుర్బాణంబులఁ జేపట్టి దానిం బట్ట నుంకించె. అదియును మెల్లమెల్లఁగ రాముని దూరంబుగొనిపోవ నాతం డది రాక్షసమాయగా నెఱింగి దాని నొక్కకోలఁగూలనేసె.

అంతఁ గామచారుఁడగు నారాక్షసుఁడు 'హా లక్ష్మణా' యని రాముకంఠస్వరంబున నఱచుచుఁ బ్రాణంబుల విడిచె.

౧ ఈ+నీచుచేతన్ = ఈ దుర్మార్గునిచేత. (రాముండు సామాన్యమనుజుండు కాఁడు. మహాశూరుండు. మున్నొకపటి యూతని బాణమాధుర్యమును గనియున్నవాఁడను. నీ క్షేమమును గోరుచున్నాఁడను. సీతాపహారణయత్నం బుడుగుము. అని నానావిధంబుల హితముపదేశించినను వినుటకు బనులుఁ మారీచుం జంపఁబోయిననీచుఁడగు రావణునిచేత నని భావము.) పంచవటి = ఐదుమఱ్ఱిచెట్లగుంపు (ఇదియొక పుణ్యక్షేత్రము.)

౨ వైడూర్యంబు = ఒకానొకరత్నము. (వ్యు) విదూరదేశమునందుఁ బుట్టినది. రూపారన్ = నిండుకుదరికతో. అచ్చునవచ్చిన విధమునన్ = అచ్చునఁ గఱగిపోసి తీసినట్లు. హేమ్మ = బంగారు. మాణిక్యశలాకలు = మానికెపుకమ్ములు. ప్రచ్చి = తటిమెనపెట్టి. పర్ణశాల = ఆకుటిల్లు.

3 నెల = చంద్రుఁడు. (నా) మాసము. క్రొత్త+మించులు = నూతనకాంతులు.

౪ చిగురొత్తెడు = వృద్ధినొందునట్టి, ఏణము = జింక. నడుము = మధ్యప్రదేశము.

౫ ధరణీసంజాత = సీతాదేవి. ఉద్యద్గతిన్ = చెంగనాలతో. తారును = తిరుగును. పేరిన్ = క్రమముగా, డాయున్ = సమీపించును. వాకలించున్ = కాళ్లు నాల్గునొక్కమాఱెత్తి దుముకును. కానన+అంతంబులోనన్ = అడవినడుమను.

౬ మగగినవిధమునన్ = మచ్చిక కలిగినట్లు. (మరఁగిన = క్రాఁగిన.) పసిగొనుచున్ = వాసనపట్టుచు.

౭ విలోలయై = బిత్తరిచూపులుగలదియై.

౯ భావింపఁగఁబోలుఁ=తలఁచియుండవచ్చును. సంశయమును దెలుపును. అసుర=రాక్షసుఁడు. మాయరూపుఁడు=మాయవేషము ధరించినవాఁడు మోహంబునఁ=భ్రాంతితో.

౧౦ విలాసములు=దేహకాంతులు. కమనీయగతుల్=సుందరగమనములు.

౧౧ కరువునఁ=అచ్చునందు-పోఁతయందు (కండరువునఁ - చెక్కుడు పనియందు, కాసెపనియందు) చిత్తరువునఁ=వ్రాఁతయందు. ఇనచంద్రరుచులఁ = సూర్యచంద్రులకాంతులచేతను. తారలరుచులఁ = నక్షత్రములకాంతులచేతను.

౧౨ పూనఁ=ప్రతినపట్టఁగా.

౧౬ సౌమిత్రి=లక్ష్మణుఁడు (వ్యు) సుమిత్రపుత్త్రుఁడు. ఎఱుంగమి = అజ్ఞానము, విఘ్నవచనంబులు=అడ్డుమాటలు.

౧౯ వసుమతి=భూమి (వ్యు) ధనముగలది. మును (రూ) మున్ను, మునుపు. సువర్ణమృగము=బంగరుజింక. రాక్షసకృత్యము=మోసము.

౨౩ విపులబాణాసనము=పెద్దవిల్లు. కవ=జంట. దొనలు=అంబులపొదులు. ఆకుంచిత+అంగుండు=ముడుచుకొనఁబడిన దేహముగలవాఁడు. (దేహము ముడుచుకొన్నవాఁడని భావము.) ఒయ్యన=మెల్లఁగా.

౨౬ మును+వ్రేళ్లు=ముందటివ్రేళ్లు. (సమాసమునందు ఇకారము వచ్చును.) కదలు=అల్లాడు.

౨౭ పిఱిఁదికి=వెనుకప్రక్కకు. అటితికిఁ=మెడమీఁదికి. అల్లు, గొల్లు మె. జౌపవి భక్తికాంతములు. ఫులువడఁ=చిక్కువడఁగా. చిఱుముఁ=చిమ్మను. శృంగ+అగ్రములఁ=కొనకొమ్ములతో.

౨౮ తృష్ణాతిరేకంబు=అతిదాహము. (నా) పేరాస.

౨౯ దఁడగాఁ=అండగా. ఉదురుఁబాటునఁ=కుప్పించి. మొక్కలంబునఁ = శౌర్యముతో. దొడ్డికట్టు = కంచె. తోరపు+ఈరంబు =

పెద్దపాదరుటిల్లు. తోరము (ప్ర) స్థూలము. కర్మధారయసమాసము. చోపి=తఱిమి. వెలిచివెలిచి=లెస్సగాఁ దోలి. ఆస+ఆస=ఆసాస=అత్యాశ. మృగవ్యాధరుద్రుఁడు=కిరాతరూపమునుదాల్చిన పరమశివుఁడు. ప్రిదిలి=తొలఁగి.

౩౩ గమియించినన్ = పోయినను. ఇఁకన్+ఏన్ = ఇఁక నేను. ఎలయించెన్ = తీసికొనివచ్చెను.

౩౪ తోయధి = సముద్రము. (వ్యు) జలముండునది. ఇట్లే జలధి, అబ్ధి, వారిధి, అంభోధి మొద. (జలవాచకశబ్దములకు ధియనుదానిం జేర్చిన సముద్రవాచకములగును.) కాయద్యుతులు=శరీరకాంతులు.

౩౫ కంకపత్రము = బాణము. రత్నాంచత్పుంఖము = రత్నములుచెక్కిన పిడి. కర్ణచుంబితము=చెవిచే ముద్దుగొనఁబడినది. (చెవికొనవఱకు లాగఁబడినదని భావము) నిజాకృతిన్=తనరూపముతో. అస్త్రపాతంబు = కోలతాఁకు.